అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:04 సంచిక :337 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ గురువారం- 31 - జూలై- 2025

## ఆ జిల్లాల ప్రజలకు బిగ్ అలర్ట్

భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద నీటి ప్రవాహంతో విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నది పరవళ్లు తొక్కుతోంది.

బుధవారం బ్యారేజీ వద్ద 3 లక్షల క్యూసెక్కుల నీరు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.




అమరావతి, జులై 30: భారీ వర్షాలు, ఎగువ నుంచి వస్తున్న వరద నీటి ప్రవాహంతో విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద మిగతా..2లో

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్ పై అనిశ్చితి... స్వల్పలాభాలతో ముగిసిన భారత స్టాక్ మార్కెట్

ఆగస్టు 1... భారత్-అమెరికా ఒప్పందానికి డెడ్ లైన్

అయినప్పటికీ సానుకూల ధోరణిలో భారత బెంచ్ మార్క్ సూచీలు

మార్కెట్ సెంటిమెంట్ ను ప్రభావితం చేసిన పలు మొదటి త్రైమాసికం నివేదికలు



ఢిల్లి : బుధవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో భారత స్టాక్ మార్కెట్ మిశ్రమ సంకేతాల మధ్య స్వల్ప లాభాలతో ముగిసింది. ఆగస్టు 1 నాటికి మిగతా..2లో

### ఏబీమ్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్

## యానో టోమోకాజుతో మంత్రి లోకేశ్ భేటీ

- సింగపూర్ లో పర్యటిస్తున్న చంద్రబాబు, నారా లోకేశ్, ఇతర మంత్రులు
- విశాఖను ప్రాంతీయ కేంద్రంగా ఎంపిక చేసుకోవాలని సూచన



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేయాలని ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఏబీమ్ కన్సల్టింగ్ సంస్థను కోరారు. సింగపూర్‌లో ఏబీమ్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్ యానో టోమోకాజుతో మంత్రి లోకేశ్ బుధవారం నాడు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మిగతా..2లో

## చివరి రోజు ఘనంగా వీడ్కోలు పలికిన తెలుగు ప్రజలు




- సింగపూర్ లో నాలుగు రోజుల పాటు సాగిన చంద్రబాబు పర్యటన
- ఈ రాత్రికి ఉండవల్లి చేరుకోనున్న సీఎం

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన నాలుగు రోజుల సింగపూర్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని

## సింగపూర్ పర్యటన ముగించుకుని

## ఏపీకి తిరుగు ప్రయాణమైన సీఎం చంద్రబాబు

- ఏపీ బ్రాండ్ ఇమేజ్ ను పెంచడమే లక్ష్యంగా సింగపూర్ పర్యటన
- అవిశ్రాంతంగా సమావేశాలు, సదస్సులకు హాజరు
- మొత్తం 26 కార్యక్రమాలకు హాజరైన చంద్రబాబు, లోకేశ్, ఇతర మంత్రులు, అధికారులు



అమరావతి : పెట్టుబడులను ఆకర్షించటం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చేపట్టిన సింగపూర్ పర్యటన విజయవంతంగా ముగిసింది. మంత్రులు నారా లోకేశ్, పి.నారాయణ, టీజీ భరత్ సహా ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి సింగపూర్ లో నాలుగు రోజుల పాటు అవిశ్రాంతంగా వివిధ సమావేశాలు, రౌండ్ టేబుల్ చర్చల్లో పాల్గొన్నారు. సింగపూర్ లోని ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను సందర్శించి వాటిని రాష్ట్రంలో మిగతా..2లో

## భారత్‌పై 25 శాతం

## సుంకాలు విధించిన అమెరికా

- భారత వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు.
- రష్యా నుంచి భారత్? చాలా వరకు సైనిక ఉత్పత్తులను కొనుగోలు చేస్తోందని
- భారత్‌పై 25 శాతం సుంకాలు విధించిన అమెరికా- ఆగస్టు 1 నుంచి అమల్లోకి
- వచ్చే నెల యూఎస్ బృందం భారత్?కు రానుంది.



ఢిల్లి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుకున్నదంతా చేశారు. భారత వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. ఆగస్టు ఒకటి నుంచి ఈ సుంకాలు అమల్లోకి వస్తాయని చెప్పారు. చాలా కాలంగా భారత్ తమకు మిత్ర దేశంగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు. అయినప్పటికీ భారత్ విధిస్తున్న అధిక సుంకాల కారణంగా ఇన్నేళ్లలో అమెరికాతో చాలా తక్కువ వాణిజ్యం జరిగినట్టు ట్రూత్? సోషల్?లో పోస్ట్ చేశారు. మిగతా..2లో

### అప్పటివరకూ పాక్‌కు

## సింధూ జలాలు ఇవ్వం..




- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్టుగా నీరు, రక్తం కలిసి ప్రవహించవని జైశంకర్ పునరుద్ఘాటించారు.
- సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం ద్వారా నెహ్రూ చేసిన తప్పిదాన్ని మోదీ ప్రభుత్వం సరిచేసిందన్నారు.

న్యూఢిల్లీ: పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌పై భారత్ విధించిన ఆంక్షల్లో భాగంగా నిలిపివేసిన సింధూ నదీ జలాల ఒప్పందం

## ట్రంప్ మాటలు అబద్ధమని మోదీ

## చెప్పలేకపోతున్నారు



- కాల్పుల విరమణ విషయంలో అమెరికా అధ్యక్షుడు అబద్ధం చెబుతున్నారని ఎందుకు చెప్పలేకపోతున్నారని ప్రశ్న
- ప్రస్తావన తీసుకురాలేదని లోక్?సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ బుధవారం ఆరోపించారు.
- "మోదీ తన రెండు గంటల ప్రసంగంలో ఒక్కసారి కూడా ట్రంప్ పేరును ప్రస్తావించలేదు.

ఢిల్లి: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్? అబద్ధం చెబుతున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పలేకపోతున్నారని కాంగ్రెస్? విమర్శించింది. భారత్?-పాక్? మధ్య కాల్పుల విరమణలో తాను కీలక పాత్ర పోషించానని ట్రంప్? దాదాపు 30సార్లు చెప్పిన నేపథ్యంలో దీనిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఆపరేషన్? సిందూర్?పై లోక్?సభలో చర్చ సందర్భంగా ట్రంప్? ప్రస్తావన తీసుకురాలేదని లోక్?సభ ప్రతిపక్షనేత మిగతా..2లో

## సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్, మహేష్‌గౌడ్ భేటీ..




- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ బుధవారం భేటీ అయ్యారు.
- ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించారు.
- పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు.

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో టీ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో

## పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ భేటీ

- జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సమావేశం
- సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్
- పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్‌పై చర్చ




హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో వారు భేటీ అయ్యారు. తెలంగాణలో పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్‌లపై ఢిల్లీలో పోరాడేందుకు కార్యాచరణపై చర్చించారు. దాదాపు గంటన్నర పాటు ఈ సమావేశం కొనసాగింది. ఈ నెల 31 నుంచి వచ్చే నెల 4 వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. ఆగస్టు 5, 6, 7 తేదీల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం ఢిల్లీలో చేపట్టాల్సిన కార్యాచరణ వీరి మధ్య చర్చకు వచ్చింది. ఆగస్టు 5న పార్లమెంటు ఉభయసభల్లో

## నింగిలోకి దూసుకెళ్లిన " రాకెట్

- రోదసి నుంచి కన్ను- ఇది ప్రకృతి వైపరీత్యాలను ఎలా ట్రాక్ చేస్తుందంటే?
- భారత్, అమెరికా కలిసి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " ప్రయోగం విజయవంతంగా పూర్తయింది.
- 2,392 కిలోల బరువున్న ' శాటిలైట్?ను మోసుకుని 16' నింగిలోకి దూసుకువెళ్లింది. ఈ రాకెట్ "



ఢిల్లి : భారత్, అమెరికా కలిసి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " ప్రయోగం విజయవంతంగా పూర్తయింది. ఇవాళ సాయంత్రం 5:40 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. 2,392 కిలోల బరువున్న ' శాటిలైట్?ను మోసుకుని 16' నింగిలోకి దూసుకువెళ్లింది. ఈ రాకెట్ " ఉపగ్రహాన్ని 98.40 వంపుతో 743 కిలోమీటర్ల సూర్య-సమకాలిక కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. సూర్య-సమకాలిక కక్ష్య అంటే?: అనేది దాదాపు ధ్రువ కక్ష్య. దీనిని హీలియోసింక్రోనస్ ఆర్బిట్ అని కూడా పిలుస్తారు. ఇక్కడ ఒక ఉపగ్రహం ప్రతిరోజూ ఒకే స్థానిక సమయంలో భూమిపై పాయింటవుట్ చేసిన బిందువు మీదుగా వెళుతుంది. ఈ సూర్య-సమకాలిక కక్ష్య ఇమేజింగ్, నిఘా, వాతావరణ ఉపగ్రహాలకు ఉపయోగపడుతుంది. మిగతా..2లో

## ఏబీమ్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్
# యానో టోమోకాజుతో మంత్రి లోకేశ్ భేటీ

మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, విశాఖపట్నం ఐటీతో పాటు డేటా సిటీగా అభివృద్ధి చెందుతోందని, జీసీసీ సెంటర్ల ఏర్పాటుకు అనేక అంతర్జాతీయ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. ఇటీవలే ఏఎన్ఎస్ఆర్ సంస్థ విశాఖలో జీసీసీ ఏర్పాటుకు ఎంఓయూ కుదుర్చుకుందని గుర్తుచేశారు. జీసీసీలకు అనుకూలమైన పర్యావరణ వ్యవస్థ విశాఖలో ఉందని, ఏబీమ్ కన్సల్టింగ్ అక్కడ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి, వ్యయ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకొని ఏబీమ్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సేవలకు విశాఖను ప్రాంతీయ కేంద్రంగా ఎంపిక చేసుకోవాలని సూచించారు. మంత్రి లోకేశ్ ప్రతిపాదనలకు ఏబీమ్ కన్సల్టింగ్ మేనేజింగ్ డైరెక్టర్ యానో టోమోకాజు సానుకూలంగా స్పందించారు. తమ సంస్థ స్ట్రాటజీ, మేనేజ్‌మెంట్ ఐటీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ, క్లౌడ్, సెక్యూరిటీ, అవుట్‌సోర్సింగ్ సేవలను అందిస్తుందని తెలిపారు. సింగపూర్, థాయ్‌లాండ్, ఇండోనేషియా, మలేషియా, వియత్నాంలో తమ సంస్థకు సుమారు 1,200 మంది నిపుణులైన కన్సల్టెంట్‌లు ఉన్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, శాప్ ఆధారిత సేవలను అందించడంపై దృష్టి సారిస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని టోమోకాజు హామీ ఇచ్చారు.

## భారత్-అమెరికా ట్రేడ్ డీల్ పై అనిశ్చితి...
# స్వల్పలాభాలతో ముగిసిన భారత స్టాక్ మార్కెట్

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం కుదురుతుందా? అనేదానిపై అనిశ్చితి నెలకొన్నప్పటికీ, అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశానికి ముందు మార్కెట్ సానుకూల పనితీరును కనబరిచింది. మొదటి త్రైమాసికం ఆదాయ నివేదికలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేశాయి. సెన్సెక్స్ 143.91 పాయింట్లు పెరిగి 81,481.86 వద్ద ముగిసింది. గత సెషన్‌లో 81,337.95 వద్ద ముగిసిన సెన్సెక్స్ 81,594.52 వద్ద మంచి గ్యాప్-అప్‌తో ప్రారంభమైంది. పెట్టుబడిదారుల నుంచి మిశ్రమ స్పందనల మధ్య సూచీ పరిమిత శ్రేణిలో కదలాడింది, ట్రేడింగ్ సమయంలో 81,618.96 వద్ద ఇంట్రా-డే గరిష్ట స్థాయిని తాకింది. నిఫ్టీ 33.95 పాయింట్లు లాభపడి 24,855.05 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ లో ఎల్ అండ్ టీ, సన్ ఫార్మా, ఎన్టీపీసీ, మారుతి సుజుకి, భారతీ ఎయిర్‌టెల్, ట్రెంట్, యాక్సిస్ బ్యాంక్ లాభపడ్డాయి. టాటా మోటార్స్, పవర్ గ్రిడ్, బజాజ్ ఫిన్‌సర్వ్, మరియు కోటక్ బ్యాంక్ నష్టాల్లో ముగిశాయి. బ్యాంక్ నిఫ్టీ 71 పాయింట్లు పడిపోయింది. ప్రత్యేకించి పంజాబ్ నేషనల్ బ్యాంక్ మొదటి త్రైమాసికం నివేదికల తర్వాత బ్యాంకింగ్ స్టాక్స్‌లో అమ్మకాలు జరిగాయి. అయితే, నిఫ్టీ ఐటీ, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ, నిఫ్టీ ఫిన్ సర్వీసెస్ లాభాలతో ముగిశాయి. అస్థిరత మధ్య విస్తృత మార్కెట్లు మిశ్రమ సెషన్‌ను అనుభవించాయి. నిఫ్టీ నెక్స్ట్-50, నిఫ్టీ-100 స్వల్పంగా పెరిగాయి, అయితే నిఫ్టీ మిడ్‌క్యాప్-100, నిఫ్టీ స్మాల్‌క్యాప్-100 తగ్గాయి. భారత రూపాయి మే 8 నుంచి అత్యంత ముఖ్యమైన సింగిల్-డే క్షీణతను ప్రదర్శించి, ఐదు నెలల కనిష్ఠ స్థాయికి చేరుకుంది.

# ఆ జిల్లాల ప్రజలకు బిగ్ అలర్ట్

కృష్ణా నది పరవళ్లు తొక్కుతోంది. దీంతో బుధవారం బ్యారేజీ వద్ద 3 లక్షల క్యూసెక్కుల నీరు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో బ్యారేజీ నుంచి నీటికి దిగువకు విడుదల చేయాలని వారు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ స్పందిస్తూ.. ప్రజలకు కీలక సూచనలు చేశారు. కృష్ణా నదిలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కృష్ణా నదిలో ప్రయాణించ వద్దని చెప్పారు. వరద నీటిలో ఈతకు వెళ్ళడం కానీ, చేపలు పట్టడం వంటి పనులు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. అలాగే జంతువులను నదిలో వదిలేయ వద్దని చెప్పారు.

### ఇంకా ఎండీ ప్రఖర్ జైన్ ఏమన్నారంటే..

కృష్ణా నది మీద ప్రాజెక్టుల్లోని నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున నదీ పరీవాహక ప్రాంత ప్రజలు, లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రఖర్ జైన్ కోరారు. బోట్లు, మోటర్ బోట్లు, పంట్లు, స్టీమర్లలతో నదిలో ప్రయాణించవద్దన్నారు. వరద నీటిలో ఈతకు వెళ్ళడం, స్నానాలకు వెళ్ళడం, చేపలు పట్టడం లాంటివి చేయకూడదన్నారు. పశువులు, గొర్రెలు, మేకలు వంటి జంతువులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని సూచించారు. మంగళవారం సాయంత్రం 7 గంటల నాటికి వివిధ ప్రాజెక్టులలోని వరద ప్రవాహం క్యూసెక్కుల్లో... సుంకేశుల వద్ద ఇన్ ఫ్లో 1.25 లక్షల క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 1.24 లక్షల క్యూసెక్కులు శ్రీశైలం డ్యామ్ వద్ద ఇన్ ఫ్లో 2.68 లక్షల క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 2.91 లక్షల క్యూసెక్కులు నాగార్జునసాగర్ వద్ద ఇన్ ఫ్లో 2.55 లక్షల క్యూసెక్కులు , ఔట్ ఫ్లో 2.48 లక్షల క్యూసెక్కులు పులిచింతల వద్ద ఇన్ ఫ్లో 1.56 లక్షల క్యూసెక్కులు , ఔట్ ఫ్లో 65,256 క్యూసెక్కులు ప్రకాశం బ్యారేజ్ వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 13,133 క్యూసెక్కులు ఉందన్నారు. గోదావరి, కృష్ణా నదుల వరద హెచ్చుతగ్గుల దృష్ట్యా పూర్తి స్థాయిలో వరద తగ్గే వరకు లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## చివరి రోజు ఘనంగా వీడ్కోలు
# పలికిన తెలుగు ప్రజలు

రాష్ట్రానికి బయల్దేరారు. పర్యటన చివరి రోజున ఆయనకు సింగపూర్‌లోని తెలుగు ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. నాలుగు రోజుల పాటు సాగిన ఈ పర్యటనలో ముఖ్యమంత్రి 26 సమావేశాలు, కార్యక్రమాలలో పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన కీలక చర్చలు, ఒప్పందాలు ఈ పర్యటనలో భాగంగా జరిగాయి. ముఖ్యమంత్రి పర్యటన ముగించుకుని ఏపీకి బయల్దేరుతున్నారని తెలిసిన వెంటనే, సింగపూర్‌లోని తెలుగు ప్రజలు ఆయన బస చేసిన హోటల్‌కు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వీడ్కోలు పలికే సమయంలో "జై సీబీఎన్" అంటూ నినాదాలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్‌లోని తెలుగు ప్రజల అభిమానానికి ధన్యవాదాలు తెలిపారు. సింగపూర్‌లోని తెలుగు ప్రజలు చూపిన ఆత్మీయ స్వాగతం, ప్రేమాభిమానాలను తాను మరువలేనని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రాత్రి 10:30 గంటలకు హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి వెంటనే విజయవాడకు బయల్దేరి, రాత్రి 11:30 గంటలకు ఉండవల్లిలోని తన నివాసానికి చేరుకుంటారని అధికార వర్గాలు తెలిపాయి.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో
# పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ భేటీ

ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టాలని నిర్ణయించారు. మరుసటి రోజు అంటే 6న జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు, బీసీ సంఘాల నేతలు పాల్గొంటారు. 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం అందజేస్తారు. ఇందుకోసం ప్రత్యేక రైలులో ప్రతి నియోజకవర్గం నుంచి 50 మంది నేతలు, కార్యకర్తలు ఢిల్లీకి వెళతారు. ఢిల్లీ పర్యటన తర్వాత పాదయాత్ర యథావిధిగా కొనసాగించాలని నిర్ణయించారు.

## సీఎం రేవంత్‌తో మీనాక్షి నటరాజన్,
# మహేష్‌గౌడ్ భేటీ..



ఇవాళ(బుధవారం జులై 30) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించారు. పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో పోరాట కార్యాచరణపై మాట్లాడారు. దాదాపు గంటన్నరపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల(జులై) 31వ తేదీ నుంచి వచ్చే నెల (ఆగస్టు) 4వ తేదీ వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర చేపట్టనుంది. ఆగస్టు 5,6,7 మూడురోజుల పాటు 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికై ఢిల్లీలో కార్యాచరణ రూపొందించారు. ఆగస్టు 5వ తేదీన పార్లమెంటు ఉభయ సభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ఆగస్టు 6న జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకత్వం, బీసీ సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేక రైలులో ప్రతీ నియోజకవర్గం నుంచి 50 మంది కాంగ్రెస్ శ్రేణులు ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు. ఢిల్లీ పర్యటన అనంతరం తెలంగాణలో యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర కొనసాగనుంది.

## సింగపూర్ పర్యటన ముగించుకుని
# ఏపీకి తిరుగు ప్రయాణమైన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

అమలు చేసేందుకు వీలుగా అధ్యయనం చేశారు. పర్యటనలో మొత్తం 26 కార్యక్రమాలకు సీఎం చంద్రబాబు, మంత్రులు హాజరయ్యారు. పర్యటన మొదటి నుంచి చివరి రోజు వరకూ క్షణం తీరిక లేకుండా ఆసాంతం రాష్ట్ర అభివృద్ధి కాంక్షతో నిరంతరం చర్చలు, సంప్రదింపులు జరిపారు. సింగపూర్ దేశాధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాన మంత్రి, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్, అలాగే వాణిజ్య, పరిశ్రమల శాఖామంత్రి టాన్ సీ లెంగ్, సెక్యూరిటీ, హోం వ్యవహారాల మంత్రి కె.షణ్ముగం తదితరులతో సీఎం సమావేశమయ్యారు. ఏపీ-సింగపూర్ మధ్య సహకారాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలోనూ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుకునేందుకు వచ్చినట్టు అక్కడి ప్రభుత్వ ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించి చెప్పారు. నవంబరు 14-15 తేదీల్లో విశాఖలో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు హాజరుకావాల్సిందిగా సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధుల్ని సీఎం ఆహ్వానించారు. సింగపూర్ లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే పర్యటన ఆసాంతం ముఖ్యమంత్రి బృందానికి సహాయ సహకారాలు అందించారు.



### నిర్విరామంగా సమావేశాలు-సందర్శనలు

మరోవైపు సుర్బానా జురాంగ్, సెంబ్ కార్ప్, ఎస్ఐఏ ఇంజనీరింగ్, ఏఐ సింగపూర్, కెప్పెల్ కార్పోరేషన్, జీఐసీ, ఎస్ఎంబీసీ, కాపిటాల్యాండ్ ఇన్వెస్ట్మెంట్, ఎవర్సెండై ఇంజనీరింగ్, టామ్ సెక్, విల్మర్, టీవీఎస్ మోటార్స్, మండై వైల్డ్ లైఫ్, అదానీ పోర్ట్స్ తదితర కంపెనీల ప్రతినిధులతో సమావేశమై రాష్ట్రంలోని అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్రంలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి సీఎం అవగాహన కల్పించారు. భారతదేశంలో పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోకి వచ్చే కంపెనీలకు పెద్దఎత్తున ప్రోత్సాహకాలు ఇస్తున్నట్టు సీఎం చెప్పారు. పట్టణాభివృద్ధి, ఐటీ, ఏఐ, ఫినటెక్, మారిటైమ్, పోర్ట్స్ మౌలిక సదుపాయాలపై నిర్వహించిన వేర్వేరు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి ఇక్కడి వనరుల్ని వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పారిశ్రామిక వేత్తలను కోరారు. దీంతో పాటు సింగపూర్ లోని ప్రతిష్టాత్మక హౌసింగ్ ప్రాజెక్టు బిడదారి ఎస్టేట్, జురాంగ్ పెట్రో కెమికల్ ఐల్యాండ్, టువాస్ పోర్టు, సింగపూర్ స్పోర్ట్స్ స్కూల్ ను సీఎం బృందం సందర్శించింది. ఆయా ప్రాజెక్టుల్లో అమలు చేస్తోన్న అత్యుత్తమ, ఆధునిక విధానాలను అధ్యయనం చేసి రాష్ట్రంలో ప్రవేశపెట్టేందుకు ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది.

### ఆకట్టుకున్న తెలుగు డయాస్పోరా

మొత్తం పర్యటనలో సింగపూర్ లో నిర్వహించిన 'తెలుగు డయాస్పోరా ఫ్రమ్ సౌత్ ఈస్ట్ ఏషియా' సమావేశం విశేషంగా నిలిచింది. పర్యటన ఆరంభంలో సింగపూర్ తో పాటు సమీపంలోని ఐదు దేశాల నుంచి వచ్చిన తెలుగువారు ఆత్మీయ, అభిమానాలతో ముఖ్యమంత్రి బృందానికి ఘనస్వాగతం పలికారు. పర్యటన చివరి రోజైన బుధవారం కూడా సీఎం చంద్రబాబు, మంత్రులు వివిధ కార్యక్రమాల్లో పాల్గొని రాష్ట్రానికి తిరుగు ప్రయాణం అయ్యారు. సింగపూర్ నుంచి బయల్దేరిన సీఎం రాత్రి 10.30 గంటలకు హైదరాబాద్ చేరుకోనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి వెంటనే బయల్దేరి రాత్రికే విజయవాడ చేరుకోనున్నారు.

# ట్రంప్ మాటలు అబద్ధమని మోదీ చెప్పలేకపోతున్నారు

మొదటి పేజి తరువాయి

రాహుల్ గాంధీ బుధవారం ఆరోపించారు. కాల్పుల విరమణ విషయంలో అమెరికా అధ్యక్షుడు అబద్ధం చెబుతున్నారని ప్రధాని మోదీ చెప్పలేరని, అలా చేస్తే ట్రంప్? సత్యాన్ని బయటపెడతారని లోక్?సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. "ట్రంప్ అబద్ధం చెబుతున్నారని ప్రధానమంత్రి చెప్పలేదు. అక్కడ ఏం జరిగిందో స్పష్టంగా ఉంది. ఆయన ట్రంప్? అబద్ధం ఆడుతున్నారని చెప్పలేకపోతున్నారు. అది అందరికీ తెలుసు. అదే వాస్తవం. ట్రంప్ చెప్పేది అబద్ధమని చెబితే, ఆయనే బహిరంగంగా నిజం చెబుతారు. అందుకే ప్రధాని ఏం చెప్పలేకపోతున్నారు." అని రాహుల్ అన్నారు. వాణిజ్య ఒప్పందం కోసం భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ట్రంప్? అబద్ధం చెబుతున్నారని ప్రధాని మోదీ స్పష్టం చేసి ఉండాల్సిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అభిప్రాయపడ్డారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అబద్ధం చెబుతున్నారని తెలిపేందుకు ప్రధాని మోదీకి ధైర్యం లేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఈ విషయంలో ఏదో అనుమానంగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. చర్చల్లో మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని తాము ఎప్పుడూ అంగీకరించలేదని, అది ఇప్పటికీ ఆమోదయోగ్యం కాదని తెలిపారు. అలాంటిది దీనిని వారు ఎందుకు అంగీకరించారని, ఇందుకు గల కారణాలు ఏంటో వారు దేశానికి చెప్పాలని ఖర్గే ప్రశ్నించారు. "మోదీ తన రెండు గంటల ప్రసంగంలో ఒక్కసారి కూడా ట్రంప్ పేరును ప్రస్తావించలేదు. 'ట్రంప్ అబద్ధం చెబుతున్నారు, అలాంటి అర్థంలేని విషయాలను మేము సహించము' అని చెప్పే ధైర్యం మోదీకి లేదు. ట్రంప్ వ్యాఖ్యలను ఖండించి, దేశ ప్రతిష్ఠను వక్రీకరించడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన చెప్పి ఉండాలి." అని ఖర్గే అభిప్రాయపడ్డారు. అంతకుముందు మంగళవారం ఆపరేషన్ సిందూర్?పై చర్చ సందర్భంగా మాట్లాడిన రాహుల్? గాంధీ, ప్రధాని మోదీకి పలు ప్రశ్నలు సంధించారు. "ఇరు దేశాల మధ్య యుద్ధాన్ని ఆపానని డొనాల్డ్ ట్రంప్ 29 సార్లు చెప్పారు. ఒకవేళ ఆయన అబద్ధం చెప్పి ఉంటే అదే విషయాన్ని సభకు వచ్చి ప్రధానిని చెప్పమనండి. ఆయనకు( ప్రధాని మోదీ) ఇందిరాగాంధీలా ధైర్యం ఉంటే సభకు వచ్చి డొనాల్డ్ ట్రంప్ అబద్ధాలు ఆడుతున్నారని చెప్పమనండి. యుద్ధ విమానాలు కోల్పోలేదని చెప్పమనండి. ఇందిరాగాంధీలో 50 శాతం ధైర్యం ఉన్నా ఈ విషయాలన్నీ సభలో చెప్పమనండి." అని అడిగారు.



# భారత్‌పై 25 శాతం సుంకాలు విధించిన అమెరికా

మొదటి పేజి తరువాయి

### భారత్?కు జరిమానా

భారత్?, రష్యాతో వాణిజ్యం చేయడంపై ట్రంప్ తన అక్కసు వెళ్లగక్కారు. రష్యా నుంచి భారత్? చాలా వరకు సైనిక ఉత్పత్తులను కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేస్తున్న దేశాల్లో చైనా, భారత్ ఉన్నాయని తెలిపారు. ఓ వైపు ఉక్రెయిన్‌లో రష్యా చేస్తున్న దాడుల్లో మరణాలను అడ్డుకోవాలని అందరూ చూస్తుంటే భారత్ మాత్రం రష్యా నుంచి కొనుగోళ్లు చేస్తోందని చెప్పారు. ఇది ఏ మాత్రం మంచిది కాదన్న ట్రంప్ ఇందువల్లనే అమెరికాలోకి దిగుమతయ్యే భారత వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు చెప్పారు. రష్యాతో భారత్ వాణిజ్యం కారణంగా పెనాల్టీ కూడా విధించనున్నట్టు ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ట్రంప్ తాజా టారిఫ్స్?పై ఇండియా నుంచి ఇంకా ఎలాంటి ప్రతిస్పందన రాలేదు. వచ్చే నెల యూఎస్ బృందం భారత్?కు రానుంది. 6వ విడత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చించనుంది. ఈలోగానే ట్రంప్ భారత్?పై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. గతవారం ఇరుదేశాల మధ్య 5వ రౌండ్ చర్చలు వాషింగ్టన్?లో జరిగాయి. భారత్? ప్రత్యేక కార్యదర్శి



(డిపార్ట్?మెంట్ ఆఫ్ కామర్స్?) రాజేశ్ అగర్వాల్?, దక్షిణ, మధ్య ఆసియా అసిస్టెంట్? యూఎస్ వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్? ఈ చర్చలు జరిపారు. ఆగస్టు 1కి ముందే తాత్కాలిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసుకోవాలనే లక్ష్యంతో ఇరుపక్షాలు ఈ చర్చలు జరిపాయి.

### టారిఫ్ వార్

అమెరికాలో ట్రంప్ రెండోసారి అధికారంలో వచ్చాక అమెరికా దిగుమతులపై ఇతర దేశాలు విధిస్తున్న టారిఫ్‌లపై దృష్టి పెట్టారు. ఏప్రిల్ 2న అన్ని దేశాలపై ప్రతీకార సుంకాల మోత మోగించారు. ఆయా దేశాలు అమెరికాపై విధిస్తున్న సుంకాల్లో 50 శాతం విధించారు. భారత్‌పై 26 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు ఆ సమయంలో ప్రకటించారు. అనంతరం ఆయా దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చునేందుకు 90 రోజుల పాటు తాత్కాలికంగా వాయిదా వేశారు. అప్పటిదాకా అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధించారు. అనంతరం ఆ గడువు ముగియడంతో ఆగస్టు 1 వరకు పొడిగించారు.

### వ్యాపారం పెరిగింది కానీ!

ఈ ఏడాది సెప్టెంబర్?-అక్టోబర్? నాటికి ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ) మొదటి దశను పూర్తి చేయాలని ఇండియా, అమెరికా చూస్తున్నాయి. అంతకంటే ముందు మధ్యంతర వాణిజ్య ఒప్పందం చేసుకోవాలని నిర్ణయించుకున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అమెరికాకు భారత్? ఎగుమతులు 22.8 శాతం పెరిగి 25.51 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. మరోవైపు అమెరికా నుంచి భారత్ చేసుకుంటున్న దిగుమతులు 11.68 శాతం పెరిగి 12.86 బిలియన్ డాలర్లకు చేరాయి. కానీ తాజాగా ట్రంప్ భారత్?పై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం.

# నింగిలోకి దూసుకెళ్లిన " రాకెట్

మొదటి పేజి తరువాయి

ఇకపోతే ' ఉపగ్రహం అంతరిక్షం నుంచి భూమిపై ఒక సెంటీమీటరు కంటే తక్కువ వైశాల్యాన్ని కూడా హైరిజల్యూషన్?లో? చిత్రాలు తీయగలదు. ఇది రోజుకు 14 సార్లు భూమిని చుట్టుముడుతుంది. ఇది భూ ఉపరితంపై ప్రతి కదలిక లేదా మార్పును ప్రతి 12 రోజులకు రెండుసార్లు స్కాన్ చేస్తుంది. ఈ మిషన్ ద్వారా భూ ఉపరితల మార్పులకు కారణాలను కనుగొనవచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. సంయుక్త భూ పరిశోధన మిషన్ కోసం ఈ ' అంటే సింథటిక్ ఎపర్చర్ రాడార్?ను భారత్, అమెరికా కలిసి అభివృద్ధి చేశాయి. ఈ రెండు దేశాల అంతరిక్ష సంస్థలు నాసా, ఇస్రో పేరు కలిసివచ్చేలా ఈ వ్యవస్థకు ఆ పేరు పెట్టారు. ఈ మిషన్ బడ్జెట్ దాదాపు రూ.12,500 కోట్లు కావడం గమనార్హం. శాటిలైట్ ప్రత్యేక ఫీచర్లు: ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి డ్యూయెల్- ఫ్రీక్వెన్సీ రాడార్?తో భూమిని పరిశీలించే ఉపగ్రహం. అంటే ఈ శాటిలైట్ డ్యూయెల్ రాడార్ సిస్టమ్?ను కలిగి ఉంది. దీనిలో బ్యాండ్, -బ్యాండ్ కలిసి పనిచేసి సమాచారాన్ని అందిస్తాయి. ఈ రెండూ 12 మీటర్ల అన్‌ఫర్లబుల్ మెష్ రిఫ్లెక్టర్ యాంటెన్నాను ఉపయోగిస్తాయి. ఇది మాడిపై చేసన శాటిలైట్? బస్?తో ఇంటిగ్రేట్ అయి ఉంటుంది. ' మొదటిసారిగా టెక్నాలజీని ఉపయోగించి 242 కిలోమీటర్ల విస్తీర్ణంలో, అధిక స్పేషియల్ రిజల్యూషన్‌తో భూమిని పరిశీలిస్తుంది. ఇది ఆధునిక రాడార్ ఇమేజింగ్ ద్వారా అంతరిక్షం నుంచి భూ ఉపరితలాన్ని చాలా స్పష్టంగా చూడగలదు. సింపుల్?గా చెప్పాలంటే



ఈ శాటిలైట్ ఎక్కడో ఆకాశం నుంచి సెంటీమీటర్ స్థాయిలో భూమిపై కదలికలను పసిగట్టి దానిని 3 రూపంలో చూపిస్తుంది. ఈ ఉపగ్రహం

మొత్తం భూగోళాన్ని స్కాన్ చేసి 12 రోజుల వ్యవధిలో అన్ని వాతావరణ, పగలు రాత్రి డేటాను అందిస్తుంది. ఈ శాటిలైట్ ప్రత్యేకత దాని అధునాతన సాంకేతికత మాత్రమే కాదు. ఇది వ్యవసాయం, వరద ప్రాంతాలు, అటవీ ప్రాంతాలు అలాగే వాతావరణ మార్పుల గురించి చాలా ముఖ్యమైన సమాచారాన్ని అంతరిక్షం నుంచి భూమిపై ఉన్న ప్రజలతో పంచుకుంటుంది. " శాటిలైన్? నుంచి పొందిన డేటా ప్రపంచవ్యాప్తంగా ఉన్న శాస్త్రవేత్తలు, ప్రభుత్వాలకు ఫ్రీగా అందుబాటులో ఉంటుంది. దీని ద్వారా లభించిన డేటాను ఎవరూ సులభంగా దొంగిలించలేని విధంగా %చీూూూ% దాన్ని క్లౌడ్‌లో స్టోర్ చేస్తుంది. దీని లక్ష్యం?: ఈ శాటిలైట్ సూర్య-సమకాలిక కక్ష్య నుంచి అడవులు, మైదానాలు, కొండచరియలు, పంటలు, పర్వతాలు, మంచు ప్రాంతాల ప్రతి కదలిక లేదా మార్పును క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తుంది. తద్వారా ఇది భూమిపై జరిగే మార్పులను గమనించడానికి, విపత్తులను అంచనా వేయడంలో శాస్త్రవేత్తలకు ఉపయోగపడుతుంది. భూకంపాలు, అగ్నిపర్వత విస్ఫోటనాలు, కొండచరియలు విరిగిపడటం, వరదలు, భూమి కుంగిపోవడం వంటి ప్రకృతి వైపరీత్యాలను పర్యవేక్షించడంలో, అర్థం చేసుకోవడంలో శాస్త్రవేత్తలకు సహాయం చేయడమే ఈ మిషన్ లక్ష్యం.

# అప్పటివరకూ పాక్‌కు సింధూ జలాలు ఇవ్వం..

మొదటి పేజి తరువాయి

పై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ రాజ్యసభలో బుధవారంనాడు స్పష్టత ఇచ్చారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని శాశ్వతంగా విడిచిపెట్టేంతవరకూ నదీ జాలల ఒప్పందం నిలుపుదలలోనే ఉంటుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పినట్టుగా నీరు, రక్తం కలిసి ప్రవహించవని ఆయన పునరుద్ఘాటించారు. సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం ద్వారా నెహ్రూ చేసిన తప్పిదాన్ని మోదీ ప్రభుత్వం సరిచేసిందన్నారు. 'నెహ్రూ నేతృత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దలేమని ఆరు దశాబ్దాలుగా చెబుతూ వచ్చారు. కానీ వాటిని మార్చవచ్చని మోదీ ప్రభుత్వం చేసి చూపించింది. ఆర్టికల్ 370ను రద్దు చేశాం. ఇప్పుడు సింధూ జలాల ఒప్పందాన్ని సరిదిద్దుతున్నాం' అని జైశంకర్ చెప్పారు. అప్పటి నెహ్రూ ప్రపంచం శాంతి కోసం కాకుండా బుజ్జగింపు విధానాలతో సింధూ జలాల ఒప్పందంపై సంతకాలు చేశారని తప్పుపట్టారు. మోదీ ప్రభుత్వ ప్రయత్నాల వల్లే ఉగ్రవాదం అనేది ఇవాళ్ల గ్లోబల్ ఎజెండా అయిందని జైశంకర్ చెప్పారు. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ ద్వారా పాకిస్థాన్‌పై భారత్ ఒత్తిడి తీసుకురాగలిగిందని, అంతర్జాతీ భద్రతా మండలిలో భారత్‌కు సభ్యత్వం లేకున్నా లష్కరే తొయిబా ప్రాక్సీ ది రిసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్)పై ఆంక్షలు విధించేందుకు యూఎన్‌ను ఒప్పించగలిగిందని తెలిపారు. పహల్గాం ఉగ్రదాడి తనపనేనంటూ టీఆర్ఎఫ్ ప్రకటించుకోవడాన్ని మంత్రి గుర్తు చేశారు.

### కాల్పుల విరమణలో మూడో పార్టీ జోక్యం లేదు

ఆపరేషన్ సింధూర్ జరుగుతుండగా పాకిస్థాన్‌తో కాల్పుల విరమణకు భారత్ అంగీకరించడం వెనుక థర్డ్ పార్టీ ప్రమేయం ఏదీ లేదని జైశంకర్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్‌ను నిలపేయడం వెనుక ఎలాంటి వాణిజ్య కారణాలు కూడా లేవన్నారు. ఏప్రిల్ 22 - జూన్ 16 మధ్య ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య ఎలాంటి ఫోన్ సంభాషణలు జరగలేదని పేర్కొన్నారు. క్రాస్-బోర్డర్ టెర్రరిజాన్ని భారత్ ఎలాంటి పరిస్థితిల్లోనూ సహించేది లేదని, పాక్‌కు గుణపాఠం చెప్పేందుకే ఆపరేషన్ సిందూర్ నిర్వహించామని, పొరుగుదేశం మళ్లీ దాడులకు దిగితే ఆపరేషన్ సిందూర్ కూడా కొనసాగుతుందని హెచ్చరించారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ నాయకులు





**జులై 30 అక్షర విజేత ఖమ్మం:** తిరుమలాయపాలెం మండలం, పాతర్లపాడు గ్రామానికి చెందిన తమిర వెంకటరెడ్డి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య. ఈ కార్యక్రమంలో వైరా మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, చామకూరి రాజు, పరికిపల్లి శేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాన్ని చేదించవచ్చు

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.





**ఇబ్రహీంపట్నంజులై 30 అక్షర విజేత :** ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా యువత చెడు వ్యసనాలకు బానిసలు అవ్వకుండా క్రమశిక్షణతో తమ లక్ష్యాన్ని సాధిస్తారని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రం లో జిమ్ నేషియా నూతన జిమ్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు వ్యాయామం చేయడం ద్వారా ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రం పురుషులతోపాటు మహిళలలు కూడా వ్యాయామం చేసేలా సదుపాయం కల్పించడం సంతోషించదగ్గ విషయం అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి క్రమశిక్షణతో ప్రయోజకులు కావడానికి వ్యాయామం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మైపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కర్ణాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, ముత్యాల రాజశేఖర్ రావు, వింజమూరు రాంరెడ్డి, కె.వి.రమేష్ రాజ్, జిమ్ ప్రోప్రైటర్ బొజ్జ నిఖిల్ రెడ్డి, పోలు ప్రదీప్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొదటి పుట్టినరోజు వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..!



**సంగెం/హన్మకొండ హనుమకొండ జులై 30 అక్షర విజేత :** హన్మకొండ జిల్లా సంగెం మండలం కుంటపల్లి గ్రామ వాస్తవ్యులు, బిఆర్ఎస్ యువ నాయకులు యార బాలకృష్ణ - కళ్యాణ దంపతుల కుమారులు అనీష్ కృష్ణ, అధిష్ కృష్ణ ల మొదటి పుట్టినరోజు వేడుకలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్ల ధర్మారెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన నారు. ఈ సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి - జ్యోతి దంపతులు పుట్టినరోజు జరుపుకున్న చిన్నారులు ఆయుః ఆరోగ్యలతో ఉండాలని ఆయన కోరుకున్నారు. ఈ వేడుకలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుంది

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్



**గణపురం జులై 30 అక్షర విజేత :** గణపురం మండలం భూపాలపల్లి మాజీ శాసనసభ్యుడు గండ్ర వెంకటరమణారెడ్డి జ్యోతి గణపురం మండల కేంద్రంలోని పాఠశాలల్లో విస్తృత పర్యటనలు చేసి ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేయడం విడ్డూరంగా ఉంది. గడిచిన 10 సంవత్సరాలు బి ఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా అప్పుడు గుర్తుకు రాలేదా పాఠశాలల మీద వీరి ప్రేమ.గడిచిన 10 సంవత్సరాలలో మండల కేంద్రంలో ఒకఎంఈఓనుకూడానియమించలేదు.పిల్లలకు ఎటువంటి కాస్మోటిక్ చార్జీలు, మెస్ చార్జీలు ఇవ్వలేదు.పాఠ్య పుస్తకలు, ఏక రూప దుస్తువులను ఇవ్వలేదు.వారు తినే భోజనాన్ని ఒక్కరోజు ఎలా ఉంది అని అడిగిన పాపాన పోయిన నాథుడే లేడు. మా నాయకుడుభూపాలపల్లిశాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అభివృద్ధిని చూసి ఓర్వలేక. ఏ అంశాల మీద మాట్లాడాలో తెలవక పాఠశాలల చుట్టూ తిరుగుతూముసలికన్నీరుకారుస్తున్నారు.మీరు శాసనసభ్యులుగా ఉన్నప్పుడు నిర్మించిన పాఠశాలను ఏ రోజైన తనిఖీ చేశారా.మీ నాయకులైన తనిఖీ చేశారా. కనీసంపాఠశాలలోఖాళీలుఉన్నటువంటి పోస్టులను ఏ రోజైన భర్తీ చేశారా. హాస్టల్లో స్కావేందర్స్ పోస్ట్ లను నియమించాలని జ్ఞానం కూడా లేకుండా మీరుమీనాయకులుమాట్లాడుతున్నారా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణం కట్టుకొని విద్య వ్యవస్థలో ఉన్న ఖాళీలను భర్తీచేస్తూవిద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేలా చేయాలని దృఢ సంకల్పంతో, మా నాయకుడు కృషి చేస్తున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్. కో ఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరు శ్రీనివాస్,మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ,వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్,మాజీ సర్పంచ్ నారగని దేవేందర్ గౌడ్,గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ,మండల అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున గౌడ్,వార్డు నెంబర్ గంధంఓధాకర్,సీనియర్ నాయకులుబాల్య కుమార్,పూదరి రవి,ఎస్కే జానీ,దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నా నగర్ బీరప్ప, అక్క మహంకాళి విగ్రహ ప్రతిష్ట పూజలో కార్పొరేటర్



**హైదరాబాద్ బ్యూరో జులై 30 అక్షర విజేత :** అన్నా నగర్ బలంరాయి చౌరస్తాలో అక్క మహంకాళి అమ్మవారు మరియు శ్రీ బీరప్ప దేవాలయాల విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పూజ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దండుగుల యాదగిరి, కురుమ సంఘం ప్రముఖులు కుంటయ్య, కనకరాజు, మల్లేష్, బీరప్ప, దయ్యాల రాజు, రాజయ్య, లింగం, సాయి, ఐలేష్, సంపత్, మహేష్, రాజు గౌడ్, పోచయ్య, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక హోమాలు, మంత్రోచ్ఛారణల మధ్య జరిగిన ఈ వేడుకలు భక్తులను అలరిస్తూ, స్థానిక ప్రజల్లో ఆనందాన్ని కలిగించాయి.

# పరకాల సాంఘిక సంక్షేమ (బాలికల) గురుకుల కళాశాలలో ఫస్టియర్లో స్పాట్ అడ్మిషన్లు




**పరకాల/ హనుమకొండ జులై 30 అక్షర విజేత :** హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలో 4వ జోనుకు చెందిన 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులకు సాంఘిక సంక్షేమ (బాలికల) గురుకుల కళాశాలలో ఈ నెల 31 తారీఖు నాడు ఇంటర్మీడియట్ ఫస్టియర్లో స్పాట్ అడ్మిషన్లు చేపడుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కృష్ణకుమారి ఓ ప్రకటన తెలిపారు. ఖాళీగా ఉన్న బైపిసి ఎంపీసీ గ్రూపులో ఎంపికైన వారికి సీట్లు కేటాయిస్తామని ఈ సందర్భంగా ఆమె అన్నారు. కావున 400 మార్కులకు పైగా వచ్చిన విద్యార్థులు ఈ నెల 31న ఉదయం 9 గంటలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటుగా మూడు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు మూడ్న జిరాక్స్ సెట్ల తోపాటు హాజరు కావాలని ఆమె కోరారు. ఎంపికైన విద్యార్థుల జాబితా అదేరోజు సాయంత్రం నాలుగు గంటలకు ప్రకటిస్తామని ఆమె అన్నారు.

# విద్యార్థుల వినతిపై తక్షణమే స్పందించిన కలెక్టర్

టీ.సీలు ఇచ్చేందుకు ప్రైవేట్ కళాశాల నిరాకరిస్తోందని ఫిర్యాదు

అప్పటికప్పుడు ప్రైవేట్ కళాశాలకు వెళ్లి టీ.సీలు ఇప్పించిన జిల్లా పాలనాధికారి

కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు





**జులై 30 అక్షర విజేత నిజామాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ లో చేరిన విద్యార్థులకు బదిలీ సర్టిఫికెట్ ఇచ్చేందుకు ప్రైవేట్ కళాశాల నిరాకరిస్తోందని బాధిత విద్యార్థులు చేసిన ఫిర్యాదుపై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తక్షణమే స్పందించారు. అప్పటికప్పుడు కలెక్టర్ తానే స్వయంగా ప్రైవేట్ కాలేజీకి వెళ్లి విద్యార్థులకు టీ.సీలు ఇప్పించారు. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించిన సమయంలో కలెక్టర్ వాహనాన్ని గమనించిన బాధిత విద్యార్థులు కలెక్టర్ ను కలిసి తమ ఆవేదనను తెలియజేశారు. కమ్మర్పల్లిలోని శ్రీ భాషిత ప్రైవేట్ జూనియర్ కళాశాలలో గత ఏడాది ఇంటర్ మొదటి సంవత్సరం చదివిన తాము, ఫీజు భారం భరించే స్థోమత లేక ఈ ఏడాది స్థానికంగా గల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సెకండ్ ఇయర్ లో చేరడం జరిగిందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అయితే టీ.సీ కోసం గడిచిన పక్షం రోజుల నుండి ప్రైవేట్ కాలేజీ చుట్టూ తిరుగుతున్నా, తమకు టీ.సీ ఇవ్వడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. తాము అన్ని ఫీజులు చెల్లించామని, అయినా కూడా సుమారు 15 మంది విద్యార్థులకు టీసీ ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీ.సీ అందించేందుకు ఈ రోజే (బుధవారం) చివరి గడువు అని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ అప్పటికప్పుడు ప్రైవేట్ కళాశాలకు వెళ్ళి నిర్వాహకులను నిలదీశారు. విద్యార్థులకు టీ.సీలు ఇవ్వకుండా పక్షం రోజుల నుండి ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు వారికి నచ్చిన కాలేజీలో చదివే స్వేచ్ఛ ఉందని, సెకండ్ ఇయర్ కూడా ఇక్కడే చదవాలని బలవంతం చేయడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. విద్యార్థులకు ఇప్పటికిప్పుడు టీ.సీలు ఇవ్వాలని, లేనిపక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ ప్రసాద్ ను, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ను అక్కడికి పిలిపించుకుని విద్యార్థులకు వెంటనే టీ.సీలు ఇప్పించి, ప్రభుత్వ కాలేజీలో ప్రవేశాల ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. దీంతో విద్యార్థులు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్ చూపిన చొరవతో నిమిషాల వ్యవధిలో తమ సమస్య పరిష్కారం అయ్యిందని, ఫీజుల భారం పడకుండా, విద్యా సంవత్సరం నష్టపోకుండా తమను ఆదుకున్నారని హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. విద్యార్థుల వినతిపై కలెక్టర్ సత్వరమే స్పందించి, సమస్యను స్వయంగా దగ్గరుండి పరిష్కరించడం పట్ల స్థానికులు సైతం హర్షం వ్యక్తం చేశారు.

# మాజీ ఎంపీ నామ చేతుల మీదుగా నూతన ఫార్మా రిటైల్ అవుట్‌లెట్ ప్రారంభం







ప్రజలకు అందుబాటు ధరలకు నాణ్యమైన మందులు అందించాలి - మాజీ ఎంపీ నామ

**జులై 30 అక్షర విజేత ఖమ్మం నగరం:** మయూరి సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలైట్ ఎస్2 ఫార్మా హెూల్‌సేల్-రిటైల్ ఫార్మా అవుట్‌లెట్ ను బుధవారం నాడు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ లోక్‌సభ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య, మాజీ డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటు ధరలకు నాణ్యమైన మందులు అందించే సంకల్పంతో ఈ ఫార్మా ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఎలైట్ ఎస్2 ఫార్మా డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ (కెపి) మాట్లాడుతూ కొత్తగా ప్రారంభించిన ఈ ఔషధ షాప్ ద్వారా మూడు రాష్ట్రాల్లో నాణ్యమైన మందులను అందించనున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కంపెనీలతో భాగస్వామ్యంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవల కొరకు మందులు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ అవుట్‌లెట్‌లో డిస్కౌంట్ మెడిసిన్స్‌తో పాటు, ఆరోగ్య సంబంధిత పరికరాలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా నామ, తాతా మధు, సండ్ర వెంకట వీరయ్య లు షాపులో ఏర్పాటు చేసిన మందుల విభాగాలను పరిశీలించి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎలైట్ ఎస్2 ఫార్మా సిబ్బందితో పాటు బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, నాయకులు మోతారపు సుధాకర్, మోరంపూడి ప్రసాద్ రావు, బత్తుల శ్రీనివాసరావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, ఎదునూరి శ్రీను, బిఆర్ఎస్ యువత భాస్కర్, నాగేశ్వరరావు, షారుక్ లతో ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.ు

# ఆగస్టు 7 8 9 10 తేదీలలో 'నెల నెలా వెన్నెల '8వ వార్షికోత్సవ సంబరాలు

అమరజీవి అన్నా బత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ (ఆర్బ్స్ ),ఖమ్మంకళాపరిషత్,ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా కమిటీలు.





**జులై 30 అక్షర విజేత :** నెల నెలా వెన్నెల 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆగస్టు 7, 8, 9, 10 తేదీలలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిజేయుటకు సంతోషిస్తున్నాము. ఖమ్మం జిల్లా కళారంగ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ స్థాయిలో ఒక మూడు భిన్నమార్గాలలో ప్రయాణం చేసే కళా సంస్థలు ఒకేచోట ఎటువంటి ప్రయోజనాలు ఆశించకుండా ఖమ్మం కళాభిమానులను గత 8 సంవత్సరాలుగా పండు వెన్నెల్లో పరవశింపజేస్తున్న అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ (ఆర్బ్స్) ఖమ్మం కళా పరిషత్, ప్రజానాట్యమండలి ఖమ్మం జిల్లా కమిటీలు అవిశ్రాంత శ్రామికులు అనడంలో అతిశయోక్తి లేదు. నెల నెలా వెన్నెల 2007లో రంగస్థల వేదిక ఒకటి ఏర్పాటు చేయాలని అనేక మంది కళాపోషకులు, కళాకారులు, కళాభిమానులు, మేధావులు మేధో మధనం చేసి దానికి మన ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రం కేంద్రంగా నడపాలని నాటి ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ భావించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అప్పటి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ. ఎస్. కుమార్, కె. దేవేంద్రలు భుజానికేసుకుని జిల్లా కమిటీ సభ్యుల సహకారంతో భక్తరామదాసు కళాక్షేత్రంలో కనీస సౌకర్యాలు కూడా లేని అత్యంత దయనీయమైన పరిస్థితులలో తమశక్తికి మించి ఆర్థిక భారంతో కొన్ని నెలల పాటు ప్రయాణించి ఆగిపోవాల్సి వచ్చింది. ఖమ్మం కళా రంగంలో లెజెండ్స్ రంగస్థలం, సినిమా ఇలా రెండింటినీ సమన్వయం చేసి ఖమ్మం కళా రంగంలో పెద్దదిక్కుగా అండగా నిలుస్తూ కళాకారులను ఆదుకుంటూ దారి చూపుతున్న ఖమ్మం కళా పరిషత్ అధ్యక్ష కార్యదర్శులు వి.వి. అప్పారావు, డాక్టర్ నాగబత్తిని రవిల ఆధ్వర్యంలో ఆగిపోయిన వెన్నెలను మళ్ళీ వెలిగించారు. అధిక మొత్తంలో ఆర్థికభారం మోస్తూ నడిపించారు. ప్రేక్షకాదరణ లేక కార్యకర్తల బలం లేక వారు కూడా ఆగిపోయిన పరిస్థితి. ఇట్టి నేపథ్యంలో మెప్పుకోసంకాదు, మార్పు కోసం, రేపటి మంచి కోసం అనే నినాదాలతో అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళాసాంస్కృతిక సంస్థ (ఆర్బ్స్)ను 2015లో ఏర్పాటుచేసి అధ్యక్ష కార్యదర్శులుగా పన్నాల మధుసూధన్రెడ్డి, అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్లు నెల నెలా వెన్నెలలో ప్రజానాట్యమండలి, ఖమ్మం కళాపరిషత్లను సమన్వయం చేసి వారి సహకారంతో త్రివేణీ సంఘమంలాగా ఆర్థిక లోటు లేకుండా ఖమ్మం కళాపరిషత్ చూస్తుండగా, కార్యక్రమ నిర్వహణలో మెరికల్లాంటి కార్యకర్తల బలం కలిగిన ప్రజానాట్యమండలి సహకారంతో నడుస్తుండగా మధు సూదన్రెడ్డి మరణానంతరం ఆ స్థానంలో మోటమర్రి జగన్మోహన్రావుని అధ్యక్షులుగా తీసుకోవడం జరిగింది. ఒక కరోనా సమయంలో మినహాయిస్తే ఏ నెలకూడా ఆగకుండా 119 నాటిక ప్రదర్శనలు 96 నెలలపాటు నిర్వహించిన సంగతి మీ అందరికీ విధితమే. వీటితో పాటు ఒక ఐదు నెలలుగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం దాశరథి థియేటర్ హైదరాబాద్ వారి సహకారంతో లఘు చిత్రాల ప్రదర్శన కూడా అదనంగా నిర్వహిస్తూ స్థానికంగా ఉన్న అన్ని రకాల కళారూపాలను ప్రతి నెల ఏదో ఒక ప్రక్రియకు అంటే కూచిపూడి, జానపదం, భరతనాట్యం అంతరించిపోతున్న ఒగ్గుకథ, ఆది జాంబవుని కథ, జాంబవ పురాణం కళారీతుల్ని ఖమ్మం ప్రేక్షకులకు అందిస్తూ అన్ని రకాల గాయనీ గాయకులను ప్రోత్సహిస్తూ సభూతో నభవిష్యత్ అన్నచందంగా దూసుకుపోతున్నది నెల నెలా వెన్నెల. ఇందుకు భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం మా వెన్నంటే ఉండి ఆర్థిక, హార్దిక సహకారం అందిస్తున్నారు. పరుచూరి పరిషత్తు విజయవంతంగా నిర్వహించిన అనుభవంతో వార్షికోత్సవం సందర్భంగా పరిషత్తు నిర్వహించాలని తలపించి గత సంవత్సరం నుండి ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి నాటిక పోటీలను నిర్వహిస్తున్నాము.సభూతో నభవిష్యత్ అన్నచందంగా దూసుకుపోతున్నది నెల నెలా వెన్నెల. ఇందుకు భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వం మా వెన్నంటే ఉండి ఆర్థిక, హార్దిక సహకారం అందిస్తున్నారు. పరుచూరి పరిషత్తు విజయవంతంగా నిర్వహించిన అనుభవంతో వార్షికోత్సవం సందర్భంగా పరిషత్తు నిర్వహించాలని తలపించి గత సంవత్సరం నుండి ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి నాటిక పోటీలను నిర్వహిస్తున్నాము. గత సంవత్సరం మూడు రోజుల పాటు నిర్వహించాము. ఈ సంవత్సరం ఆగష్టు 7, 8, 9, 10 తేదీలలో నిర్వహించబోతున్నాము. ఈ పరిషత్ నిర్వహణ చాలా ఖర్చు, శ్రమతో కూడుకున్నది. దీనికి ప్రత్యేకంగా మరికొంతమంది పెద్దలను కలుపుకొని పరిషత్ నెల నెలా వెన్నెల చీఫ్ ప్యాట్రన్స్ డా. నాగబత్తిని రవి, మొగిలి శ్రీనివాసరెడ్డి, కురువెళ్ళ ప్రవీణ్, డా. వేల్పుల విజేత, తుళ్ళూరి కోటేశ్వరరావు, బైరు హరినాథబాబులు ఈ నాటిక పోటీలను విజయవంతానికై గొప్ప సహకారం అందిస్తున్నారు. ఇదిలా ఉండగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి విశాల హృదయంతో ప్రతి నెలా నెల నెలా వెన్నెల ప్రేక్షకులకు తేనీటి విందుని మరియు ఈ పరిషత్ సందర్భంగా కళాకారులు, కార్యకర్తలకు భోజనం, వసతి సౌకర్యాలను కల్పిస్తూ తమ కళా హృదయాన్ని చాటుకున్నారు.నిర్వాహక టీం అద్భుతమైన ఇతివృత్తాలతోకూడిన నాటికలను ఎంపిక చేస్తూ ఖమ్మం (ప్రేక్షకులకు కనువిందు చేస్తూ ఆలోచింపజేస్తూ ముందుకు సాగుతన్నది. ఖమ్మం రాజకీయ, వ్యాపార, సినీ, వివిధ రంగాలకు చెందిన ఎందరో మహానుభావులు తమ సహాయ సహకారాలు ఆర్థికంగా, హార్థికంగా అందిస్తూ పెద్ద మనస్సు చేసుకొని మన ఖమ్మం గుమ్మాన్ని కళల గుమ్మంగా తీర్చిదిద్దడంలో కృషి చేస్తున్న అందరికీ ఇంతటి విజయానికి వెలకట్టలేని ప్రోత్సాహం అందిస్తున్న ప్రేక్షకులకు హృదయపూర్వక వెన్నెలాభివందనాలు తెల్పుకుంటున్నాము. ఈ ప్రెస్మీట్లో నిర్వాహకులు అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్, మోటమర్రి జగన్మోహన్రావు, కొత్తూరు దేవేంద్ర, చీఫ్ ప్యాట్రన్స్ డా. నాగబత్తిని రవి, కురువెళ్ళ ప్రవీణ్, డా. వేల్పుల విజేత, వేముల సదానంద్, నందిగం కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వార్షికోత్సవ సంచికను నిర్వాహకులు విడుదలచేశారు కళాభివందనములతో... నెల నెలా.... వెన్నెల.(అన్నాబత్తుల సుబ్రమణ్యకుమార్) ప్రధాన కార్యదర్శి (డా. నాగబత్తిని రవి) అధ్యక్షులు ఖమ్మం కళాపరిషత్ (వేముల సదానంద్) జిల్లా కార్యదర్శి ప్రజానాట్యమండలి.

# మాజీ మంత్రి హరీష్‌రావును మర్యాద పూర్వకంగా కలిసిన న్యాయవాది సింగారం ఓం ప్రకాష్

హరీష్ అన్న సలహాలు సూచనలతో

స్థానిక నేతల సహకారంతో పార్టీని బలోపేతం చేస్తాం

సింగారం ఓం ప్రకాష్ తెలంగాణ ఉద్యమకారుడు న్యాయవాది





**పటాన్చెరువు జులై 30 అక్షర విజేత :** మాజీ మంత్రి హరీష్ రావు ను పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన ఉద్యమ కారుడు,న్యాయవాది ఓం ప్రకాశ్ మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో హరీష్ రావు ను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో మాజీ మంత్రి హరీష్ రావు తో కలసి పాల్గొన్న ఘటనలు, ఉద్యమ రోజులను గుర్తు చేశారు. ఆప్యాయంగా పలకరించిన హరీష్ రావు పటాన్ చెరు నియోజకవర్గంలో బీ ఆర్ ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. తెలంగాణ సాధన కోసం పోరాడినట్లే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అరాచకాలు, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. పార్టీ కోసం పనిచేసే ప్రతిఒక్కరి కష్టానికి తగిన గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఓం ప్రకాష్ మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు సలహాలు సూచనలతోపాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తల సహకారంతో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఎప్పటికప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రజలలో చైతన్యం కలిగిస్తానన్నారు.

# అన్న నగర్ బీరప్ప ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్




**హైదరాబాద్ బ్యూరో జులై 30 అక్షర విజేత :** కంటోన్మెంట్ నియోజకవర్గం వార్డు 3 అన్న నగర్ చౌరస్తాలోని శ్రీ బీరప్ప దేవాలయంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరప్ప ,అక్క మహంకాళీ దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమంలో కురుమ సంఘం ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో నిర్వహించిన హోమం,పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొని దేవతామూర్తులను దర్శించుకుని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్, ముప్పిడి గోపాల్, కురుమ సంఘం పెద్దలు కుంటయ్య, బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి.కృష్ణారెడ్డి,ఉడత మహేష్, రాజేష్ యాదవ్, మురళీ,రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు బయోమెట్రిక్ అటెండెన్స్

## జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్





**జులై 30 అక్షర విజేత నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశం మేరకు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో విద్యార్థులకు బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయనున్నట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. బుధవారం జిల్లా ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంటర్ విద్యా అధికారి మాట్లాడుతూ ప్రిన్సిపల్ లు విద్యార్థుల ఆధార్ గుర్తింపు, బయోమెట్రిక్ అటెండెన్డెన్స్ విధానాన్ని అమలు చేయడానికి విద్యార్థుల బయోడేటా, ఆధార్ ఇంటర్ బోర్డు లాగిన్ లో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. అపార్ గుర్తింపు లేని విద్యార్థులను గుర్తించి వెంటనే అపార్ నెంబర్ గుర్తింపుతో పాటు యుడైస్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు.మొదటి సంవత్సరం విద్యార్థుల పూర్తి సమాచారాన్ని ఇంటర్ బోర్డు లాగిన్ లో నిక్షిప్తం చేసే పనీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు కళాశాలలో సమయపాలన పాటించడంలో ప్రిన్సిపాల్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈరోజు వరకు అడ్మిషన్ లు మొత్తం 4,386 మంది విద్యార్థులు చేరారని, పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులను ఇంకా కళాశాలలో చేర్పించడానికి అవకాశం ఉందని, ఈ విషయంపై ప్రిన్సిపాల్ ప్రత్యేక శ్రద్ధ వహించి అడ్మిషన్లను పెంచాలని సూచించారు. అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను త్వరగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పేరెంట్స్ మీటింగ్ లు కూడా నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు. ఇంటర్ బోర్డు కేటాయించిన నిధులను వినియోగించుకుని కళాశాలలో తరగతి గదుల, ఫర్నిచర్ , విద్యుత్ మరమ్మతులు పూర్తి చేసుకోవాలని అన్నారు. సమావేశంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ హాజరయ్యారు.ం

# పెన్షనర్ల బకాయిలను తక్షణం చెల్లించండి

తాత్సారం చేస్తే ప్రత్యక్ష ఆందోళన తప్పదు

ఖమ్మంలో ఎస్జీపీఏటి ఆధ్వర్యంలో ప్రదర్శన,

అంబేడ్కర్ విగ్రహానికి వినతి



**జులై 30 అక్షర విజేత ఖమ్మం:-** ఏడాదిన్నర కాలంగా పెండింగ్ లో ఉన్న పెన్షనర్ల బకాయిలను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జీపిఏటి)జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇదే రీతి తాత్సారం చేస్తే ప్రత్యక్ష ఆందోళన చేపడతామని తమ డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళన కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన వారికి బకాయిల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి) ఆధ్వర్యంలో స్థానిక కృషి భవన్ నుంచి జెడ్పి సమీపంలోని అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పరిశ పుల్లయ్య మాట్లాడుతూ 2024 ఏప్రిల్లో ఉద్యోగ విరమణ చేసిన వారికి సైతం బకాయిలు చెల్లించ లేదని వేలాది మంది ఇబ్బందులు పడుతున్నారని ఒక ఖమ్మం జిల్లాలోనే రెండు వేల మంది పెన్షనర్లు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. గతంలో ఉద్యోగ విరమణ పొందిన వెంటనే ఉద్యోగికి రావాల్సిన బకాయిలను సత్వరం చెల్లించారని ఆయన గుర్తు చేశారు. పెన్షనర్లకు ఈహెచ్ఎస్ ద్వారా నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, గ్రంథాలయ, మార్కెటింగ్ శాఖలోని ఉద్యోగులకు కూడా ట్రెజరీ ద్వారా పెన్షన్ చెల్లింపు పద్ధతిని ప్రవేశ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. 20 సంవత్సరాల ఉద్యోగ జీవితం పూర్తి చేసిన వారికి పూర్తి పెన్షన్ చెల్లింపు విధానాన్ని అమలు చేయాలని ఖమ్మం ఎస్టిపిఓను పెన్షనర్ల ఇబ్బందుల దృష్ట్యా జెడ్పి కార్యాలయంకు మార్చాలని పుల్లయ్య డిమాండ్ చేశారు. డిఆర్ బకాయిలు ఏక మొత్తంగా చెల్లించాలని పిఆర్సిపై సత్వరం ప్రకటన చేయాలని నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పెన్షనర్లకు ఆర్టీసిలో 50 శాతం రాయితీపై ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, కోశాధికారి కనపర్తి వెంకటేశ్వర్లు, సంఘ బాధ్యులు బవి భాస్కరాచారి, వి. మనోహరాజు, మేరీ ఏసుపాదం, శరత్ బాబు, తాడి అంజలి, జి. -లక్ష్మి సుజాత, అన్నమ్మ, ప్రసాదరావు, రాంకోటిరెడ్డి, నాగప్రసాద్, కిషన్ రావు, జిల్లా వెంకటేశ్వర్లు, కంచమర్తి పుల్లయ్య, రమేందర్, కృష్ణయ్య, గుర్రాల శ్రీనివాసరావు, రామనాథం, నర్సయ్య, కోట్యా తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వాదాలు.. పరామర్శలు

ఖమ్మం నగరంలో మాజీ ఎంపీ నామ విస్తృత పర్యటన.







**జులై 30 అక్షర విజేత ఖమ్మం:** బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా విడివోస్ కాలనీ వాస్తవ్యులు తెలంగాణ ఉద్యమకారులు దోపుపల్లి సుబ్బారావు కుమార్తె వివాహం జరిపించి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు నెల్లూరి అచ్యుతరావు, పగడాల నరేందర్, జడల వెంకటేశ్వర్లు, మరికంటి రేణుబాబు, మందడపు శంకరరావు, ఆసిఫ్ అన్వర్, బురాన్, లింగన్న బోయిన సతీష్ తదితరులు హాజరైనారు. అక్కడ నుండి ఖమ్మం పట్టణ బిఆర్ఎస్ నాయకులు గొర్రెటి మాధవరావు మనవడు బారసాల, నామకరణ వేడుక జరిపిన సందర్భంగా వారి కుమార్తె సాయిసుధ-వెంకటేష్ దంపతుల కుమారుడు చిరంజీవి తన్విక్ ఆర్యన్ ఆశీర్వదించారు అనంతరం ఖమ్మం పట్టణంలో ఇందిరానగర్ లో నివాసం ఉంటున్న ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ వాస్తవ్యులు ప్రతాపనేని సుధాకర్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కామంచికల్ గ్రామ మాజీ సర్పంచ్ మేదరమెట్ల వెంకటరమణ తో పాటు మధుసూదన్ రావు, శ్రీను నామ మిత్రులు డీజే నెహ్రూ, సీతాపతి, బొల్లెపల్లి కోటేశ్వరరావు కూడా ఉన్నారు. అనంతరం శ్రీనివాస్ నగర్ వాస్తవ్యులు గుడిపూడి సుధాకర్ మాతృమూర్తి పద్మావతి మృతి చెందగా వారి స్వగృహానికి వెళ్లి వారి మాతృమూర్తి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు అలానే అదే కాలనీలో వడ్డే లెనిన్ చౌదరికు ఇటీవల గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసి వారి స్వగృహానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ రైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మాతంగి నేమ్య సుధాకర్, మేరంపూడి ప్రసాద్ రావు, ధనాల శ్రీకాంత్, పాలడుగు పాపారావు, కొప్పెర నరసింహారావు, బత్తుల శ్రీనివాసరావు, వాకదాని కోటేశ్వరరావు, మస్తాన్, రఘు, దేశబోయిన మంగారావు, నారుమళ్ల వెంకన్న, ఎదునూరి శ్రీను, వాసిరెడ్డి సుబ్బారావు, రామ సీత, కోటేశ్వరరావు, ప్రసాద్, వెంకటరమణ, నాగేశ్వరరావు, పారుక్ లతో పాటు తెలుగుదేశం నాయకులు నరేష్, భూపతి, అంజి, నాగేశ్వరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఓబీసీ సెమినార్‌లో తెలంగాణ ప్రతినిధుల హాజరు ఉత్సాహంగా సాగింది





**జులై 30 అక్షర విజేత హైదరాబాద్ బ్యూరో:** ఓబీసీ హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ఓబీసీ సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా వేదికగా ఓబీసీ సెమినార్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ప్రముఖ నేతలు, మంత్రులు, ఎంపీలు, బీజేపీ కీలక నాయకులు, సామాజిక ఉద్యమకారులు హాజరయ్యారు. ఈ సెమినార్‌లో తెలంగాణ రాష్ట్రం తరఫున 150 మందిదా డివిజన్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపక్ ప్రత్యేక ఆహ్వానంతో పాల్గొని రాష్ట్ర ఓబీసీల వాణిని ప్రాతినిధ్యం వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రులు డా. వీరేంద్ర కుమార్, జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, డా. రాందాస్ బందా అథవాలే అలాగే ప్రత్యేక అతిథులుగా రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్, ఆర్. కృష్ణయ్య, లోకసభ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, లోకసభ సభ్యులు ఈటల రాజేందర్, డీకే అరుణ, రఘునందన్ రావు, డి. అరవింద్, గజ్జల నగేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన నేతలు ఓబీసీ వర్గాల సమస్యల పరిష్కారం, రిజర్వేషన్ల అమలులో సమగ్ర విధానాలు, ఉపాధి కోసం ఉచిత అవకాశాలు, విద్యా రంగంలో న్యాయం వంటి అంశాలపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వివరించారు. ఈ సందర్భంగా కొంతం దీపక్ మాట్లాడుతూ ఓబీసీ హక్కుల కోసం జరుగుతున్న ఈ జాతీయ స్థాయి పోరాటానికి తెలంగాణ నుండి మహిళా ప్రజాప్రతినిధిగా నాకు భాగస్వామ్యం కలగడం గర్వంగా ఉంది. భవిష్యత్‌లో రాష్ట్రం తరఫున మరింత వినిపించే గళంగా నిలబడతానని తెలిపారు. ఈ కార్యక్రమం ఓబీసీల శ్రేయస్సు కోసం కట్టుబడి పనిచేసే నేతల ఉత్సాహాన్ని, సంకల్పాన్ని ప్రతిబింబించేలా సాగింది.

## బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించడం పై లేనిపోని ఆరోపణలు చేస్తున్న బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు



**జులై 30 అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం పై జీర్ణించుకోని బిజెపి, బిఆర్ఎస్ తప్పుడు ఆరోపణలు చేసి పబ్బం గడుపుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు పేర్కొన్నారు. బుధవారం మోమిన్ పేట మండలంలోని మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అన్ని వర్గాల ప్రజలందరికీ న్యాయం చేయాలని సంకల్పంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ కేతనం ఎగరవేసి జెడ్పీటీసీ ఎంపీటీ ఎంపీటీసీ స్థానాలు కైవసం చేసుకుని తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లు దక్కించుకోవాలని లక్ష్యంతో పనిచేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ ,బి ఆర్ ఎస్ పార్టీలు తెలంగాణ ప్రజలను ఇంకెంతకాలం మోసం చేస్తారని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యర్యలు 100శాతం కచ్చితంగా గెలిచి పదవులు పీఠాలను చేపెరని ఆయన జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చెందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పారిశుద్ధ్య నిర్వహణ పనులపై ఏసీఎల్ బి పర్యవేక్షణ..!





**జులై 30 అక్షర విజేత పరకాల/హసనపర్తి :** హన్మకొండ జిల్లా పరకాల పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంపై మంజూరు చేయబడిన ఇండ్ల నిర్మాణాల దశలను.. నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను కలిసి క్షేత్రస్థాయి పర్యవేక్షణ నిమిత్తం బుధవారం రోజున అడిషనల్ కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి పర్యవేక్షించడం జరిగిందని అని మున్సిపల్ చైర్మన్ ఓ ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులను కలిసి సహాలు సూచనలు చేశారు. పట్టణంలోని 4వ, 16వ వార్డులలో పర్యవేక్షిస్తూ పారిశుధ్య నిర్వహణపై రోజువారీ కార్య కలాపాలపై ఆయా కాలనీ ప్రజలతో చర్చించడం జరిగిందని ఆయన అన్నారు. అనంతరము కార్యాలయంలో సమావేశమై ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాబడిన లబ్ధిదారులకు ప్రభుత్వము అందించిన నిబంధనలపై అవగాహనపర్చి నిర్మాణాల వేగవంతము చేయుటకు ఉద్యోగ సిబ్బంది కృషి చేయాలని అన్నారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా ఫాగింగ్ (స్ప్రే లను క్రమం తప్పకుండా వారానికి ఒకరోజు చొప్పున ప్రతి కాలనీలో క్రమం తప్పకుండా నిరంతరంగా నిర్వహించాలని సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ తో పాటు ఆర్డిఓ కే. నారాయణ, మున్సిపల్ కమిషనర్ కే. సుష్మ, ఏ.ఈ రంజిత్. వార్డ్ఆఫీసర్ లు, సానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున్ నగర్‌లో రోడ్డుపై గుంతలు కార్పొరేటర్ నరసింహ యాదవ్ పరస్పర చర్య



**జులై 30 అక్షర విజేత హైదరాబాద్ బ్యూరో:** ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 1 లో వర్షకాలం నేపథ్యంలో రోడ్డుపై ఏర్పడిన గుంతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తక్షణమే స్పందించి జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ప్యాచ్ వర్క్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలం నాటికి ప్రజలకు ఎలాంటి ప్రయాణ అసౌకర్యం కలగకుండా ఉండేలా మరింత సమర్థవంతంగా రోడ్ల మరమ్మతులు చేపడతామని తెలిపారు. స్థానికులు కార్పొరేటర్ నరసింహ యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, బిఆర్ యాదగిరి, చందు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల పై అవగాహన





**నారాయణ పేట జిల్లా/ఊట్కూర్ జులై 30 అక్షర విజేత :** నారాయణ పేట జిల్లా వికలాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాంజెండర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా లోని ఊట్కూర్ మండలంలోని ప్రభుత్వ కళాశాలలో మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వాలంటీర్లు లక్ష్మీకాంత్, సంధ్య మాట్లాడుతూ ఈ డ్రగ్స్ అనేది మన దేశానికి పట్టిన రోగం అని, గంజాయి వాడటం వల్ల కలిగే నష్టాల గురించి, వాటిని తీసుకుంటే జీవితాలు నాశనం అవుతాయని డ్రగ్స్ కి దూరంగా ఉండాలని అన్నారు. యువత మీదే టార్గెట్ చేస్తున్నారని, యువత ఈ మాదక ద్రవ్యాలకు బానిస అవ్వకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, మంచిగా చదివి మంచి స్థాయిలో ఉండాలని, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.. ఈ కార్యక్రమంలో నష ముక్త్ భారత్ అభియాన్ వాలంటీర్లు సంధ్య మరియు లక్ష్మీకాంత్, స్టాఫ్, మరియు పిల్లలు పాల్గొన్నారు...

## ఘనంగా టీజీవీపీ 13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జులై 30 అక్షర విజేత నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ విద్యార్థి పరిషత్ నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విద్యార్థి పరిషత్ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థులతో జెండావిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొల్లిలి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ 2012 జులై 30న ఉద్యమాల అడ్డా ఉస్మానియా యూనివర్సిటీ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆంధ్ర పాలకుల మెడలు వంచి సీట్లు, నిధులు, నియామకాలు తెలంగాణ కోసం ఏర్పాటు చేయాలని ప్రత్యేకత తెలంగాణ అభివృద్ధి ధ్యేయంగా నాలుగు కోట్ల మంది ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని నాటినుండి నేటి వరకు విద్యార్థుల సమస్యలపై తిరుగులేని పోరాటం చేస్తుందన్నారు. టీజీవీపీ ద్వారా పోరాడిన ప్రతి విద్యార్థి సమస్య ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ జాప్యం, కాలేజీల్లో అవకతవకలు, నకిలీ కాలేజీలు, నిరుద్యోగ సమస్యలు ఇవన్నింటిపై గళం విప్పి, కార్యాచరణ చేపట్టిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమం లో బోధన్ డివిజన్ అధ్యక్షుడు నగేష్, జిల్లా కార్యదర్శి వినయ్, కార్యకర్తలు సుజిత్ , నిఖిల్, అఖిల్, ధర్మేందర్, మహేష్ , సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు.

## బాబురావు సేవలు మరువలేనివని

బోధన్ అయ్యప్ప సేవా సెక్రటరీ పోశెట్టి





**జులై 30 అక్షర విజేత నిజామాబాద్ ప్రతినిధి :** లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు సేవలు మరువలేనివని లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవా సెక్రటరీ పోశెట్టి అన్నారు.వారు సూచించిన సేవా మార్గంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ అయ్యప్ప సేవా పనిచేస్తుందని వారు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మానిక్ నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్ స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో లైన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు 69వ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగ పిల్లలకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా సెక్రెటరీ పోశెట్టి మాట్లాడుతూ ఘట్టమనేని బాబురావు లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ 320 డి డైరెక్టర్ గా పనిచేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. వారి అడుగుజాడల్లో వారు సూచించిన సేవా మార్గంలో తాము కూడా నడవడం జరుగుతుందని చెప్పారు.. ఘట్టమనేని బాబురావు 69వ పుట్టినరోజు సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు అన్న ప్రసాదం, దివ్యాంగ బాలలకు బట్టల పంపిణీ, ఎనర్జీ డ్రింక్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి, ఎస్ సిద్ధయ్య, అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.జ్యోతి, మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ పి రాజేశ్వర్,డిస్ట్రిక్ట్ చైర్మన్ సూరావత్తుని శ్రీనివాసరావు, ప్రోగ్రాం చైర్మన్ రమేష్, ప్రోగ్రాం కో చైర్మన్ సంతోష్ రెడ్డి, డైరెక్టర్ ఎన్ సాయి లయన్స్ క్లబ్ సభ్యులు శైలజ,అంతోని మేరీ, గంగామణి, మహాలక్ష్మి, నాగలక్ష్మి, అనూష తదితరులు పాల్గొన్నారు..

## మానవ అక్రమ రవాణాను నిలువరించేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి



**జులై 30 అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధి :** మానవ అక్రమ రవాణా నిలువరించేందుకు ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలని ఎస్పీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కోఆర్డినేటర్ రమేష్ తో కలిసి మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణాను అరికట్టడానికి నడుం బిగించాలని తెలిపారు. బాలల అక్రమ రవాణా పిల్లలపై లైంగిక అఘాయిత్యాలకు వ్యతిరేకంగా సాధన సంస్థ పనిచేయడం హర్షణీయం అన్నారు. పిల్లలు అక్రమ రవాణాకు గురికాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాధన ఎన్జీఓ ప్రతినిధులు నర్సింహులు, అంజయ్య, రోజా తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో





**జులై 30 అక్షర విజేత ఎర్రుపాలెం:** ఎర్రుపాలెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను బుధవారం ఎంపీడీవో బి సురేందర్ తమ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీ చేసి దస్త్రాలను పరిశీలించారు. గురుకుల బాలిక పాఠశాలలోని వసతులు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి,మెనూ ప్రకారం అన్ని సక్రమంగా అందుతున్నాయా లేదని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటశాలను,స్టోర్ రూమ్,మరుగుదొడ్లను సందర్శించి వంటలు వండే వద్ద పరిశుభ్రతను పాటించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ దావా జ్యోతి పాఠశాల ఆవరణలోని కొన్ని సమస్యలను ఎంపీడీవో దృష్టికి తెచ్చారు.పల్లె ప్రగతి పనుల్లో భాగంగా మొక్కలు నాటినందున గడ్డి విపరీతంగా పెరగటం మూలాన విష సర్పాలు ఆవాసాలను ఏర్పరచుకొని రోడ్డు మీదకు వస్తున్నందున విద్యార్థులు ప్రాణ భయంతో భయాందోళన గురవుతున్నారని వాటి నిర్మూలనకు చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్యదర్శి యల్లేశ్వరరావు సీనియర్ అసిస్టెంట్ భాగం వేణు, పాఠశాల ఉపాధ్యాయురాలు పరమేశ్వరి, పరిమళ,ధనలక్ష్మి, అరుణ,రూస్మీ, నాగ లీల సిబ్బంది పాల్గొన్నారు

# ఎలివేటెడ్ ఫ్లైఓవర్ పై నితిన్ గడ్కరీకి వినతి ః ఈటల రాజేందర్



**జులై 30 అక్షర విజేత హైదరాబాద్ బ్యూరో:** కేంద్ర రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని బుధవారం ఢిల్లీలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్.హెచ్-65 పై చింతకుంట సర్కిల్ నుండి ఆటోనగర్ చౌరస్తా వరకు ఎలివేటెడ్ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని చేపట్టాలని అభ్యర్థించారు. ఈ మార్గం మీద భారీ వాహనాల రాకపోకల వల్ల తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయని, రోజూ వాహనదారులు, స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని నితిన్ గట్కరి కి వివరించారు. ఈ ప్రతిపాదనపై మంత్రి సానుకూలంగా స్పందించి, అవసరమైన అధ్యయనం పూర్తయిన వెంటనే నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఈ అభివృద్ధి పథకం అమలయ్యే పక్షంలో మల్కాజిగిరి పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఇది ఒక పెద్ద ఊరటగా నిలుస్తుందన్నది స్థానిక ప్రజాభిప్రాయం.

# ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు విడుదలపట్ల హర్షం



**జులై 30 అక్షర విజేత ఏర్గట్ల:** రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ కి సంబంధించిన బకాయిలు ప్రభుత్వం విడుదల చేసినందుకు గాను పి ఆర్ టి యు ,టి ఎస్ ఏర్గట్ల మండల శాఖ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ హర్షం వ్యక్తం చేశారు దీని ప్రకారం, ఉద్యోగులకు ఉన్న వివిధ రకాల పెండింగ్ బిల్లులలో ముఖ్యంగా 2023, 2024,2025ఆర్థిక సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న జడ్పీ జిపిఎఫ్ పార్ట్ ఫైనల్స్ విడుదల చేయాలని ఆర్థిక శాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుండు లక్ష్మణ్, దామోదర్ రెడ్డి మరియు టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్ కంటెస్టెంటెడ్ క్యాండిడేట్ వంగా మహేందర్ రెడ్డి పలుసార్లు కలిసి చర్చించి ముందే తెలియజేసిన విధంగా ఈరోజు విడుదల అవ్వడం జరిగింది ఈ సందర్భంగా టీచర్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి , పి ఆర్ టి యురాష్ట్ర శాఖ మిగతా మిగిలి ఉన్న పెండింగ్ బకాయిలను త్వరితగతిన ప్రభుత్వంతో మాట్లాడి విడుదల చేయిస్తానని తెలిపారని టీచర్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి అలాగే రాష్ట్ర శాఖకు కిందిస్థాయిలో ఉన్న ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలను అనునిత్యం నిజామాబాద్ జిల్లా శాఖ పక్షాన తెలియజేస్తున్న మోహన్ రెడ్డి కిషన్ లకు పి ఆర్ టి యు. టి ఎస్ "ఉపాధ్యాయుల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత. వారు దేశ భవిష్యత్తు నిర్మాణకర్తలు. వారి సేవలకు తగ్గ గుర్తింపుగా ప్రభుత్వం ప్రతి చలనం కూడా చక్కదిద్దేందుకు కృషి చేస్తోందనీ పిఆర్టియు టీఎస్ ఏర్గట్ల మండల అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ తెలియజేశారు. [07:43 , 30/7/2025, 91 94406 77701: పి ఆర్ టి యు టీఎస్ ఏర్గట్ల మండల అధ్యక్షుడు కృష్ణ ప్రసాద్.

# రెండు బైకులు ఢీ..ఇద్దరికి

గాయాలుజి




**జులై 30 అక్షర విజేత పాపన్నపేట :** పాపన్నపేట మండల పరిధిలోని నార్సింగి శివారులో బుధవారం సాయంత్రం రెండు బైకులు ఎదురుఎదురుగా ఢీకొన్న సంఘటనలో ఇద్దరు యువకులకు గాయాలు కాగా, అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. పాపన్నపేట పోలీసులు, స్థానికులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మల్లంపేటకు చెందిన పుట్టి నాగరాజు నార్సింగిలో చేపలు అమ్ముకొని బైక్పై పావన్నపేట వస్తున్నాడు. పెద్దశంకరంపేట మండలం దానంపల్లికి చెందిన నర్ర సాయిబాబ మెదక్ నుండి స్వగ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో నార్సింగి శివారులో దారిదేవుని ఆలయ సమీపంలో రెండు బైక్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో మల్లంపేటకు చెందిన పుట్టి నాగరాజు తలకు గాయాలు కాగా అతని పరిస్థితి సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తుంది. సాయిబాబ కాలు విరిగినట్లు తెలిసింది. వీరిని 108 వాహనంలో మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యావు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## బాల్య స్నేహితుడు మరణించగా

# కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు



**జులై 30 అక్షర విజేత చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలో తమతో చిన్నప్పటినుండి పదవ తరగతి వరకు చదువుకున్న క్లాస్ మెంట్ కూన సాయిబాబా కు బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయి గుండె పోటుకు గురై ఇటీవల మృతి చెందడంతో క్లాస్ మెంట్స్ అంతా కలిసి సాయిబాబా కుటుంబానికి అండగా నిలిచేందుకు అందరూ ఒక్కటైనారు.సాయిబాబా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నపుడు చికిత్స కోసం కూడా అంతా కలిసి 1 లక్షా 8 వేల 5 వందల రూపాయలు అందించారు.దురదృష్టం కొద్ది చికిత్స పొందుతూ మృతి చెందడంతో సాయిబాబా కుటుంబాన్ని ఆదుకోవడం కోసం తమ తోటి స్నేహితుని కుమార్తె పేరున 26 వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేయాలని వారి కుటుంబానికి బుధవారం ఆ డబ్బును అందించారు.అనంతరం సాయిబాబా చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో బాల్య స్నేహితులు బూడిద సదాశివ,అందె చిన్నస్వామి,పులి శ్రీనివాస్,సుతారి శ్రీనివాస్,అంబటి మోహన్,గట్టు జనార్దన్,డి.బాబు,తోట హనుమండ్లు,తాటిపెల్లి శ్రీనివాస్,పోలోజు రాజు,బొంగోని శ్రీనివాస్,శ్రీరాముల ఉత్తమా చారి,ముత్తన్నగారి రాజిరెడ్డి, జెల్ల రాజు,అనగోని శ్రీనివాస్, ఎం.డి.నసీరుద్దీన్,చింతపూల రమేష్,చింతం మహేందర్, బుర్కి పరశు రాములు,అందె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సబ్ సెంటర్ ను తనిఖీ చేసిన సెంట్రల్ టీం



**జులై 30 అక్షర విజేత గరిడేపల్లి :** బుధవారం గరిడేపల్లి సబ్ సెంటర్ ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అధికారిని డాక్టర్ పర్వీన్ గారు తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా అన్ని జాతీయ కార్యక్రమాల రికార్డులను ,రిపోర్టులను పరిశీలించారు. జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్య క్రమాన్ని పరిశీలించారు. మాతా శిశు సంరక్షణ కార్యక్రమాల రికార్డులను పరిశీలించారు .మరియు ఫీల్డ్ లో గృహ సందర్శనాలు చేసి ఎన్ సి డి కార్యక్రమంలో భాగంగా అసంక్రమిత వ్యాధులైన బిపి ,షుగర్ మందులు వాడుతున్న వారిని కలిసి వారికి అందుతున్న సేవలను గురించి అడిగారు. టీ.బి మందులు వాడుతున్న వారిని కూడా కలిసి వారికి మందులు అందే విధానాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల గురించి తెలుసుకున్నారు. ప్రజలు ప్రస్తుత సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. నరేష్ , డిపి.ఓ ఉమా ,ఎన్సీడీ కోఆర్డినేటర్ సాంబశివరావు హెల్త్ సూపర్వైజర్ అంజయ్య గౌడ్ , ఏఎన్ఎం కవిత, బాలకృష్ణ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామదేవతలకు పూజలు



**జులై 30 అక్షర విజేత గణపురం:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శ్రావణమాసం బుధవారం పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ దేవతలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం నైవేద్యాలు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ఆలయ నిర్వాహకులు నాగపురి శ్రీనివాస్ గౌడ్,సభ్యులు రౌతు కిషోర్, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భాగ్యస్వామ్యంతోనే గ్రామీణ అభివృద్ధి చెందుతుంది




**జులై 30 అక్షర విజేత మోర్తాడ్ :** గ్రామ అభివృద్ధి కోసం పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రతి ఒక్క కార్యాలయంలో మహిళలు భాగస్వామ్యం కావాలని అప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని కేంద్ర ప్రభుత్వ పథకాల పర్యవేక్షక బృందం సభ్యులు సుధాకర్ రెడ్డి లోహిత్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని అమీర్ నగర్ డిసి తాండ గ్రామపంచాయతీల పరిధిలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన పథకాల అమలు తీరును పర్యవేక్షించారు. ఆయా గ్రామపంచాయతీలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం గ్రామంలో నిర్వహిస్తున్న పనులను తనిఖీ చేశారు. స్వయం సహాయక బృందాలలో సభ్యులుగా ఉన్న మహిళలు ప్రతి ఒక్క ప్రభుత్వ పథకాల అమలులో భాగస్వామ్యం కావాలని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులు, కల్పిస్తున్న ఉపాధి గురించి ఆరా తీశారు. జాతీయ గ్రామీణ జీవనోపాదుల కల్పన మిషన్ క్రింద స్వయం సహాయక సంఘాలకు వడ్డీ రాయితీ ఇవ్వడంతో పాటు రుణపరిమితిని కూడా పెంచడం జరిగిందని అధికారులు తెలపగా స్వయం సహాయక సంఘాలు నూతనంగా ఏర్పాటు చేసుకున్నప్పుడు రివాల్వింగ్ ఫండ్ రూపంలో మహిళా సంఘాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు అందజేస్తున్న సంగతిని చేశారు. ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న సిసి రోడ్లు డ్రైనేజీలు భవన నిర్మాణాలతో పాటు ప్లాంటేషన్ లను తనిఖీ చేశారు. జిల్లాలోని మారుమూల గ్రామం అయిన డిసి తండాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చక్కటి గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని చేశారని ప్రశంసించారు. తాము గతంలో చూసినప్పటికీ ప్రస్తుతానికి మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో కూడా చక్కటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని కేంద్ర ప్రభుత్వ పథకాలు చక్కగా అమలు అవుతున్నాయని అన్నారు. అమీర్ నగర్ డీసీ తాండ పరిధిలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అందిస్తున్న పథకాలలో పెన్షన్ పంపిణీ రేషన్ పంపిణీ గురించి ఆరా తీశారు. కేంద్ర బృందం సభ్యులకు స్థానికులు పలువినతులు సూచనలు చేశారు. ఉపాధి పని దినాలను పెంచాలనీ మహిళా సంఘాలకు వడ్డీ తగ్గించాలనీ ఉపాధి హామీ పథకం వ్యవసాయానికి అనుసంధానం చేయాలనీ పెండింగ్ బిల్లులను ఇప్పించాలనీ స్థానికులు కేంద్ర బృందం సభ్యులకు విన్నవించారు. ఉపాధి హామీ పని దినాలని పెంచే అంశంపై అధ్యయనం చేయడానికి కేంద్రం ఇదివరకే కమిటీ వేసిందని దానిపై అధ్యయనం జరుగుతుందని అన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకులు గతంలో 15% వరకు వడ్డీ విధించేవని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం చొరవతో 11 నుంచి 12 శాతం వరకు వడ్డీ విధిస్తున్నాయని అన్నారు. దీనిని మరింత తగ్గించేందుకు తగిన ప్రతిపాదనలు చేయాలని మహిళలు కోరగా కేంద్ర దృష్టికి తీసుకెళ్తామని అధికారులు పేర్కొన్నారు డీసి తాండ లో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన పంచాయతీ భవనానికి సంబంధించి బిల్లులు ఇంతవరకు రాలేదని స్థానిక మాజీ సర్పంచ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా కేంద్రం సకాలంలో నిధులు విడుదల చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అట్టినిధులను ఇతర పనులకు మళ్ళిస్తోందని పైగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన 40 శాతం వాట సకాలంలో విడుదల చేయడం లేదని అన్నారు. వీటిని భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసేందుకు ప్రత్యేక సాఫ్ట్వేర్ రూపొందించడం జరుగుతుందని ఇది తుది దశలో ఉందని తొందరలోనే అన్ని పెండింగ్ బిల్లులు ఈ సాఫ్ట్వేర్ ద్వారా క్లియర్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ నూతన సాఫ్ట్వేర్ వల్ల ఇకముందు కేంద్రం బిల్లులను నేరుగా చెల్లిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. అమీర్ నగర్ డిసి తాండ గ్రామాలలో ప్లాంటేషన్, సిసి రోడ్లు, పలు భవనాల నిర్మాణాలు డ్రైనేజీల నిర్మాణాలను అధికారులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ జిల్లా ఏపీడి ఓంపాల్ ఎమ్మార్వో ఎంపీడీవో ఈఈ రాజేశ్వర్ డిఈ రమేష్ ఎంపీఓ ఏపీఎం కుంట గంగాధర్ ఏపీఓ విద్యానంద్, వివిధ శాఖల మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది మహిళలు ప్రజలు పాల్గొన్నారుం

# మెదక్ జిల్లాలో 9964 నూతన రేషన్ కార్డులు జారీ

**34,730 మంది కుటుంబ సభ్యుల పేర్లు నమోదు**

**44,694 మందికి నూతన రేషన్ కార్డు ద్వారా లబ్ధి**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




**జులై 30 అక్షర విజేత పాపన్నపేట :** మెదక్ జిల్లాలో నూతనంగా 9964 రేషన్ కార్డులు జారీ చేసినట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. 34,730 మంది కుటుంబ సభ్యుల పేర్లు రేషన్ కార్డులో నమోదు చేసినట్లు అలాగే 44694 మందికి నూతన రేషన్ కార్డుల ద్వారా లబ్ధి చేకూరిందని వెల్లడించారు. పాపన్నపేట మండల పరిధిలోని చిత్రియాల గ్రామంలో బుధవారం నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాపన్నపేట మండలంలో మెదక్ నియోజకవర్గ శాసనసభ్యుల ద్వారా గతంలో రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.గ్రామాల వారీగా కార్డులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 రోజున ప్రజా పాలన గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు ఇతర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలు దరఖాస్తు చేసుకొని రేషన్ కార్డులు లేవని, దరఖాస్తు చేసుకుంటామని తెలపగా,ఒక ఫార్మాట్ వారికి అందించి వారు ఇచ్చిన దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హత ఆధారంగా రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పాపన్నపేట మండలంలో 479 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయగా కుటుంబ సభ్యుల పేర్ల నమోదు 2342 చేసుకున్నారని తెలిపారు.జిల్లావ్యాప్తంగా 9964 నూతన రేషన్ కార్డులు మంజూరు కాగా 34,730 కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగిందని, జిల్లావ్యాప్తంగా 44694 మందికి కొత్త రేషన్ కార్డుల ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమాదేవి, తహసీల్దార్ సతీశ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి ప్రశాంత్ రెడ్డి, పి ప్రభాకర్ రెడ్డి, గోవింద్ నాయక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాల ఎడ్యుకేషన్ హబ్ విద్యార్థినిలకు అవగాహన సదస్సు

**మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం**

**అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్,మాటలు నమ్మవద్దు**

**సైబర్ నేరాలపై తెలిసిన వారికి,బంధువులకు అవగాహన కల్పించాలి**

**గజ్వేల్ ఏసీపీ నర్సింలు.**



**జులై 30 అక్షర విజేత గజ్వేల్:** మహిళా డిగ్రీ కళాశాల ఎడ్యుకేషన్ హబ్ గజ్వేల్ విద్యార్థినిలకు మహిళల రక్షణ చట్టాల గురించి,ర్యాగింగ్,ఇవిటీజింగ్,పోక్సో,షీ టీమ్స్,యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి బుధవారం రోజు అవగాహన కల్పించిన గజ్వేల్ ఏసీపీ నర్సింలు.ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి చట్టాల గురించి తెలిసి ఉండాలని,బాలికల మహిళల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చట్టాలు చేయడం జరిగిందని తెలిపారు.మహిళలు, బాలికలు కష్టపడి చదివి ఎన్నో ఉన్నత స్థానాల్లో స్థిరపడుతున్నారని వారిని ఆదర్శంగా తీసుకుని చదవాలని సూచించారు.సమాజంలో మగవారితో పోటీపడి ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు.చక్కగా చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు.కష్టపడి చదవాల్సిన వయస్సులో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు.కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు.భారతదేశంలో నూతన చట్టాలు జూలై 1 నుండి అమలు చేయడం జరుగుతుందన్నారు ప్రతి ఒక్కరూ నూతన చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మరియు బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయని పేర్కొన్నారు.ఎలాంటి వేధింపులకైన గురయ్యే మహిళలు షీటీమ్ కు పిర్యాదు చేయదలచుకునే మహిళలు క్యూఆర్ కోడ్ అవకాశాన్ని వినియోగించుకోవాలని,మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతే కాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, 112,1098,షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343 మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435 హైదరాబాద్ ఉమెన్ సేఫ్టీ వింగ్ 9440700906, 040-27852246 ఫోన్ చేసినచో మరియు (ఫేస్ బుక్, సిద్దిపేట్ షీ టీం ,)(మెయిల్, సిద్దిపేట్ షీ టీంఏజిమెయిల్.కం), సమాచారం అందించాలని,సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఉమారాణి,అధ్యాపకులు,గజ్వేల్ షీటీమ్ బృందం మహేందర్ రెడ్డి,హెడ్ కానిస్టేబుల్,కానిస్టేబుల్ మహేష్,మహిళా కానిస్టేబుల్ శ్యామల,కానిస్టేబుల్ అనిల్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు

**చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**



**జులై 30 అక్షర విజేత నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. నగరపాలక సంస్థ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులు మౌనం వహిస్తున్నారు. కళ్ళేదుటే నిబంధనలకు పాతర వేస్తున్న వారిపై చర్యలు తీసుకోకుండా, వారిని నుంచి భారీగా ముడుపులు తీసుకుంటున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో అక్రమ నిర్మాణాలను నియంత్రించడం లేదన్న ఆరోపణలు మూట కట్టుకుంటున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు నెహ్రూ పార్క్ నుండి సారంగాపూర్ వరకు అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా చేపడుతున్నారు. ఒకటి రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని ఏకంగా ఐదంతస్తుల వరకు నిర్మాణాలు చేపట్టిన ఏ లాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఫిర్యాదులు అందితే మాత్రం అక్రమ బిల్డింగ్ నిర్మాణ స్థలానికి వెళ్లి తుతూ మంత్రంగా పనులను నిలిపివేయిస్తున్నారు. ఈ పనుల నిలిపివేత కొందరికి మాత్రమే వర్తిస్తుంది. మామూళ్లు ముట్ట చెప్పిన వారికి మాత్రం వర్తించదు. అక్రమ నిర్మాణాలకు సంబంధిత అధికారులతో పాటు స్థానిక నేతల అండదండలు ఉండడంతో అడ్డగోలుగా నిర్మాణాలు జరుగుతున్నాయి. మరికొందరు ఏకంగా రోడ్లను ఆక్రమించుకోవడమే కాకుండా, సెట్ బ్యాక్ లేకుండానే నిర్మాణాలు చేపడుతున్నారు.

## వృద్ధుల వితంతుల మహాసభను

# జయప్రదం చేయాలి.. తోటపల్లి



**జులై 30 అక్షర విజేత ఎర్రుపాలెం:** వృద్ధులు, వితంతుల వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 8న నిర్వహించ తలపెట్టిన మహాసభకు అధిక సంఖ్యలో తనని రావాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కూరపాటి ప్రభాకర్ మాదిగ పిలుపునిచ్చారు.ఎర్రుపాలెంమండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామంలో బుధవారం వృద్ధుల,వితంతుల, వికలాంగుల ముఖ్య కార్యకర్తల సమావేశం విహెచ్పి జిల్లా అధికార ప్రతినిధి మధిర ఎర్రుపాలెం మండలాల ఇన్చార్జి తోటపల్లి నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేశారు.అనంతరం తోటపల్లి మాట్లాడుతూ హక్కులు సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఆగస్టు 8న మదిరలో జరగబోయే వృద్ధుల, వితంతుల,వికలాంగులు మండలం నుంచి మహాసభకు అందరూ కలిసికట్టుగా తరలిరావాలని ఈ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలఇన్చార్జి కురపాటి ప్రభాకర్ మాదిగ, భద్రయ్య,భద్రం మాదిగ, వీహెచ్పీఎస్ కార్యకర్తలు నాగమణి,మరియమ్మ,బాజీ, సీతారాములు,డేవిడ్, ఎంఆర్పిఎస్ నాయకులు కోరపాటి సురేష్ మాదిగ, వీహెచ్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పెరటి తోటల పెంపకం పై

# అంగన్వాడీ టీచర్స్ కి అవగాహన



**జులై 30 అక్షర విజేత గరిడేపల్లి :** కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి శాస్త్రవేత్తలు బుధవారం గరిడేపల్లి మండల పరిధిలోని 74 అంగన్వాడి సెంటర్ టీచర్స్ కు పెరటి తోటల పెంపకం పై శిక్షణ మరియు అవగాహన సదస్సు కేవికే లో నిర్వహించము అని సీనియర్ సైంటిస్ట్ మరియు హెడ్ డి.నరేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అంగన్వాడీ టీచర్స్ కు గ్రామీణ ప్రాంతం లో ఉన్నా మహిళలు మరియు పిల్లలలో పోషక ఆహార సమస్యలు మరియు దానికి అవసరమైన అన్ని రకాల పోషక విలువలుగల పెరటి తోటల పెంపకం పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉద్యాన శాస్త్రవేత్త సీ.హెచ్.నరేష్, విచ్చేసిన సిబ్బందికి పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అవసరమైన పోషకాలతో సమృద్ధిగా ఉండే పెరటి తోటల పెంపకం ఎలా ప్లాన్ చేయాలో వివరించారు మరియు తగిన పంటలను ఎంచుకోవడం, చిన్న స్థలాలను సమర్థవంతంగా ఉపయోగించడం వంటి విషయాలు తెలిజేశారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త శ్రీమతి ఎన్.సుగంధి, మహిళలు మరియు చిన్న పిల్లలకు పోషక ఆహారం సమృద్ధిగా అందించేలా చర్యలు చేపట్టాలి తెలిపారు. అనంతరం 9 రకాలు కలిగిన కూరగాయల సీడ్ కిట్స్ ను విచేసిన అంగన్వాడీ టీచర్స్ కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజుర్నగర్ సీడీపీఓ వెంకట లక్ష్మి మరియు గరుడేపల్లి మండల ఇంచార్జ్ రేవతి, కేవీకే శాస్త్రవేత్తలు డా. పి. అక్షిత్ మరియు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## ఎస్ ఎస్ వి ఎం పాఠశాల

# ముందు ఏబీవీపీ విద్యార్థుల ధర్నా



**జులై 30 అక్షర విజేత మహదేవపూర్:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలోని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహాదేవపూర్ శాఖ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ వి ఎం పాఠశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి పేట సాయి పాల్గొని పాఠశాల కు చెందిన బస్ నీ నిర్లక్ష్యంగా నడిపి ఒక చిన్నారి మృతి కి కారణం ఐన బస్ డ్రైవర్ పై , పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాఠశాల అనుమతులపై విచారణ జరిపి సీజ్ చేయాలని, చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, జిల్లా రవాణా అధికారి జిల్లాలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల బస్సుల ఫిట్నెస్ పై డ్రైవర్ల అర్హతలపై విచారణ జరపాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో. ,వినయ్, సాయి కిరణ్, సాయిరాం, రాజు, వరుణ్, పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు

ప్రజాపాలనలో ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు.

లబ్ధిదారులకు రేషన్ కార్డుల మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే మల్ రెడ్డి.





**జూలై 30 అక్షర విజేత ఇబ్రహీంపట్నం :-** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందచేస్తాము ప్రజా పాలనలో ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఇబ్రహీంపట్నం శాస్త్ర గార్డెన్స్ లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండలం, మున్సిపాలిటీ, అదిబట్ల మున్సిపాలిటి పరిధిలోని లబ్ధిదారులకు రేషన్ కార్డుల మంజూరు పత్రాలు ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 18 నెలలలోనే అమలు చేస్తున్నామని మిగతా పథకాలను కూడా అమలు చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించి ప్రజలకు రేషన్ కార్డులు, ఇండ్లు ఇవ్వకుండా మోసం చేసిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమం అభివృద్ధి పేరుతో పేదలకు పథకాలు అందచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంఖాల కరుణాకర్, ఎంఆర్ఓ అధికారి సునీత, మునిసిపల్ కమిషనర్లు సత్యనారాయణ రెడ్డి, బాలకృష్ణ తో పాటు గ్రామాల కార్యదర్శులు, వార్డు అధికారులు, ఇందిరమ్మ కమిటి సభ్యులు, కాంగ్రేస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీనివాస క్రషర్ మిల్లును మూసివేయాలంటూ రాస్తారోకో

భారీ శబ్దాలు దుర్వాసనతో ఊపిరాడక ప్రజలు ఇబ్బందులు

100 ఫీట్ల లోతు డిలీట్ చేయడం పెద్దపెద్ద శబ్దాలు పట్టించుకోని మైనింగ్ అధికారులు





**జూలై 30 అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామ శివారులో ఉన్న శ్రీనివాస క్రషర్ మిల్లుతో గ్రామస్తులు నానా ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. రాత్రి సమయంలో క్రషర్ మిల్లులో జరిగే భారీ బ్లాస్టింగ్, శబ్దాలు, దుర్వాసనతో ప్రజలు ఊపిరాడక తీవ్రంగా బాధపడుతున్నారు. శ్వాస కోస వ్యాధులతో వృద్ధులు, చిన్నారులు అనారోగ్యానికి గురవుతున్నారు. శనివారం రాత్రి భారీ బ్లాస్టింగ్ కారణంగా గ్రామ సర్పంచి కీతా రామారావు తండ్రి తీవ్ర అస్వస్థతకు గురై హుటాహుటిన హుజూర్నగర్ ఆసుపత్రికి తరలించాల్సి వచ్చింది. వారి బ్లాస్టింగ్లతో ప్రజలు అర్ధరాత్రి భయంతో నిద్రలేచి బయటకు పరుగులు పెట్టిన పరిస్థితి నెలకొంది. కంకర మిల్లులో అనుమతులు లేకుండా నాసిరకం బూస్టర్లను వాడుతూ 100 ఫీట్ల లోతులో పెద్ద సైజు హోలు వేయడం వల్ల పెద్ద పెద్ద శబ్దాలు, విష వాయువులు విడుదలై చుట్టుపక్కల పంట పొలాల్లో బోర్లు కూలిపోవడం, రైతులకు నష్టం వాటిల్లడం, పంట దిగుబడి తగ్గిపోవడం లాంటి సమస్యలుఎదురవుతున్నాయి. లక్షల్లో పెట్టుబడి పెట్టి కట్టిన ఇంటి నిర్మాణాలు పగలడం, మానవ మనుగడకే ప్రమాదంగా మారిందన్నారు. బుధవారం మండలంలోని కీతావారిగూడెంలో అఖిలపక్ష నాయకులు గ్రామస్తులు, రైతులు భారీగా రోడ్డు మీదకు వచ్చి నేషనల్ హైవే 167 పై రాస్తారోకో నిర్వహించారు, కొద్దిసేపు మిర్యాలగూడ-కోదాడ రహదారిపై భారీ ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అధికారులు, మైనింగ్ శాఖ ప్రజల ప్రాణాలను కాకుండా మామూలు వసూళ్లకే ప్రాధాన్యత ఇస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కంకర మిల్లుల భారీ శబ్దాలతో విష వాయువులతో చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు అనారోగ్యానికి గురైన, మృతి చెందిన క్రషర్ యాజమాన్యం బాధ్యత వహించాలని, కంకర మిల్లు పరిసర ప్రాంతాల్లోని రైతులకు పంట దిగుబడి రాకపోయినా రైతులకు నష్టపరిహారం చెల్లించాలని గ్రామస్తులు తెలిపారు. ప్రజలు తిరగబడక ముందే ఇక్కడ నుండి శ్రీనివాస క్రషర్ మిల్లును తొలగించాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్వో బండ కవితకు వినతి పత్రం అందజేశారు కార్యక్రమంలో టిఆర్ఎస్ సిపిఎం సిపిఐ ఎంఎల్ నాయకులు కీతా రామారావు, సుందరి వీరరాఘవయ్య, మామిడి వెంకటేశ్వర్లు తుమ్మల సైదయ్య కీతా నాగరాజు తెలపాటి నరేష్ వంశీ ముత్తినేని సంజయ్ బాబు సుంకరి మోహన్రావు బక్కయ్య వెంకటేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలనలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

మాజీ కౌన్సిలర్ మల్లేపల్లి నవీన్ కుమార్, వార్డ్ ఇంచార్జ్ వి నిర్మల



**జూలై 30 అక్షర విజేత వికారాబాద్ :** ప్రతినిధి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేయనున్నదని 32 వ వార్డు అధికారిణి వి. నిర్మల అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టాలని వారు సూచించారు. ఏ లబ్ధిదారుడైన ప్రభుత్వ నియమాలను ఉల్లంఘించిన వారికి బిల్లులు రావని వారు హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు అబ్దుల్ రహీం ప్రభాకర్ రాజశేఖర్ లావణ్య అనురాధ ఉన్నారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల శివరాం నగర్ కాలనీకి చెందిన 32 వ వార్డు ఇంచార్జ్ వి నిర్మల, మాజీ కౌన్సిలర్ వార్డ్ చైర్మన్ మల్లేపల్లి నవీన్ కుమార్ మీడియాతో మాట్లాడారు. 32 వ వార్డుకు 20 ఇండ్లు మంజూరు కాగా, 8 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్లు వచ్చినవని తెలిపారు. ఇద్దరు లబ్ధిదారులు సుల్తానా బేగం, నేహా ఫాతిమా ముగ్గు వేసుకున్నారని చెప్పారు. ముగ్గు వేసుకున్న లబ్ధిదారులు సుల్తానా బేగం బేస్మెంట్ నిర్మాణం కూడా పూర్తి చేశారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మొత్తం సబ్సిడీ రూపంలో వారి బ్యాంకు అకౌంట్లో జమ అవుతాయని స్పష్టం చేశారు. లబ్ధిదారులకు నాలుగు విడతలలో బిల్లులు వస్తాయని తెలిపారు. బేస్మెట్ నిర్మాణం పూర్తయిన తర్వాత లక్ష, లెంటల్ లెవెల్ గోడలు నిర్మాణం పూర్తయిన తర్వాత లక్ష, స్లాబ్ నిర్మాణం పూర్తయిన తర్వాత రెండు లక్షలు, మొత్తం ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మిగిలిన ఒక లక్ష రూపాయలు లబ్ధిదారుని బ్యాంక్ అకౌంట్లో జమ అవుతాయని వారు వివరించారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు హితవు పలికారు.


# మెడికల్ కళాశాల పనులను పరిశీలించిన

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జెడ్ చోగ్థు









**జూలై 30 అక్షర విజేత తాండూర్ :** వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం లో కొడంగల్ కు సంబంధించి కొడంగల్ ప్రభుత్వ వైద్య కళాశాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జెడ్ చోగ్థు అన్నారు. బుధవారం తాండూర్ లో కొడంగల్ ప్రభుత్వ వైద్య కళాశాల పనులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల కు సంబంధించిన మ్యాపు ను పరిశీలించి, అన్ని రూము లకు సీరియల్ నెంబర్లు వేయాలని, సిసి రోడ్డు, క్యాంపౌండ్ వాల్, సి సి టి వి లు ఏర్పాటు, సెక్యూరిటీ రూమ్ ఏర్పాటు, వాటర్, లైట్స్, అన్ని మౌలిక సౌకర్యాలతో ఒక వారము వరకు పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ప్రతి రూమును, ప్రతి వార్డు ను తిరిగి అక్కడి సిబ్బంది తో మాట్లాడారు. రిజిస్టర్ లను పరిశీలించారు. ఆసుపత్రి కి వచ్చే రోగులకు వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని, అన్నారు. ఐ సి యు, డయాగ్నోస్టిక్ సెంటర్, బ్లడ్ బ్యాంకు, ఎమర్జెన్సీ వార్డ్, జనరల్ వార్డ్,ఐ సి టి సి ల్యాబ్, గర్భిణీ లకు చికిత్స అందించే సెంటర్ ను, గొంతు, చెవి, ముక్కు సంబంధించి ఓ పి లను, ఆప్తమాలజీ. ఆర్థోపెడిక్, బ్లడ్ బ్యాంక్, డెంటల్, ఐ సి. యు, ఆసుపత్రి లో అన్ని విభాగాలను పరిశీలించారు. ఆయా విభాగాలలో పని చేస్తున్న సిబ్బంది తో ఎంత కాలం నుండి పని చేస్తున్నారు, మీకు ఇంకా ఏవైనా పరికరాలు అవసమున్నాయా అని పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్స్ సమయ పాలన పాటించాలని ఆదేశించారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది హాస్పిటల్ ని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఓపి ని తనిఖీ చేశారు. మందుల రూమును పరిశీలించి అవసరమైన మందులను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. తదనంతరం మాత, శిశు ఆరోగ్య కేంద్రం ను పరిశీలించారు. వివిధ విభాగా ల కు సంబందించిన గదులను పరిశీలించారు. రోజుకు ఎంత మంది గర్భిణీ స్త్రీ లు వస్తున్నారు, రికార్డ్స్ రాస్తున్నారా, సరిపోను మందులు అందుబాటులో ఉన్నాయా, పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి లో పరిశుభ్రత పాటించాలని, అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి, కొడంగల్ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, జి జి ఎచ్ మాలతీ, సూపరింటెండెంట్ సునీత తహసీల్దార్ తార సింగ్, ఆర్ ఎం ఓ ఆనంద్ గోపాల్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహ రెడ్డి,మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ బి. రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ, కాంట్రాక్టర్ చంద్ర శేఖర్ ఇ ఇ ఉమేష్,సంబంధిత అధికారులు, డాక్టర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పీఆర్సీ ని అమలు చేయాలి

పెన్షనర్ ల బకాయిలు విడుదల చేయాలి.యూటీఎఫ్ రాష్ట్ర అద్యక్షులు చావ రవి

ప్రధానోపాధ్యాయురాలు ఆర్.పద్మావతి.



**జూలై 30 అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం నారాయణపురం ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు. రామడుగు పద్మావతి ఉద్యోగ విరమణ అభినందన సభ హింది బోధకులు సాయిబాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వీడ్కోలు సభకు ముఖ్య అతిథిగా హాజరైన చావ రవి మాట్లాడుతూ,పద్మావతి 39 సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేశారని. పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల ఉన్నతికి కృషి చేశారని,నూతన ఉపాధ్యాయులు పద్మావతిని ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం ప్రమాదంలో ఉందని,ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని, ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో విశ్వాసం కలిగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఊరి బడిని కాపాడుకోవాల్సిన అవసరం సమాజానికి ఉందన్నారు.ప్రాథమిక ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలని,తరగతి కొక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు.ఉద్యోగ,ఉపాధ్యాయుల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని,సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాలు నిర్వహించాల్సి వచ్చిందని,ఈ ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. లేకుంటే పోరాటాలకు ఉపాధ్యాయ,ఉద్యోగులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ప్రతినెల రూ 700 కోట్ల బకాయిలు విడుదల చేయాలని.నిర్ణయించామని చెప్పారు. కానీ గత నెల రూ. 183 కోట్లు మాత్రమే విడుదల చేశారుఅని. అన్నారు. నిర్ణయించిన ప్రకారం బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గురుకులాల పని వేళలు శాస్త్రీయంగా సవరించాలని. మోడల్ స్కూల్,గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని, కేజీ బీవీ,యూఆర్ఎస్,సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలని,డీఈఓ,డిప్యూటీ ఈఓ,ఎంఈఓ,డైట్ లెక్చరర్ ఖాళీలను భర్తీ చేయాలని,గిరిజన సంక్షేమ శాఖలో పండిట్,పీఈటీ పోస్టులు అప్ గ్రేడ్ చేయాలని, నూతన పోస్టులు మంజూరు చేయాలని కోరారు. అన్ని యాజమాన్యాల ఉపాధ్యాయులకు బదిలీలు,పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని,సీపీఎస్ రద్దు చేయాలని,2003 డీఎస్సీ టీచర్లకు పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. బోధన పై శ్రద్ధ,పాఠశాలలు పట్ల అంకిత భావం యూటీఎఫ్ సంఘం చలువే నని పదవీవిరమణ పొందిన,ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి అన్నారు. విద్యార్థులు పట్ల చనువుగా ఉండే ఉపాధ్యాయులు పై వారికి అపారమైన గౌరవమర్యాదలు,ఆదరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట,దమ్మపేట,చుంచు పల్లి ఎంఈఓ లు పి. ప్రసాదరావు,కే.లక్ష్మి, పి.కృష్ణయ్య,జెడ్పీ హెచ్ ఎస్ అశ్వారావుపేట,అచ్యుతాపురం,గుమ్మడి వల్లి ప్రధానోపాధ్యాయులు పిహరిత,ఎన్.కొండలరావు,షాహీ నా బేగం,తాళ్ళపాటి వీరేశ్వరరావు,యూటీఎఫ్ బాధ్యులు నాయకులు కళ్యాణం నాగేశ్వరరావు,రావెళ్ళ రమేష్,ముడివి క్రిష్ణా రావు,మడకం వెంకటేశ్వరావు,కాపుల హరినాథ్ బాబు. తదితరులు పాల్గొన్నారు,

# కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా



**జూలై 30 అక్షర విజేత మల్యాల కొండగట్టు :** స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం ఎమ్మెల్యే సత్యం ఆదేశాలతో చేపట్టిన పల్లెపల్లె కు కాంగ్రెస్ జెండా కార్యక్రమంలో భాగంగా బుధవారం మల్యాల మండలం గుడిపేట గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకులు పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి, దారం ఆదిరెడ్డి,బతిని శ్రీనివాస్ గౌడ్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శనిగారపు తిరుపతి,గొట్టే హనుమండ్లు,ఇట్టిరెడ్డి అంజిరెడ్డి,అంజిరెడ్డి,సంత ప్రకాష్ రెడ్డి,గడి అనిల్,నాగులపేట సంజీవ్,కొరిపు వెంకటేష్,కోటపల్లి బాబు,మరాటి కమలాకర్,సల్మాన్, మోహన్,అంజి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జీవన ఉపాధి కోల్పోయిన గిరిజన పాడి గేదె రైతు!!



**జూలై 30 అక్షర విజేత శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని భీమ్లా తాండ పంచాయతీ పరిధిలోని తౌరియా తండాలో జరుపుల భీమాకు చెందిన పాడి గేదె అనారోగ్యంతో మృతి చెందింది. గిరిజన రైతు పాడి గేద పాలతో జీవనం సాగిస్తాడు. సుమారు పాడి గేదె విలువ1,20,000 ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ సకాలంలో వైద్యం అందక గేద మరణించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తనకు సహాయం, ఉపాధి కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఘట్టమనేని బాబురావు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు అల్పాహార పంపిణీ



**జూలై 30 అక్షర విజేత గజ్వేల్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మైత్రి అధ్యక్షులు లయన్ ఎం రమణారావు ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 350 మంది విద్యార్థులకు లయన్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320 గవర్నర్ లయన్ అమర్నాథ్ రావు చేతుల మీదుగా అన్నబందు బిరుదాంకితులు ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదినం సందర్భంగా బుధవారం రోజు ఉదయం బ్రేక్ ఫాస్ట్ ను విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపుగా 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు . ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వెంకటేశం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ ప్రధానోపాధ్యాయురాలు సరిత మండల పిఆర్ టీ యు అధ్యక్షులు శ్రీనివాసరావు భూజాత రమేష్ గణేష్ పిఈటి స్వామి లయన్ యాదిరెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ మాట్లాడుతూ లైన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘట్టమనేని బాబా రావు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి సేవలు మరెన్నో చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో 100 సంవత్సరాలు జీవించాలని అన్నారు.

# ఆగస్టు 7న గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా జనరల్ బాడీ సమావేశం

సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు మరియు గ్రామీణ వైద్యుల పై టీజీఎంసి దాడులపై సదస్సు.

పిట్టల నాగేశ్వరరావు జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఏవి చారి మరియు జిల్లా కమిటీ





**జూలై 30 అక్షర విజేత ఖమ్మం:** ఆగస్టు 7 గురువారం ఉదయం 10:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఖమ్మం రూరల్ మండలం మారెమ్మ గుడి వద్ద గల దుష్యంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరావు అధ్యక్షతన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జనరల్ బాడీ సమావేశం జరుగును. గ్రామీణ వైద్యులపై టిజి ఎంసి దాడులను ఖండిస్తూ తీర్మాణం చేసి, గ్రామీణ వైద్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం 429 428 మరియు 1273 జీవోలను పునరుద్ధరించి గ్రామీణ వైద్యులకు పారామెడికల్ శిక్షణ పూర్తిగా ఇప్పించి,చట్టబద్ధత కల్పించాలని రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల ముందుగానే నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరనున్నాము. జిల్లాలో ఉన్న అన్నిమండల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, మండల బాధ్యులు హాజరై సభను విజయవంతం చేయాలని కోరుతున్నాం. ఈ సందర్భంగా భోజన విరామం అనంతరం మండల అధ్యక్షులకు ముఖ్యులకు సన్మాన కార్యక్రమం ఉంటుంది. జిల్లా హాస్పిటల్స్ మరియు మార్కెటింగ్ మేనేజర్స్ కు ఆహ్వానం కలదు. షేక్ మూషా మంగళ గూడెం కళాబృందంతే సాంస్కృత కార్యక్రమాలు కలవు. వందన సమర్పణ జిల్లా ఉపాధ్యక్షులు మణి కుమార్, ఎన్ సుదర్శన్,వెంకటరామయ్య. ఈ సభకు గ్రామీణ వైద్యులు ఉదయం 9 గంటలకు వచ్చి తమ పేర్లు నమోదు చేయించుకొని సభను విజయవంతం చేయాలని పేరుపేరునా మనసారా కోరుకుంటూ మీ పిట్టల నాగేశ్వరరావు.

# వికలాంగుల చేయూత పింఛన్లు పెంచకుంటే పోరాటం తప్పదు

ఆగస్టు 3న గజ్వెల్ సన్నాక సదస్సు ను జయప్రదం చేయండి. ఎమ్మార్పీఎస్ సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షులు బుడిగెమహేష్ మాదిగ

ఎమ్మార్పీఎస్ గజ్వెల్ నియోజకవర్గం ఇంచార్జి ఉబ్బని ఆంజనేయులు



**జూలై 30 అక్షర విజేత గజ్వెల్:** పద్మశ్రీ మందకృష్ణ పిలుపుమేరకు సిద్ధిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో ఎంఆర్ పిఎస్ అధ్యక్షులు మొండి రమేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన దివ్యాగుల మరియు ఆసరా పెన్షన్ దారుల హక్కులకై ఆగస్టు 3న గజ్వెల్ లో జరిగే సన్నాక సదస్సు ను జయప్రదం చేయాలనీ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగ మహేష్ ఎమ్మార్పీఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి ఉబ్బని ఆంజనేయులు పిలుపు నిచ్చారు. అధ్యక్షులు రమేష్ మాదిగ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలు అయినా కూడ చేయూత పించెన్ 2016ను 4016 వికలాంగుల పించెన్ 4016ను 6016 కు పెంచుతామని హామీ ఇచ్చి అమలుచేయకపోవడం బాధాకరం అని తెలిపారు. ఈ సమావేశంలో జగదేవపూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పోసానిపల్లి రాజు మాదిగ వికలాంగుల గ్రామ అధ్యక్షులు నర్సింలు, ఐలయ్య, కర్ణాకర్ రెడ్డి, రాజు,టీజీడీజేఏసీ నాయకులు బాబు మరియు మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# కుర్తివాడ జెడ్పీ పాఠశాలకు పోడియం బహుకరణ





**జూలై 30 అక్షర విజేత పాపన్నపేట :** పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2008- 09 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు బుధవారం ఆ పాఠశాలకు పోడియం ను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు పూర్వ విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ చేయూత నందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బందితోపాటు పూర్వ విద్యార్థులు నవీన్ రెడ్డి, క్రిష్ణ, బాలయ్య, సతీష్ తో పాటు సిఆర్పి దేవయ్య తదితరులు ఉన్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు: ఎస్సై మోహన్ రెడ్డి

అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక టాక్టర్ల పట్టివేత



**జూలై 30 అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని మంజీరా పరివాహక ప్రాంతం నుండి అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై మోహన్ రెడ్డి తెలిపారు. రెండు ఇసుక ట్రాక్టర్ల పై కేసు నమోదు చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటానన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరిట అక్రమ ఇసుక రవాణా చేయవద్దని హెచ్చరించారు. ఇకపై ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తే ట్రాక్టర్ను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# వీధి కుక్కల సమస్యను పరిష్కరించాలని సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు



**జూలై 30 అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం కొనసాగుతూనే ఉంది. ఈ సమస్యను పరిష్కరించాలని బిచ్కుంద గ్రామస్తులు బుధవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుక్కల బెడద ఎక్కువయిందని గుంపులు గుంపుల తిరుగుతూ దాడులు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు పంపాలంటే వీటి ద్వారా ఏ ప్రమాదం తల పెడతాయోనని భయమేస్తుందన్నారు. ఎలాంటి దాడులు జరగకముందే దీనిపై ప్రత్యేక దృష్టి సాధించి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో ఆరోగ్య పరీక్షా శిబిరం



**జులై 30 అక్షర విజేత ఇల్లంతకుంట:** మండల కేంద్రంలోప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం ( ఆర్ బి ఎస్ కే ) లో భాగంగా ఆరోగ్య పరీక్షా శిబిరం నిర్వహించబడింది. ఈ సందర్భంగా డా. గౌస్ బాషా, డా. ప్రమోద పాల్గొని విద్యార్థులు, అధ్యాపకుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ఈ శిబిరంలో మొత్తం 158 మంది విద్యార్థులు వైద్య పరీక్షలు చేయించుకోగా, వారికి రక్తపోటు, బరువు, హిమోగ్లోబిన్, కంటి చూపు తదితర ప్రాథమిక ఆరోగ్య సమాచారం అందించారు. ఆరోగ్య సమస్యలను గుర్తించి సమయానుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచించారు. విద్యార్థులకు ఆహారపు అలవాట్లు, వ్యాయామ ప్రాముఖ్యత, రోజువారి జీవనశైలిలో అనుసరించాల్సిన నియమాలు వంటి విషయాలపై అవగాహన కలిగించారు. పరీక్షల అనంతరం వారు వ్యక్తిగతంగా పలు ఆరోగ్య సూచనలూ అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజం, అధ్యాపకులు నయీమోద్దిన్, సతీష్ రెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మణ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి భజన మండలి కళా బృందాల కళాకారులకు వండర్ వరల్డ్ సర్టిఫికెట్ లను పంపిణీ



**జులై 30 అక్షర విజేత ఇల్లంతకుంట:** మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం ఉదయం శ్రావణ మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు అలాగే కళాబృందాలకు సర్టిఫికెట్ లను పంపిణీ చేసి వారికి శాలువాలు కప్పే సన్మానించి వారినీ అభినందించారు. ఈసందర్భంగా మండల జానపద కళా మండల అధ్యక్షుడు కామల్ల ఎల్లేష్ తో పాటు,యాదగిరి,సింగిరెడ్డి రమణ రెడ్డి లు మాట్లాడుతూ ఈనెల 23న కరీంనగర్ లోనీ కళాభారతి లో జరిగిన కళా బృందాల ఆధ్యాత్మిక భజన మహోత్సవం లో రికార్డ్ సాధించిన మండలములోని జంగంరెడ్డిపల్లె గ్రామానికి చెందిన రామలింగేశ్వర స్వామి భజన మండలి సభ్యులు 18మందికి బుధవారంఇల్లంతకుంట మండల కేంద్రంలోనీ అయ్యప్ప స్వామి ఆలయంలో భజన మండలి సభ్యుల కు సర్టిఫికెట్ లను అందజేయడం జరిగింది అని మీరు ఇంకా ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేసి అందరిని ఆకట్టుకునే విధంగా చూడాలనీ వారు మాట్లాడుతూ అన్నారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు ఈదుల రవీందర్ రెడ్డి, సభ్యులు చక్రధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. [07:24, 30/7/2025] 91 96526 41686:

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

**జులై 30 అక్షర విజేత ఇల్లంతకుంట:** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా తూముకుంట మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ రాజయ్య, కోశాధికారిగా సార మల్లేశం, అసోసియేట్ అధ్యక్షునిగా ఏ తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షునిగా సామజలపతి రెడ్డి, మహిళా ఉపాధ్యాక్షురాలుగా సాదుల అరుణ, జాయింట్ సెక్రటరీగా పందుగ వెంకటి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా యామ మైసయ్య, పబ్లిసిటీ సెక్రటరీగా షాబుద్దీన్, జిల్లా కౌన్సిల్ మెంబర్లుగా కే మోహన్ రెడ్డి, సిహెచ్ బాల నాగయ్య,లను ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ మేరకు బుధవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో జిల్లా పెన్షనర్ల సంఘం ఎన్నికల బాధ్యులు ఎన్నికలు నిర్వహించారు. మండల పెన్షనర్స్ సభ్యులు మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా పెన్షనర్ల సంఘం సభ్యులు టీవీ లక్ష్మణరావు ఎన్నికల అధికారిగా, పరిశీలకులుగా వి రాజిరెడ్డి, జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఎం బలరాం, ప్రధాన కార్యదర్శి సిహెచ్ సుధాకర్, మండల పెన్షనర్ల సంఘం మాజీ అధ్యక్షులు కట్ట నరసింహారెడ్డి, సభ్యులు ఎస్ హరికుమార్ రావు, ఎస్ వెంకటరెడ్డి, ఐరెడ్డి ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ౹07:24, 30/7/2025౹ 91 96526 41686:

## ఉసిరిక పల్లికి నేడు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి రాక!

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా రమణ గౌడ్.!!



**జులై 30 అక్షర విజేత శివంపేట:** శివంపేట మండల కేంద్రంలోని ఉసిరిక పల్లిలో నూతనంగా నిర్మిస్తున్న అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి నర్సాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఉసిరిక పల్లికి విచ్చేయుచున్నారని. అనంతరం సీతారాం తండాలో గిరిజన సోదరుల తీజ్ పండుగ కార్యక్రమంలో పాల్గొంటారని శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా రమణా గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా రాజారమణా గౌడ్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు.

## ఉసిరిక పల్లికి నేడు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి రాక!

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా రమణ గౌడ్.!!

**జులై 30 అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని ఉసిరిక పల్లిలో నూతనంగా నిర్మిస్తున్న అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి నర్సాపూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఉసిరిక పల్లికి విచ్చేయుచున్నారని. అనంతరం సీతారాం తండాలో గిరిజన సోదరుల తీజ్ పండుగ కార్యక్రమంలో పాల్గొంటారని శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా రమణా గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా రాజారమణా గౌడ్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు.



## ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహకాలు



**జులై 30 అక్షర విజేత మామడ:** మండలం లోని దిమ్మదుర్తి రైతువేదిక లో వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ మరియు ఉపాధి హామీ శాఖల సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మల్ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి శ్రీమతి సాదుల మౌనిక మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం ఉద్యాన శాఖ మరియు ఉపాధి హామీ శాఖల ద్వారా ప్రోత్సహకాలు అందిస్తోందని తెలిపారు. మొక్కలకు రాయితీతో పాటు, నాలుగేళ్లకు రూ. 4200 చొప్పున ఏటా అంతర పంటలకు, యాజమాన్య పంటల ఖర్చులకు ప్రభుత్వం అందిస్తుంది. డ్రిప్ ఇరిగేషన్‌కు ఎస్సీ, ఎస్టీలకు 100%, బీసీలకు 90% రాయితీలు అందిస్తోందని, ఉపాధి హామీ శాఖ ద్వారా జాబ్ కార్డు ఉన్న రైతులకు గుంతలు తీసుకోవడానికి మరియు మొక్కలు నాటి సంరక్షించుకోవడానికి చిన్న సన్నకారు రైతులకు సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. వ్యవసాయ మరియు ఉపాధి హామీ శాఖల సమన్వయంతో ఉద్యాన శాఖ ఆసక్తిగల కొత్త రైతులను ఎంపిక చేస్తున్నామని తెలిపారు.ఆసక్తిగల రైతులు ఎకరాకు 50 మొక్కలకు రూ. 1000 చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మామడ ఎంపిడిఓ గారు, ,టెక్నికల్ అసిస్టెంట్ ,వ్యవసాయ విస్తీర్ణ అధికారి శివ , ప్రీ యూనిక్ కంపెనీ ప్రతినిధి శశాంక్ మరియు రైతులు పాల్గొన్నారు. ఆసక్తి ఉన్న రైతులు ఏఈఓ ని కానీ ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధి ని గాని సంప్రదించాలని కోరారు.

# కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

### బిఆర్ఎస్.పార్టీ.మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు





**జులై 30 అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు.అశ్వారావుపేట శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ లో జరిగిన కలకోటి వెంకటేశ్వరరావు కుమార్తె నిశ్చయతాంబూలాల వేడుకలో పాల్గొని.ఒకటి కాబోతున్న నవ దంపతులను. ఆశీర్వదించిశుభాకాంక్షలు తెలియజేశారు.నారాయణపురం. గ్రామంలో ఆర్.పద్మావతి.ఉద్యోగ విరమణ అభినందన సభలో పాల్గొన్నారు.అనంతరం మిండ చిన్నదుర్గారావు మరియు ఆకుల నాగమణి ఇటీవలే పరమపదించడంతో ఇరువురి చిత్రపటాలకు నివాళులర్పించి. కుటుంబసభ్యులను పరామర్శించారు.నందిపాడు వెళ్తుండగా గుమ్మడివల్లిలో స్థానిక నాయకులు మరియు రైతులు కనిపించడంతో వారందరితో ఆత్మీయంగా మాట్లాడారు,పెద్దవాగు సంభాషణ రైతులు తేవడంతో. ఆయన మాట్లాడుతూ. పెద్దవాగు ప్రాజెక్ట్ తెగి ఏడాది అవుతున్నా ఈ చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి కదలిక లేదని.తెగిన మరుసటి రోజు అధికారంలో ఉన్న స్థానిక నాయకులు.మంత్రులు వచ్చి హడావిడి చేసి ఏడాదిలోపు పనులు పూర్తి చేసి అప్పజెప్తామని. మాయ మాటలుచెప్పి. మాయమయిపోయారని.ఇప్పుడేమో రైతుల బాధలను గాలికి ఒదిలేసి బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా.ఉన్న సమయంలో తెచ్చిన కెసిఆర్ ఇచ్చిన నిధులతో చేపట్టిన పనులను వారి ఖాతాల్లో వేసుకొని ప్రారంభోత్సవాలు చేస్తూ బిజీగా స్థానిక నాయకులు ఉన్నారని.సరిగ్గా ఇదే నెల పెద్ద వాగు తెగిందని.ఏడాది అయినా దిక్కు మొక్కు లేకుండా పోయిందని.త్వరలో బి ఆర్ ఎస్ పార్టీ పోరాటానికి సిద్ధమవుతుందని.అన్నారు. నందిపాడుగ్రామంలో మాజీ సర్పంచ్ ఊకె వీరస్వామి. ఇటీవలే పరమపదించడంతో వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.కుడుములపాడుగ్రామంలో కడియాల రాము.నాన్న వీరయ్య ఇటీవలే పరమపదించడంతో వారి చిత్రపటానికి నివాళులర్పించి. కుటుంబసభ్యులను పరామర్శించారు,ఆసుపాక.గ్రామంలో లకవత్ వెంకటేశ్వరరావు.సర్జరీ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు .ఈ సందర్భంగా అక్కడ నాయకులతో మాట్లాడుతూ. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవ్వాలని. ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం మీద అసంతృప్తిగా ఉన్నారని. కాంగ్రెస్ పార్టీ వారు. కనీసం ఓటు అడిగే పరిస్థితి కూడా లేదని.గెలిచి 18నెలలైనా ఒక్క హామీ కూడా అమలు చేయలేదని.గత 10సం.లో రైతులు ఎప్పుడూ రోడ్లపై. క్యూ లో నిలబడకుండా కెసిఆర్.పరిపాలిస్తే.ఈ చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులను మళ్ళీ రోడ్డు మీద నిలబడేలా చేసిందని ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీనీ గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని.అన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి.సంక ప్రసాద్.ఉస్మాన్.మాజీ సర్పంచ్ నారం రాజ్ శేఖర్.ఆసిఫ్.చందా లక్ష్మీ నరసయ్య.గోపి.కుమార్ స్వామి.రాంబాబు.మద్దాల రమణయ్య.నాగయ్య.సూర్య. మణికంఠ .జోగారావు. కృష్ణ.షేక్ హటావలి.బనోత్ నాగేశ్వరరావు.భూక్యా నాగు. తల్లాడ వెంకటేశ్వరరావు సొమ్ము.నల్లపు చందర్ రావు.స్వామి.తదితరులు పాల్గొన్నారు,

## ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం కల్పించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రభుత్వ వైద్యుల హాజరు సక్రమంగా ఉండాలి

### ఆధార్ బేస్ హాజరులో ప్రభుత్వ వైద్యులు నమోదు అవ్వాలి

### అందుబాటులో ఉన్న ప్రతి మెషినరీ సద్వినియోగం చేసుకోవాలి

### తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్యులతో సమీక్ష చేపట్టిన జిల్లా కలెక్టర్.







**జులై 30 అక్షర విజేత ఖమ్మం:-** మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్యులతో ఆసుపత్రుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు. జిల్లాలో 4 ఏరియా ఆసుపత్రులు, 3 సామాజిక ఆరోగ్య కేంద్రాలు వైద్య విధాన పరిషత్ ద్వారా నిర్వహింప బ బడుతున్నాయన్నారు. సత్తుపల్లి, మధిర, కల్లూరు ఏరియా ఆసుపత్రుల నూతన భవనాల నిర్మాణం పూర్తయి, ప్రారంభానికి సిద్ధం అయ్యాయన్నారు. ప్రారంభానికి ముందే త్రాగునీరు, పవర్ సప్లయి, టాయిలెట్స్ తదితర మౌళిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఉండేట్లు, చిన్న చిన్న పనులు మిగులు ఉంటే యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. త్రాగునీటికి మిషన్ భగీరథ ద్వారా ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్యుల హాజరు సక్రమంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో వైద్యులందరూ ఆధార్ ఆధారిత హాజరు యాప్ లో నమోదు అవ్వాలని అన్నారు. అనుమతి, సమాచారం లేని గైర్హాజరు అవరాదని, క్షేత్ర స్థాయిలో వెళ్ళవలసి వస్తే, హాజరు నమోదు పిదప వెళ్లాలని అన్నారు. ప్రతిరోజూ హాజరు నివేదిక సమర్పించాలని కలెక్టర్ అన్నారు.అందుబాటులో ఉన్న పరికరాల ఆడిట్ చేయాలని, మరమ్మత్తులో ఉన్న పరికరాల వివరాలు దృష్టికి తేవాలని, ప్రతి పరికరం పనిచేసే విధంగా మరమ్మతులు పూర్తిచేసుకుని, సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. అవసరమైన మందులు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండాలన్నారు. ఏవైనా మందులు అందుబాటులో లేక,సరఫరా లేకుండా ఉన్నట్లయితే, స్థానికంగా కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని, బయటి మందులు రోగులకు రాయకూడదని అన్నారు. పరీక్షలు టి హబ్ కు పంపేవి కాకుండా, ఆసుపత్రుల్లో కిట్లు ఉన్నవి అక్కడే చేయాలని కలెక్టర్ తెలిపారు. టెస్టింగ్ పరికరాలు కావాల్సినవి అందుబాటులోకి తెస్తామన్నారు.మేజర్ ఆపరేషన్లు చేపట్టాలన్నారు. బ్లడ్ బ్యాంక్, డయాలసిస్ యూనిట్, మార్చురీ ల ఏర్పాటుకు అవసరమైన చోట ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రభుత్వ వైద్యులు సేవాదృక్పథంతో పనిచేయాలని, తమ వైఖరి మార్చుకోవాలని కలెక్టర్ అన్నారు. ఒక్కొక్కటిగా గ్యాప్ లన్ని పూరిస్తామన్నారు. ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని మంచి ఫలితాలు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆసుపత్రుల సూపరింటెండెంట్ లు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి, ఖమ్మం కార్యాలయంచే జారీచేయనైనది.

## లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బోయపాటి





### ఉపాధ్యక్షులుగా బాల్తు శ్రీనివాస్

### పూర్తిస్థాయి కమిటీకి ఈ నెల 3న ఎన్నికలు,ఎన్నికల సంఘం అధికారి కొత్తా వెంకటేశ్వరరావు

**జులై 30 అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం పట్టణ లారీ యజమానుల సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా బోయపాటి కృష్ణకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయిందని ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది కొత్తా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 30వ తేదీన ఈ సంఘానికి ఎన్నికలు నిర్వహించవలసి ఉన్నది. అయితే కమిటీ సభ్యులు ముందుగా సమావేశమై అధ్యక్షులతో పాటు రెండవ ఉపాధ్యక్షులు, మొదటి రెండవ సహాయ కార్యదర్శిలు, కోశాధికారి పదవులతోపాటు ఎనిమిది మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీని ఆయన బుధవారం పత్రికలకు విడుదల చేశారు. అధ్యక్షులుగా బోయపాటి కృష్ణకుమారి, రెండవ ఉపాధ్యక్షులుగా బాల్తు శ్రీనివాస్, మొదటి సహాయ కార్యదర్శిగా షేక్ మస్తాన్ వలి, రెండవ సహాయక కార్యదర్శిగా మహమ్మద్ హాలీం, కోశాధికారిగా చంద్ర సీతారాంలను, కార్యవర్గ సభ్యులుగా ఇస్లావత్ సైదులు, కల్లట్లవల్లి వెంకన్న, గుమ్మడి శ్రీనివాస్, పల్స సైదులు, పోటు వెంకటేష్ భూక్య కృష్ణ, మహమ్మద్ ఇజహార్, ముప్పారపు ఉపేందర్ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొదటి ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పదవులకు ఈ నెల 3వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొదటి ఉపాధ్యక్ష పదవికి తేజావత్ వీరన్న పొట్లపల్లి సవరయ్యలు, ప్రధాన కార్యదర్శి ప్రాథమిక కొమ్ము మధు కుమార్ దగ్గు శ్రీనివాసరావు షేక్ జానీ బాబు సుంకి సుందరయ్య లు పోటీపడుతున్నారు. వీటికి సంబంధించిన ఎన్నికలు ఈ నెల 3వ తేదీన ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి కొత్తా వెంకటేశ్వరరావు తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉంటుందన్నారు. లెక్కింపు అనంతరం ఫలితాలను ప్రకటించనున్నామని ఆయన తెలిపారు. ధ్రువీకరణ పత్రాలను అందజేసిన కొత్తా ఏకగ్రీవంగా ఎన్నికైన ఖమ్మం పట్టణ లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బోయపాటి కృష్ణకుమారి రెండవ ఉపాధ్యక్షులు బాల్తు శ్రీనివాసులకు కమిటీ సభ్యులకు ధృవీకరణ పత్రాలను వెంకటేశ్వరరావు అందజేశారు.

## లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బోయపాట

### ఉపాధ్యక్షులుగా బాల్తు శ్రీనివాస్

### పూర్తిస్థాయి కమిటీకి ఈ నెల 3న ఎన్నికలు,ఎన్నికల సంఘం అధికారి కొత్తా వెంకటేశ్వరరావు

**జులై 30 అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం పట్టణ లారీ యజమానుల సంక్షేమ సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా బోయపాటి కృష్ణకుమారి ఏకగ్రీవంగా ఎన్నికయిందని ఎన్నికల అధికారి, సీనియర్ న్యాయవాది కొత్తా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 30వ తేదీన ఈ సంఘానికి ఎన్నికలు నిర్వహించవలసి ఉన్నది. అయితే కమిటీ సభ్యులు ముందుగా సమావేశమై అధ్యక్షులతో పాటు రెండవ ఉపాధ్యక్షులు, మొదటి రెండవ సహాయ కార్యదర్శిలు, కోశాధికారి పదవులతోపాటు ఎనిమిది మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీని ఆయన బుధవారం పత్రికలకు విడుదల చేశారు. అధ్యక్షులుగా బోయపాటి కృష్ణకుమారి, రెండవ ఉపాధ్యక్షులుగా బాల్తు శ్రీనివాస్, మొదటి సహాయ కార్యదర్శిగా షేక్ మస్తాన్ వలి, రెండవ సహాయక కార్యదర్శిగా మహమ్మద్ హాలీం, కోశాధికారిగా చంద్ర సీతారాంలను, కార్యవర్గ సభ్యులుగా ఇస్లావత్ సైదులు, కల్లట్లవల్లి వెంకన్న, గుమ్మడి శ్రీనివాస్, పల్స సైదులు, పోటు వెంకటేష్ భూక్య కృష్ణ, మహమ్మద్ ఇజహార్, ముప్పారపు ఉపేందర్ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొదటి ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పదవులకు ఈ నెల 3వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొదటి ఉపాధ్యక్ష పదవికి తేజావత్ వీరన్న పొట్లపల్లి సవరయ్యలు, ప్రధాన కార్యదర్శి ప్రాథమిక కొమ్ము మధు కుమార్ దగ్గు శ్రీనివాసరావు షేక్ జానీ బాబు సుంకి సుందరయ్య లు పోటీపడుతున్నారు. వీటికి సంబంధించిన ఎన్నికలు ఈ నెల 3వ తేదీన ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి కొత్తా వెంకటేశ్వరరావు తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉంటుందన్నారు. లెక్కింపు అనంతరం ఫలితాలను ప్రకటించనున్నామని ఆయన తెలిపారు.ధ్రువీకరణ పత్రాలను అందజేసిన కొత్తా ఏకగ్రీవంగా ఎన్నికైన ఖమ్మం పట్టణ లారీ యజమానుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బోయపాటి కృష్ణకుమారి రెండవ ఉపాధ్యక్షులు బాల్తు శ్రీనివాసులకు కమిటీ సభ్యులకు ధృవీకరణ పత్రాలను వెంకటేశ్వరరావు అందజేశారు.





## మల్లారెడ్డి యూనివర్సిటీలో ఇంజినీరింగ్ ఒరియంటేషన్ ప్రోగ్రామ్ లో పాల్గొన్న మల్ల రెడ్డి

**జులై 30 అక్షర విజేత హైదరాబాద్ బ్యూరో:** మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మ గూడలో ఉన్న మల్లారెడ్డి యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన "స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ ఓరియెంటేషన్ 2025 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా యూనివర్సిటీ అడ్మిషన్లు తీసుకున్న విద్యార్థినీ, విద్యార్థులకు మల్లారెడ్డి దిశానిర్దేశం చేస్తూ ప్రసంగించారు. సాంకేతిక విద్యలో ప్రతిభా ప్రదర్శనతో పాటు, వ్యక్తిత్వ వికాసాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలనీ. ప్రతీ విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగితే దేశ అభివృద్ధిలో భాగస్వామిగా మారగలుగుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధికారులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బిఆర్ఎస్, బిజెపి తోడుదొంగలు

బీసీలకు అన్యాయం చేసిన పార్టీ బి ఆర్ ఎస్

30 లక్షలతో సొసైటీ గోదాం నిర్మాణానికి భూమి పూజ

చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

బిజెపి బిఆర్ఎస్ పార్టీలు

**జూలై 30 అక్షర విజేత నిజామాబాద్ ప్రతినిధి :** తోడుదొంగలని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఘాటుగా విమర్శించారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి కలిసి పనిచేశాయని, అందుకే టిఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటు కూడా రాలేదని, బిజెపి, బిఆర్ఎస్ తోడు దొంగలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి విమర్శించారు. బుధవారం ధర్పల్లి మండలం మైలారం గ్రామంలో రామడుగు ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో 30 లక్షల నిధులతో గోదాం నిర్మాణానికి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, తెలంగాణ లో ఉన్న బిఆర్ఎస్ పార్టీలు రెండు పార్టీలు కలిసి రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. 10 ఏళ్ల అధికారంలో ఉండి బీసీల గురించి మాట్లాడని ఎమ్మెల్సీ కవిత.. నేడు బీసీ నిదానం ఎత్తుకుంటే ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కాంగ్రెస్ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు ఆమోదం తెలిపి కేంద్రానికి పంపించిందని, బీజేపీ ఎమ్మెల్యేలు బిల్లుకు మద్దతు ఇచ్చి పార్లమెంట్లో ఎంపీలు మాట మార్చారని విమర్శించారు. వైఎస్ బీసీలకు 34శాతం రిజర్వేషన్ ఇస్తే,గత ప్రభుత్వం బీసీలకు 27 శాతనికి తగ్గించరని అన్నారు. కాంగ్రెస్ ఆలోచన విధానాన్ని గమనించాలని అన్నారు గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఏ



ఒక్కరికి రేషన్‌కార్డు ఇవ్వలేదని, 18 నెలల్లోనే ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్‌కార్డులతోపాటు అనేక పథకాలు అమలుచేస్తుందని ఎమ్మెల్యే భూపతిరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆలోచనా విధానాన్ని ప్రజలు గమనించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి ప్రభుత్వమని తెలిపారు. సన్నబియ్యం వల్ల ప్రభుత్వంపై ఏటా రూ.3వేల కోట్ల భారం పడుతుందన్నారు. మోదీ ప్రభుత్వమే సన్నబియ్యం ఇస్తుందని బీజేపీ వారు చెప్పుకుంటున్నారని, వారు 15 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నారని, అక్కడ ఎందుకు ఇవ్వలేదో కూడా చెప్పాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ రాజేందర్, సొసైటీ డైరెక్టర్లు శంకర్, మైపాల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిన్న బాల్ రాజ్, అమృత పూర్ గంగాధర్ డిచ్పల్లి సొసైటీ చైర్మన్ రామచంద్ర గౌడ్, సీనియర్ నాయకులు మునిపల్లి సాయిరెడ్డి, మిట్టపల్లి గంగారెడ్డి, గంగాధర్,



యూత్ కాంగ్రెస్ నాయకులు ఉమ్మాజీ నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు మధు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించేంతవరకు పోరాటయి

ఆగస్టు 7న గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం

జిల్లా జనరల్ బాడీ సమావేశ

మారెమ్మ తల్లి దేవాలయం వద్దగల జస్వంత్ రెడ్డి

ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల

సభ్యులు హాజరై విజయవంతం చేయాలి

సీజనల్ వ్యాధులపై ఆర్ఎంపీలకు శిక్షణ

గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా

అధ్యక్షులు పిట్టల

**జూలై 30 అక్షర విజేత ఖమ్మం:-** మారుమూల గ్రామాలలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రాథమిక వైద్య సేవలు అందించే గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చేంతవరకు ఉద్యమం చేస్తామని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఖమ్మంలోని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఆగస్టు ఏడో తేదీన ఖమ్మం పట్టణ సమీపానగల రెడ్డిపల్లి గ్రామంలోని మారెమ్మతల్లి దేవాలయం వద్ద





గల జస్వంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరుతూ అన్ని మండల అధ్యక్షులతో జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతార వెంకటాచారితో కలిసి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్ఎంపీలు ఎండనకా పగలనకా మారుమూల గూడాలు తండాలు,గ్రామాలలో ఉండి పేద ప్రజలకు ప్రాథమిక వైద్యం అందించి జీవిస్తున్న ఆర్ఎంపీలను వైద్యం చేయకుండా అడ్డుకొని నకిలీ వైద్యులని ముద్ర వేసి కేసులు నమోదు చేయటం వెంటనే మానుకోవాలని ఐఎం సి డాక్టర్లకు సూచించారు. ప్రతిరోజు రాష్ట్రంలోని ఏదో ఒక ప్రాంతంలో ఇలానే ఐ ఎం సి డాక్టర్ల ఆధ్వర్యంలో దాడులు చేసి ఆర్ఎంపీలపై కేసులు నమోదు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. గ్రామీణ వైద్యులకు గుర్తింపునిచ్చి చట్టబద్ధత కల్పించాలి.ప్రముఖ న్యాయవాది సుగుణ రావు కొద్దిగా కాలం నుండి గ్రామాలలో ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులకు చట్టబద్ధత కల్పించి ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని ప్రముఖ న్యాయవాది మేకల సుగుణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ వర్షాకాల సీజన్లో వచ్చే సీజనల్ వ్యాధులపై ఖమ్మం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా గ్రామీణ వైద్యులు సద్వినియోగం చేసుకొని ఈ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారపోగు సుదర్శన్ నాయకులు దొడ్డ పోల్ రాజు, గరిడేపల్లి వెంకటరామయ్య,కట్ట వెంకటేశ్వర్లు, నెమలికొండ మణికుమార్, సురేందర్, మురళి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం :- సైనిక గ్రూప్

**జూలై 30 అక్షర విజేత రాయికల్:** జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని ప్రణుతి జూనియర్ కళాశాలలో గంజాయి, మత్తు పదార్థాల పైన, బెట్టింగ్ యాప్స్, మొబైల్ పైన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి, ప్రతి ఒక్క విద్యార్థి కూడా డ్రగ్స్ మాయలో పడకుండా ఉండాలని,మాదక ద్రవ్యాలను ఎట్టి పరిస్థితుల్లో సేవించరాదు. బెట్టింగ్ యాప్స్ కి ప్రతి ఒక్కరు కూడా దూరంగా ఉండాలని మరియు మన భారతదేశం ను డ్రగ్స్ లేని సమాజంగా మనమంతా కలిసి నిర్మిద్దామని, మీ దృష్టికి మత్తు పదార్థాలను స్వీకరిస్తున్నట్టు ఎవరైనా కనిపిస్తే వెంటనే మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వండి, లేదంటే డయల్ తెలంగాణ పోలీస్ 112 కాల్ చేసి సమాచారాన్ని తెలపండి. అలాగే మిలటరీ జాబ్స్ కి తెలంగాణ స్టేట్ పోలీస్ జాబ్స్ కి ప్రిపేర్ అయ్యే ప్రతి ఒక్క అభ్యర్థికి కూడా మా సైనిక గ్రూప్ అండగా ఉంటుందని జగిత్యాల సైనిక్ గ్రూప్ ఇంచార్జ్ పంచతి బాలరాజు తెలిపారు.ఈ సదస్సును పురస్కరించుకొని ఇటీవలే ఆర్మీ నుండి రిటైర్డ్ అయిన మాజీ సైనిక అధికారి భూపతిపూర్ గ్రామానికి చెందిన నూకల మల్లేశం ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతి, మాజీ సైనిక అధికారి నూకల మల్లేష్, పోలీస్ కానిస్టేబుల్ మనోజ్, శ్రీ నేతాజీ యూత్ అధ్యక్షులు నరేష్, మధు, రాజేందర్, వేణుగోపాల్, కే.శేఖర్, రాజశేఖర్, వినయ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల బృందం పాల్గొన్నారు.


# కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ

చామకూరి వెంకటనారాయణ 19వ డివిజన్ కార్పొరేటర్





**జూలై 30 అక్షర విజేత ఖమ్మం:** 19వ డివిజన్ లోని రాధాకృష్ణ రేషన్ షాప్ నెంబర్. 94 లో రేషన్ కార్డు లబ్ధిదారులకు 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ కొత్త రేషన్ కార్డ్, కొత్త రేషన్ కార్డులో పేర్లు జతపరిచినవి మరియు రేషన్ కార్డులో పేర్లు సవరించినవి 30 మంది లబ్ధిదారులకు రేషన్ ఇవ్వడం జరిగి నది.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ రాధాకృష్ణ, పాషా, భాస్కర్, నర్సిరెడ్డి, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, మరియు తదితరులు పాల్గొన్నారు.


# కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ

చామకూరి వెంకటనారాయణ 19వ డివిజన్ కార్పొరేటర్







**జూలై 30 అక్షర విజేత ఖమ్మం:-** 19వ డివిజన్ లోని రాధాకృష్ణ రేషన్ షాప్ నెంబర్. 94 లో రేషన్ కార్డు లబ్ధిదారులకు 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ కొత్త రేషన్ కార్డ్, కొత్త రేషన్ కార్డులో పేర్లు జతపరిచినవి మరియు రేషన్ కార్డులో పేర్లు సవరించినవి 30 మంది లబ్ధిదారులకు రేషన్ ఇవ్వడం జరిగి నది.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ రాధాకృష్ణ, పాషా, భాస్కర్, నర్సిరెడ్డి, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, మరియు తదితరులు పాల్గొన్నారు.


# మీ ఇంటిని ఎప్పుడూ ఫ్రెష్ గా ఉంచాలంటే.. ఈ టిప్స్ ట్రై చేయండి..!



వంటగదిలో చెత్త డబ్బా శుభ్రంగా లేకపోతే దుర్వాసన ఇంటి నిండా వ్యాపిస్తుంది. ముఖ్యంగా తడి చెత్త వల్ల వచ్చే వాసన చాలా ఇబ్బంది పెడుతుంది. కానీ భయపడాల్సిన పని లేదు. ఇంట్లోనే సులువుగా దొరికే కొన్ని చిట్కాలతో ఈ సమస్యను తగ్గించుకోవచ్చు.

ఈ చిట్కాలు మీ వంటగదిని శుభ్రంగా, సువాసనతో ఉంచడానికి సహాయపడతాయి. వంటగదిలో చెత్త డబ్బా శుభ్రంగా లేకపోతే.. దాని వాసన ఇల్లంతా పాకే ప్రమాదం ఉంది. ముఖ్యంగా తడి చెత్త, కూరగాయల తొక్కలు, టీ పొడి లాంటివి ఎక్కువసేపు ఉండిపోతే భయంకరమైన దుర్వాసన వస్తుంది. అందువల్ల వంటగదిలో శుభ్రతను కాపాడుకోవడం చాలా అవసరం.

**చెత్తను రోజూ తీసేయండి**

తడి చెత్తను ఒకరోజు కంటే ఎక్కువ చెత్త డబ్బాలో ఉంచితే అది పాడై, దుర్వాసన రావడం మొదలవుతుంది. కాబట్టి ప్రతిరోజూ ఒకసారి చెత్తను తీసేయడం అలవాటు చేసుకోవాలి. అలాగే చెత్త డబ్బా మూత తెరిచి ఉంచితే వాసన వ్యాపిస్తుంది. కాబట్టి మూతను ఎప్పుడూ మూసి ఉంచడం మంచిది.

**వారానికోసారి మస్ట్**

చెత్తను తీసేయడం మాత్రమే సరిపోదు. చెత్త డబ్బాను కూడా వారానికి కనీసం ఒకసారి శుభ్రంగా కడగాలి. గోరువెచ్చటి నీటిలో కొద్దిగా వెనిగర్, డిష్ వాష్ లిక్విడ్ కలిపి ఆ నీటితో చెత్త డబ్బా పూర్తిగా కడగండి. ఇలా చేయడం వల్ల దుర్వాసన పోతుంది.

**పేపర్ తో తేమకు చెక్**

చెత్త డబ్బాలో తడి పదార్థాల తేమను పీల్చుకోవడానికి.. డబ్బా అడుగున పాత వార్తాపత్రిక లేదా బ్రౌన్ షీట్ కాగితాన్ని పరచండి. దీని పైన పాలిథిన్ కవర్ వేసి ఆ తర్వాత చెత్తను వేయండి. ఇది చెత్తలోని తేమను లాక్కొని.. నెమ్మదిగా ఆరిపోయేలా చేస్తుంది.

**బేకింగ్ సోడాతో దుర్వాసనకు చెక్**

ప్రతిసారి చెత్త వేసే ముందు చెత్త డబ్బా అడుగున 1 నుంచి 2 స్పూన్ల బేకింగ్ సోడాను చల్లండి. ఇది తేమను గ్రహించి.. దుర్వాసన రాకుండా ఆపుతుంది. సులభంగా దొరికే ఇది.. వంటగదిలో మంచి వాసన ఉండేలా చేస్తుంది.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం :- సైనిక గ్రూప్

**జూలై 30 అక్షర విజేత రాయికల్:** జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని ప్రణుతి జూనియర్ కళాశాలలో గంజాయి, మత్తు పదార్థాల పైన, బెట్టింగ్ యాప్స్, మొబైల్ పైన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి, ప్రతి ఒక్క విద్యార్థి కూడా డ్రగ్స్ మాయలో పడకుండా ఉండాలని,మాదక ద్రవ్యాలను ఎట్టి పరిస్థితుల్లో సేవించరాదు. బెట్టింగ్ యాప్స్ కి ప్రతి ఒక్కరు కూడా దూరంగా ఉండాలని మరియు మన భారతదేశం ను డ్రగ్స్ లేని సమాజంగా మనమంతా కలిసి నిర్మిద్దామని, మీ దృష్టికి మత్తు పదార్థాలను స్వీకరిస్తున్నట్టు ఎవరైనా కనిపిస్తే వెంటనే మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇవ్వండి, లేదంటే డయల్ తెలంగాణ పోలీస్ 112 కాల్ చేసి సమాచారాన్ని తెలపండి. అలాగే మిలటరీ జాబ్స్ కి తెలంగాణ స్టేట్ పోలీస్ జాబ్స్ కి ప్రిపేర్ అయ్యే ప్రతి ఒక్క అభ్యర్థికి కూడా మా సైనిక గ్రూప్ అండగా ఉంటుందని జగిత్యాల సైనిక్ గ్రూప్ ఇంచార్జ్ పంచతి బాలరాజు తెలిపారు.ఈ సదస్సును పురస్కరించుకొని ఇటీవలే ఆర్మీ నుండి రిటైర్డ్ అయిన మాజీ సైనిక అధికారి భూపతిపూర్ గ్రామానికి చెందిన నూకల మల్లేశం ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతి, మాజీ సైనిక అధికారి నూకల మల్లేష్, పోలీస్ కానిస్టేబుల్ మనోజ్, శ్రీ నేతాజీ యూత్ అధ్యక్షులు నరేష్, మధు, రాజేందర్, వేణుగోపాల్, కే.శేఖర్, రాజశేఖర్, వినయ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల బృందం పాల్గొన్నారు.



# కేజీబీవీ నీ ఆకస్మిక తనిఖీ చేసిన గర్ల్స్ చైల్డ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆఫీసర్

**జూలై 30 అక్షర విజేత చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని గర్ల్స్ చైల్డ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆఫీసర్ కృపారాణి బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న ఖాన్ అకాడమీ అండ్ ఫిజిక్స్ వాలా క్లాసులను పరిశీలించారు.విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు.మండల వైద్యాధికారి డాక్టర్ ప్రిసిలతో కలిసి కిచెన్,స్టోర్,డైనింగ్ హాల్ తో పాటు పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి వెంట పాఠశాల ప్రత్యేక అధికారి కల్లేపల్లి సుజాత,సిఆర్ టిలు,కేజీబీవీ సిబ్బంది ఉన్నారు.



# వ్యభిచార గృహం పై టాస్ ఫోర్స్ దాడి



**జూలై 30 అక్షర విజేత నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ 5వ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం 80 క్వాటర్స్ లో వ్యభిచార గృహం పై టాక్స్ ఫోర్స్ ఆధ్వర్యంలో బుధవారం దాడులు నిర్వహించారు. నిజామాబాద్ సిపి సాయి చైతన్య ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఏసీపీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్ పెక్టర్ అంజయ్య, ఎస్సైలు గోవింద్, శివరాం, సిబ్బంది టౌన్ 5వ నిజామాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం 80 క్వాటర్స్ లో వ్యభిచార గృహం పై రైడ్ చేసి ఇద్దరు ఆర్గనైజర్లు, ఇద్దరు విటులు, ఐదుగురు విటురల్లు, 9 సెల్ ఫోన్స్, నగదు 93,250/-, రెండు కండోమ్ ప్యాకెట్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ సిఐ అంజయ్య తెలిపారు. తదుపరి చర్య నిమిత్తం టౌన్-5 నిజామాబాద్ ఎస్ హెచ్ ఓ కి అప్పగించినట్లు తెలిపారు.

# వికలాంగుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**జూలై 30 అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల కేంద్రంలోని గుండాలమ్మమిట్ట లో కొమ్మరాజు రమణ వైఫ్ ఆఫ్ నరసింహారావు అనే వ్యక్తి ప్రజాపాలనలో అతని భార్య కొమరాజు రమణ పేరున ఇందిరమ్మ ఇంటికి దరఖాస్తు పెట్టినారు. ఆమెకు ఇల్లు మంజూరు కాలేదు. కొమర్రాజు నరసింహరావు వికలాంగుడు అతనికి 81గ జములు.స్వంత స్థలము ఉన్నది. ఇల్లులేక గత 15సంవత్సరాలుగా అతనికి వచ్చే పింఛన్ ద్వారా ఒక డా బా స్లాబ్ గదిలో అద్దెకు ఉంటున్నాడు అయితే వాళ్లకి ఇందిరమ్మ పోర్టల్లో ఎల్1 కు బదులుగా ఎల్3 అని నమోదు చేయడం జరిగినది.అందువల్ల వాళ్లకు ఇల్లు మంజూరు కాలేదు అని ఆవేదన చెందుతున్నారు ఉన్నతాధికారులు ఎలాగైనా నాకు ఇల్లు మంజూరు చేయించగలరని కోరుకుంటున్నారు అతను కొద్ది కాలం క్రితం ప్రమాదవశాత్తూ క్రిందపడి ఎక్కడికి నడవలేని స్థితిలో ఉన్నాను అని మీడియా మిత్రులకు వివరించాడు సంబధిత అధికారులకు



# మాజీ వైస్ చైర్మన్ గోపాల విజయ్ బాబు జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

ముంగి శ్రీకాంత్ రెడ్డి,ముంగి ఉపేందర్ రెడ్డి

ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని



**జూలై 30 అక్షర విజేత రాజేంద్రనగర్ :** రా జే ం ద్ర న గ ర్ నియోజకవర్గం గండిపేట్ మండలం నార్సింగి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోపాల విజయ్ బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు స్థానిక రాజకీయ నేతల సమక్షంలో తన కార్యాలయంలో ఘనంగా జరిపించారు. కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు ముంగి శ్రీకాంత్ రెడ్డి,ముంగి ఉపేందర్ రెడ్డి,ముంగి నవీన్ రెడ్డి, ముంగి శాంతి రెడ్డి,నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపాల విజయ్ బాబు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆర్థికంగా రాజకీయంగా ఎదుగుతూ అందరికీ ఆదర్శంగా నిలవాలని వారు ఆకాంక్షించారు. రాజకీయంగా ఎన్నో పేరు ప్రఖ్యాతలు సంపాదిస్తున్న విజయ్ బాబు మరింతగా రాజకీయాల్లో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు.

# అమర్నాథ్ లో అన్నదాన సేవ కార్యక్రమంలో పాల్గొన్న బిచ్కుంద యువకులు

**జూలై 30 అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన చాకలి నాగేష్, సాయి జమ్మూ కాశ్మీర్ లో గల అమర్నాథ్ పుణ్యక్షేత్రంలో అన్నదాన సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజుల కిందట అమర్నాథ్ పుణ్యక్షేత్రం చేరుకున్నామని తెలిపారు. భారీ వర్షం కారణంగా గత రెండు రోజుల నుండి భక్తులను దర్శనానికి ప్రభుత్వం అనుమతించడం లేదన్నారు. దీంతో రెండు రోజులుగా అన్నదాన సేవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు.



# స్థానికంపై గుబులు.. చేతులెత్తేసిన సర్కార్



రేవంత్ సర్కారుకు స్థానిక సంస్థల ఎన్నికల భయం పట్టుకున్నది. క్షేత్రస్థాయిలో ఆ పార్టీ పరిస్థితి దృష్ట్యా స్థానికంగా భంగపాటు తప్పదని తేలిపోవడంతో రేవంత్ ప్రభుత్వం కుడితిలో పడ్డ ఎలుకలా గిలగిలా కొట్టుకుంటున్నది. అందుకే, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టేందుకు రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా కదలలేకపోతున్నది. దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్న అధిష్ఠానాన్ని చూసి కాంగ్రెస్ కార్యకర్తలకు ఎన్నికల గుబులు పట్టుకున్నది. 2024 జనవరి 31తో గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. అప్పటికే రాష్ట్రంలో రేవంత్ సర్కార్ కొలువుదీరి ఉన్నది. అయితే, గత స్థానిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు, సానుభూతిపరులే సర్పంచ్‌లుగా, ఎంపీటీసీలుగా, జెడ్పీటీసీలుగా, ఎంపీపీలుగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలోని అన్ని జడ్పీలపై గులాబీ జెండా ఎగిరింది. ఈ నేపథ్యంలో తాజా మాజీ సర్పంచ్‌లను ఇంచార్జిలుగా నియమించేందుకు రేవంత్ ప్రభుత్వం విముఖత చూపింది. గ్రామ కార్యదర్శులకు ఇంచార్జిలుగా బాధ్యతలు అప్పగించింది. అప్పటినుంచి రాష్ట్రంలోని 12 వేల గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ కుర్చీలు బూజుపట్టిపోయాయి. గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్‌కు, ట్రాక్టర్ డీజిల్ ఖర్చులకు కూడా చిల్లి గవ్వ లేని దుస్థితి. దీంతో ఆరుగురు తాజా మాజీ సర్పంచ్‌లు హైకోర్టు మెట్లెక్కారు. ఈ నేపథ్యంలో 2025 సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేయాలని జస్టిస్ టి.రమాదేవి నేతృత్వంలోని ధర్మాసనం 2025 జూన్ 25వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి ఆదేశాలు ఇచ్చింది. ఆ తీర్పులో భాగంగా వార్డులు, మహిళలు సహా ఇతరవర్గాల రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించింది. అందుకు 30 రోజుల గడువు ఇచ్చింది. ఆ గడువు 2025 జూలై 25తో ముగిసింది. అయినా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల దిశగా ఒక్క అడుగు ముందుకు వేయలేదు. అందుకు ప్రధాన కారణం స్థానిక ఎన్నికలకు వెళ్తే ఓడిపోతామనే భయమే.

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్న సీట్లలో అత్యధికం గ్రామీణ ప్రాంతాల్లోనే. మార్పు పేరిట చేసిన మాయ, వారంటీ లేని ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇవ్వడంతో పల్లె ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మారు. కానీ, నమ్మినవాళ్లను తెగనమ్మే కాంగ్రెస్ అధికార పీఠం ఎక్కిన వెంటనే తన బుద్ధిని బయట పెట్టింది. గద్దెనెక్కించిన గ్రామీణులను వంచించింది. కాళేశ్వరాన్ని పండబెట్టి, పంటలను ఎండబెట్టింది. రెండు సీజన్ల రైతు భరోసాను ఎగ్గొట్టింది. రైతు కూలీలు, కౌలు రైతులకు భరోసా లేకుండాపోయింది. వడ్లకు బోనస్ వెక్కిరిస్తున్నది. తెలంగాణ ఆడబిడ్డలకు ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదు. నెలనెలా ఇస్తామన్న రూ.2,500 ఆర్థిక సాయం అటకెక్కింది. తులం బంగారం కాదు కదా, లక్ష కూడా ఇవ్వడం లేదు. పింఛన్లు పెంచలేదు. 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వకుండా, రాజీవ్ యువ వికాసం పేరిట యువతను మరోసారి వంచించారు. నిరుద్యోగ భృతి ఇవ్వలేదు. ఇందిరమ్మ ఇండ్ల పేర కమీషన్ల దందా నడుస్తున్నది. ఇలా పల్లె ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నో హామీలలో ఒకటీ అరా తప్ప, అమలుకాలేదు. దాంతో అధికారం చేపట్టిన ఆరు నెలల్లోపే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై పల్లె ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులను రైతులు, ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తున్నారు. వాస్తవానికి, అధికార పార్టీ తరఫున స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు ఆశావహుల తాకిడి తీవ్రంగా ఉంటుంది. కానీ, కాంగ్రెస్ పరిస్థితి వేరు. మూడు రంగుల జెండా పట్టుకొని ప్రజల్లోకి వెళ్లేందుకు ఆ పార్టీ కార్యకర్తలే జంకుతున్నారు. అందుకు ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రధాన కారణం. స్థానిక ఎన్నికలకు వెళ్లే ధైర్యం లేక కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కూడా సాకుగా చూపుతున్నది. వాస్తవానికి బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్న ఉద్దేశం కాంగ్రెస్‌కు లేనే లేదు. అందుకే, ప్రామాణికత లేని సర్వేను తప్పుల తడకగా నిర్వహించింది. పారదర్శకత లేని సర్వే, చట్టబద్ధత లేని కమిషన్, న్యాయస్థానాల ముందు నిలవని ఆర్డినెన్స్‌ల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 21, 19 (1), (ఏ)లను ఉల్లంఘించింది. ఎస్ఈఈఈపీసీ సర్వే, బూసాని వెంకటేశ్వరరావు కమిషన్ నివేదికలను ఇప్పటివరకు అసెంబ్లీలో టేబుల్ చేయలేదు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని ఎక్స్‌పర్ట్ వర్కింగ్ గ్రూప్ నివేదికను బహిరంగపరచలేదు. స్థానిక సంస్థలు, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే రెండు వేర్వేరు బిల్లులను 2025, మార్చి 25న తెలంగాణ అసెంబ్లీ ఆమోదించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ ద్వారా ఆ బిల్లులను రాష్ట్రపతికి పంపించింది.

పలు విషయాల్లో స్పష్టత కోసం ఆ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్రపతి తిరిగి పంపించినట్టు తెలుస్తున్నది. అదే నిజమైతే, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అధికారికంగా ప్రకటన ఇవ్వలేదు? రాష్ట్రపతి ఏ విషయాలపై స్పష్టత కోరారు? వాటిని ప్రభుత్వం ఎప్పుడు పొందుపరుస్తుంది? సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో, అదేరోజు హడావుడిగా లీగల్ ఒపీనియన్ తీసుకోకుండా ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చింది. ఇదివరకే అసెంబ్లీ ఆమోదించిన అసలైన బిల్లులు రాష్ట్రపతి వద్ద ఉండగానే, అదే అంశంపై ఆర్డినెన్స్ తీసుకురావడం అంటే ఆర్టికల్ 213(1) (ఏ)ను ఉల్లంఘించడమే. ఈ ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించారా లేదా అనే విషయంపైనా ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. కామారెడ్డి డిక్లరేషన్‌లో హామీ ఇచ్చినట్టుగా సబ్ క్యాటగరైజేషన్‌ను ఈ ఆర్డినెన్స్‌లో పొందుపరచలేదు. ఇలా ఎన్నో తప్పులను చేసి బీసీ రిజర్వేషన్లు సాకుగా చూపుతూ ఎన్నికలు నిర్వహించకుండా తప్పించుకుంటున్నారు. ఒకవైపు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉండగానే, హడావుడిగా ఆర్డినెన్స్ తీసుకువచ్చిన రేవంత్‌రెడ్డి ఇప్పుడు మరో నాటకానికి తెరలేపారు. గతంలో బిల్లులను రాష్ట్రపతికి పంపించకుండానే బిల్లుల ఆమోదం కోసమని ఢిల్లీలో ధర్నా డ్రామా చేశారు. ఆ డ్రామాకు కనీసం రాహుల్ కూడా హాజరుకాలేదు.

ఇప్పుడు ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించారో, తిరస్కరించారో స్పష్టం చేయకుండా ఢిల్లీలో ఆగస్టు 5, 6, 7వ తేదీల్లో మరో డ్రామాను రక్తి కట్టించేందుకు సిద్ధమయ్యారు. ఒకవైపు ఆర్డినెన్స్ తీసుకువచ్చి, మరోవైపు బిల్లుల ఆమోదం కోసం మళ్లీ ఢిల్లీ టూర్‌కు వెళ్తామనడం విడ్డూరం. రాష్ట్రంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించకుండా, రాష్ట్రపతి, ప్రధాని వద్దకు అఖిలపక్షాన్ని తీసుకువెళ్లకుండా ముఖ్యమంత్రి, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను తీసుకువెళ్తామనడం రాజకీయ పబ్బం గడుపుకోవడానికేనని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నది. మరో మూడేండ్లు మాత్రమే రేవంత్ సర్కార్‌కు సమయం ఉన్నది. చివరి ఏడాది ఎలాగూ అసెంబ్లీ ఎన్నికల హడావుడి ఉంటుంది. మిగిలిన రెండేండ్లలో అయినా గ్రామాలను అభివృద్ధి చేసే పరిస్థితి లేదు. డీజిల్ పోసేందుకు పైసలు లేక గ్రామ కార్యదర్శులు ట్రాక్టర్లను ఉన్నతాధికారులకు అప్పగిస్తున్న దుస్థితి. ఖజానా ఖాళీ అయిందని, లంకె బిందెలు లేవని, అప్పు పుట్టడం లేదని, చెప్పులు ఎత్తుకెళ్లే దొంగలా చూస్తున్నారని చెప్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎప్పుడో చేతులెత్తేశారు. అందుకే, ప్రజల తిట్లు, శాపనార్థాలలో మునిగితేలుతూ, వ్యతిరేకతలో తడిసి ముద్దవుతూ కాంగ్రెస్ మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు స్థానిక ఎన్నికలపై పొంతన లేని ప్రకటనలు ఇస్తూ తప్పించుకొని తిరుగుతున్నారు.

## రోజూ 3 అంజీర్ పండ్లను నానబెట్టి తింటే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఇవే..!



ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉన్నవారు ఆరోగ్యకరమైన ఆహారాలను తినేందుకు ఆలోచిస్తుంటారు. ఎలాంటి ఆహారాలను తినాలని అన్వేషిస్తుంటారు. అయితే అలాంటి వారికి అంజీర్ ఎంతగానో మేలు చేస్తాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. అంజీర్ పండ్లు మనకు రెండు రకాలుగా మార్కెట్‌లో లభిస్తాయి. సాధారణ పండ్లతోపాటు ఇవి డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ అందుబాటులో ఉంటాయి. అంజీర్ పండ్లు మనకు కేవలం సీజన్‌లోనే లభిస్తాయి. కానీ డ్రై ఫ్రూట్స్ మాత్రం ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయి. కనుక డ్రై ఫ్రూట్స్‌ను తినవచ్చని వైద్యులు చెబుతున్నారు. అంజీర్ పండ్లను తినడం వల్ల అనేక పోషకాలు లభించడంతోపాటు వ్యాధులు నయమవుతాయని చెబుతున్నారు. అయితే అంజీర్ పండ్లను నేరుగా తినలేరు. కనుక నీటిలో నానబెట్టి తినాలి. రాత్రి పూట 3 అంజీర్ పండ్లను నీటిలో నానబెట్టి వాటిని మరుసటి రోజు ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా తింటే ఎంతో మేలు జరుగుతుంది.

**జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..**

అంజీర్ పండ్లలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే మలబద్దకం అన్న మాటే ఉండదు. ఈ పండ్లు ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. అంటే ఈ పండ్లను తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో మనం తినే ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీని వల్ల పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. అంజీర్ పండ్లను తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అంజీర్ పండ్లలో సహజసిద్ధమైన చక్కెరలు ఉంటాయి. గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌లతోపాటు పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను ఉదయం తింటే శరీరానికి రోజంతటికీ కావల్సిన శక్తి లభిస్తుంది. రోజంతా శక్తి స్థాయిలు అలాగే ఉంటాయి. నీరసం, అలసట తగ్గుతాయి. ఎంత పనిచేసినా అలసిపోరు. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా మారుతారు. బద్దకం పోతుంది.

**ఎముకల పటిష్టతకు..**

అంజీర్ పండ్లలో క్యాల్షియం, మెగ్నిషియం, ఫాస్ఫరస్ అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల సాంద్రతను పెంచి ఎముకలు పటిష్టంగా మారేలా చేస్తాయి. అంజీర్ పండ్లను నానబెట్టడం వల్ల ఈ పోషకాల శాతం మరింత పెరుగుతుంది. ఈ పండ్లను తింటే ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా మెనోపాజ్ దాటిన మహిళలకు ఈ పండ్లు ఎంతో మేలు చేస్తాయి. వెన్నెముక సమస్యలు రాకుండా ఉంటాయి. ఈ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక వీటిని తింటే శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. బీపీ తగ్గుతుంది. హైబీపీ నియంత్రణలో ఉంటుంది. రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. రక్త నాళాలు సైతం ఆరోగ్యంగా ఉంటాయి.

**బరువు తగ్గేందుకు..**

అంజీర్ పండ్లను తినడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే బరువు తగ్గడం చాలా తేలికవుతుంది. అంజీర్ పండ్లు తియ్యగా ఉన్నప్పటికీ వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల షుగర్ లెవల్స్ పెరగవు. కనుక షుగర్ ఉన్నవారు సైతం ఈ పండ్లను నిర్భయంగా తినవచ్చు.

పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గించేందుకు దోహదం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. అంజీర్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్ ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులు తగ్గిపోతాయి. ఫలితంగా క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. ఇలా రోజూ రాత్రి 3 అంజీర్ పండ్లను నీటిలో నానబెట్టి వాటిని మరుసటి రోజు ఉదయం తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది.

## తేనెటీగల తేనే కాదు.. విషం సైతం ఔషధమే..! రొమ్ము క్యాన్సర్‌ను ఖతం చేస్తుందట..



తేనెటీగలు రొమ్ము క్యాన్సర్ కణాలను నాశనం చేయగలవని ఒక అధ్యయనం వెల్లడించింది. తేనెటీగ విషంలో ఉండే ఒక మూలకం రొమ్ము క్యాన్సర్ కణాలను నాశనం చేయగలదని ఒక అధ్యయనంలో తేలింది. భవిష్యత్తులో ఈ విషాన్ని క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించవచ్చునని పరిశోధకులు చెబుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే... తేనెటీగలు ప్రకృతి నుండి తేనెను సేకరిస్తాయి. ఇది ఔషధ గుణాలకు నిలయం. ఆయుర్వేదంలో తేనెను ప్రభావవంతమైన ఔషధంగా పరిగణిస్తారు. ఇది అనేక ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. తేనెటీగల నుండి వచ్చే తేనె ప్రయోజనాలు దాదాపు మనందరికీ తెలుసు. కానీ, తేనెటీగలు కుట్టినప్పుడు స్రవించే విషం కూడా శక్తివంతమైన ఔషధంగా పనిచేస్తుందని మీకు తెలుసా.? తేనెటీగలు రొమ్ము క్యాన్సర్ కణాలను నాశనం చేయగలవని ఒక అధ్యయనం వెల్లడించింది. తేనెటీగ విషంలో ఉండే మెలిటిన్ అనే మూలకం రొమ్ము క్యాన్సర్ కణాలను నాశనం చేయగలదని ఒక అధ్యయనంలో తేలింది. భవిష్యత్తులో ఈ విషాన్ని క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించవచ్చునని పరిశోధకులు చెబుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే ఆస్ట్రేలియాలోని హ్యారీ పెర్కిన్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ నివేదిక ఇటీవలి పరిశోధన ప్రకారం, తేనెటీగ విషం రొమ్ము క్యాన్సర్ కణాలను నాశనం చేయడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. ముఖ్యంగా ఇది ట్రిపుల్-నెగటివ్ బ్రెస్ట్ క్యాన్సర్ వంటి అత్యంత ప్రాణాంతక వ్యాధి నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఈ పరిశోధన పశ్చిమ ఆస్ట్రేలియాలో జరిగింది. దీనిలో శాస్త్రవేత్తలు తేనెటీగలు, బంబుల్బీల విషాన్ని ఉపయోగించి పరిశోధనలు నిర్వహించారు. ఈ అధ్యయనం తేనెటీగ విషం రొమ్ము క్యాన్సర్ కణాలను వేగంగా నాశనం చేయగలదని, అయితే ఇది సాధారణ కణాలపై చాలా తక్కువ ప్రభావాన్ని చూపుతుందని వెల్లడించింది. ఈ పరిశోధనలో గుర్తించబడిన కీలకమైన అంశం మెలిటిన్. ఇది తేనెటీగ విషం చిన్న ద్రవం. కానీ, ఇది ప్రభావవంతమైన పెప్టైడ్. మెలిటిన్ ట్రిపుల్-నెగటివ్ రొమ్ము క్యాన్సర్, 2 రొమ్ము క్యాన్సర్ కణాల పొరను 60 నిమిషాల్లో పూర్తిగా నాశనం చేసింది. క్యాన్సర్ కణాల పెరుగుదల, విభజనను నియంత్రించే రసాయన సంకేతాలను కూడా మెలిటిన్ అణిచివేసింది. ఈ ప్రక్రియ క్యాన్సర్ కణాల జీవశక్తిని బాగా తగ్గించింది. అయితే సాధారణ కణాలు సురక్షితంగా ఉన్నాయి. మెలిటిన్‌ను కీమోథెరపీ మందులతో కలిపి ఉపయోగించవచ్చు. మెలిటిన్ క్యాన్సర్ కణాల పొరలో రంధ్రాలను సృష్టించగలదు. కీమోథెరపీ వంటి ఇతర మందులు కణంలోకి ప్రవేశించడాన్ని సులభతరం చేస్తుంది. ఈ కలయిక మౌస్ నమూనాలలో కణితి పెరుగుదలను గణనీయంగా తగ్గించగలిగింది. ఈ కలయిక అత్యంత దూకుడుగా ఉండే రొమ్ము క్యాన్సర్ చికిత్సలో కొత్త దిశను అందించగలదని పరిశోధకులు అంటున్నారు.మెలిటిన్ ఉపయోగించే పద్ధతి, దాని మోతాదు, విషపూరితంపై మరిన్ని పరిశోధనలు జరగాలని పరిశోధకులు విశ్వసిస్తున్నారు. అయితే, సహజ వనరుల నుండి పొందిన మెలిటిన్, తేనెటీగ విషం వంటి అంశాలు క్యాన్సర్ చికిత్సలో కొత్త ఆశను రేకెత్తిస్తాయని ఈ అధ్యయనం స్పష్టం చేస్తుంది. భవిష్యత్తులో, ఈ అధ్యయనం క్యాన్సర్ చికిత్సలో కొత్త విప్లవాన్ని తీసుకురాగలదని పరిశోధకులు ఆశిస్తున్నారు..

## నల్ల మచ్చలున్న ఉల్లిపాయలు వాడుతున్నారా? జాగ్రత్త .!



నల్ల మచ్చలున్న ఉల్లిపాయలు వంటకు వాడటం, తినడం ఆరోగ్యానికి మంచిదేనా? వాటిని తింటే ఎలాంటి ప్రభావాలు ఉంటాయి? ఈ విషయంపై ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.. ఉల్లిపాయలు మన వంటగదిలో ఒక ప్రధానమైన కూరగాయ. ఇవి లేకుంటే వంట రుచి రుచి అసంపూర్ణంగా ఉంటుంది. అయితే, కొన్నిసార్లు ఉల్లిపాయలపై నల్ల మచ్చలు లేదా బూజు (ఫంగస్) కనిపిస్తుంటాయి. అలాంటి ఉల్లిపాయలు తినడం మీ ఆరోగ్యానికి హానికరం కావచ్చు అనే విషయం మీకు తెలుసా? అలాంటి ఉల్లిపాయలను వాడటం ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే, నల్ల మచ్చలు ఉన్న ఉల్లిపాయలు ఎందుకు వాడకూడదు? వాడితే ఏలాంటి ప్రభావాలు ఉంటాయి? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..

**చెడు ప్రభావం**

నల్ల మచ్చలు లేదా బూజు ఉన్న ఉల్లిపాయలను ఎప్పుడూ ఉపయోగించకూడదని నిపుణులు చెబుతున్నారు. దానిలో మైకోటాక్సిన్ అనే విషపదార్థాలు కలిగిన ఒక రకమైన టాక్సిన్ ఏర్పడుతుందని, ఇది శరీరంపై చెడు ప్రభావాన్ని చూపుతుందని హెచ్చరిస్తున్నారు. అలాంటి ఉల్లిపాయలు తినడం వల్ల ఫుడ్ అలెర్జీ, వాంతులు , విరేచనాలు, కడుపు నొప్పి వంటి సమస్యలు వస్తాయని చెబుతున్నారు. అంతేకాకుండా, క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు కూడా ఇది దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. అందువల్ల, అలాంటి ఉల్లిపాయలను కడిగి లేదా కట్ చేసి వాడటానికి బదులుగా, వాటిని నేరుగా పారవేయడమే మంచిదని సూచిస్తున్నారు.

**తాజా ఉల్లిపాయలను వాడండి**

ఎప్పుడూ తాజా, శుభ్రమైన ఉల్లిపాయలను ఉపయోగించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. తాజా ఉల్లిపాయలు తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వీటిలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి, గుండె ఆరోగ్యాన్ని కాపాడడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి, కొన్ని రకాల క్యాన్సర్లను నివారించడానికి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.

**నల్ల మచ్చలను ఎలా నివారించాలి?**

ఉల్లిపాయలపై నల్ల మచ్చలు లేదా ఫంగస్ రాకుండా నిరోధించడానికి వాటిని సరిగ్గా నిల్వ చేయడం చాలా ముఖ్యం . చాలా మంది ఉల్లిపాయలను పదే పదే కొనకుండా ఉండటానికి ఒకేసారి చాలా కొంటారు. దీనివల్ల నిల్వ చేసేటప్పుడు మచ్చలు, ఫంగస్ అభివృద్ధి చెందుతాయి. ఉల్లిపాయలను చల్లని ప్రదేశాలలో, ఫ్రిజ్‌లో లేదా తేమతో కూడిన ప్రదేశాలలో అస్సలు ఉంచవద్దు. వర్షాకాలంలో ఉల్లిపాయలలో ఫంగస్ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి, ఈ సీజన్‌లో మీ వినియోగానికి అనుగుణంగా ఉల్లిపాయలను కొనండి. తద్వారా అవి తాజాగా ఉంటాయి. మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి .

## మొక్కజొన్న కంకులు ఉడికించినవా.. కాల్చినవి తినాలా..



మొక్కజొన్నల కాలం వచ్చేసింది. వీటిలో పోషకాలు తెలియచేయండి. నిప్పులపై కాల్చినవి తింటే మంచిదా, ఉడికించినవా? ఈ పోషకాల్లో ఏమైనా తేడాలుంటాయా? వందగ్రాముల ఉడికించిన మొక్కజొన్న గింజల్లో దాదాపు వంద క్యాలరీలు ఉంటాయి. అన్ని రకాల ముడి ధాన్యాల్లానే మొక్కజొన్నలో కూడా పిండి పదార్థాలు అధికం. ఈ పిండిపదార్థాల్లో భాగంగానే కొంత చక్కెర కూడా మొక్కజొన్న గింజల్లో ఉంటుంది. అంతేకాదు మొక్కజొన్న గింజల్లో కొంతవరకు పీచుపదార్థం కూడా ఉంటుంది. మొక్క జొన్న పేలాల్లో కూడా పీచుపదార్థం ఉంటుంది. బీ3, బీ5, బీ6, బీ9 మొదలైన విటమిన్లు, పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్, జింక్ లాంటి ఖనిజాలు మొక్కజొన్న గింజలో, పేలాల్లోనూ లభిస్తాయి. అధిక పిండి పదార్థాలు ఉండడం వలన మధుమేహం ఉన్నవారు వివిధ రకాల ధాన్యాలతో పాటు మొక్కజొన్నను పరిమిత మోతాదులోనే తీసుకోవాలి. మొక్కజొన్నలో ఉండే ల్యూటిన్, జియాగ్జాన్థిన్ అనే యాంటీఆక్సిడెంట్స్ కంటి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మొక్కజొన్న కంకులను తక్కువ నీటిలో ఆవిరిపై ఉడికిస్తే వాటిలోని పోషకాలకు ఎక్కువ నష్టం కలగకుండా చూసుకోవచ్చు. ఒకవేళ బొగ్గులపై లేదా మంటలో నేరుగా కాల్చి నట్టయితే ఎక్కువ కాలినా లేదంటే కొద్దిగా మాడినా ఆ గింజలను పక్కకు తీసేసి మిగిలినవి తినడం మంచిది. మాడిన గింజల్లో క్యాన్సర్ కారక పదార్థాలు ఉండే అవకాశం ఎక్కువ.

## మీ ఇంటిని ఎప్పుడూ ఫ్రెష్ గా ఉంచాలంటే.. ఈ టిప్స్ ట్రై చేయండి..!



వంటగదిలో చెత్త డబ్బా శుభ్రంగా లేకపోతే దుర్వాసన ఇంటి నిండా వ్యాపిస్తుంది. ముఖ్యంగా తడి చెత్త వల్ల వచ్చే వాసన చాలా ఇబ్బంది పెడుతుంది. కానీ భయపడాల్సిన పని లేదు. ఇంట్లోనే సులువుగా దొరికే కొన్ని చిట్కాలతో ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. ఈ చిట్కాలు మీ వంటగదిని శుభ్రంగా, సువాసనతో ఉంచడానికి సహాయపడతాయి. వంటగదిలో చెత్త డబ్బా శుభ్రంగా లేకపోతే.. దాని వాసన ఇల్లంతా పాకే ప్రమాదం ఉంది. ముఖ్యంగా తడి చెత్త, కూరగాయల తొక్కలు, టీ పొడి లాంటివి ఎక్కువసేపు ఉండిపోతే భయంకరమైన దుర్వాసన వస్తుంది. అందువల్ల వంటగదిలో శుభ్రతను కాపాడుకోవడం చాలా అవసరం.

**చెత్తను రోజూ తీసేయండి**

తడి చెత్తను ఒకరోజు కంటే ఎక్కువ చెత్త డబ్బాలో ఉంచితే అది పాడై, దుర్వాసన రావడం మొదలవుతుంది. కాబట్టి ప్రతిరోజూ ఒకసారి చెత్తను తీసేయడం అలవాటు చేసుకోవాలి. అలాగే చెత్త డబ్బా మూత తెరిచి ఉంచితే వాసన వ్యాపిస్తుంది. కాబట్టి మూతను ఎప్పుడూ మూసి ఉంచడం మంచిది.

**వారానికోసారి మస్ట్**

చెత్తను తీసేయడం మాత్రమే సరిపోదు. చెత్త డబ్బాను కూడా వారానికి కనీసం ఒకసారి శుభ్రంగా కడగాలి. గోరువెచ్చటి నీటిలో కొద్దిగా వెనిగర్, డిష్ వాష్ లిక్విడ్ కలిపి ఆ నీటితో చెత్త డబ్బా పూర్తిగా కడగండి. ఇలా చేయడం వల్ల దుర్వాసన పోతుంది.

**పేపర్ తో తేమకు చెక్**

చెత్త డబ్బాలో తడి పదార్థాల తేమను పీల్చుకోవడానికి.. డబ్బా అడుగున పాత వార్తాపత్రిక లేదా బ్రౌన్ షీట్ కాగితాన్ని పరచండి. దీని పైన పాలిథిన్ కవర్ వేసి ఆ తర్వాత చెత్తను వేయండి. ఇది చెత్తలోని తేమను లాక్కొని.. నెమ్మదిగా ఆరిపోయేలా చేస్తుంది.

**బేకింగ్ సోడాతో దుర్వాసనకు చెక్**

ప్రతిసారి చెత్త వేసే ముందు చెత్త డబ్బా అడుగున 1 నుంచి 2 స్పూన్ల బేకింగ్ సోడాను చల్లండి. ఇది తేమను గ్రహించి.. దుర్వాసన రాకుండా ఆపుతుంది. సులభంగా దొరికే ఇది.. వంటగదిలో మంచి వాసన ఉండేలా చేస్తుంది.

# మీ ప్రేమాదరణలకు ధన్యవాదాలు





ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జులై 19న విశాఖపట్నంలో నిర్వహించిన తలసేమియా అవగాహన ర్యాలీ ప్రజల్లో నూతన చైతన్యాన్ని నింపింది. తలసేమియా అనేది ఓ మానవీయ సమస్య. ఈ వ్యాధి బాధితులకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో మా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన తలసేమియా ర్యాలీ, అత్యంత స్ఫూర్తిదాయకంగా, ప్రజల మనసులను తాకేలా విజయవంతంగా ముగిసింది. ఒక సామాజిక బాధ్యతగా, తలసేమియా వంటి జెనెటిక్ వ్యాధిపై అవగాహన పెంపొందించాలన్న లక్ష్యంతో నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు, యువత, మహిళలు, డాక్టర్లు, సామాజిక సేవా కార్యకర్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం హర్షణీయం. ఇది మానవతా విలువలకు అద్దం పట్టే ఘట్టం. నిజమైన సామాజిక మార్పు అవగాహన నుంచే ప్రారంభమవుతుంది. ఈ అవగాహన ర్యాలీలో పాల్గొన్నవారు చూపిన సంఘీభావం, సహకారం తలసేమియా బాధితులకు ఒక ఆశాకిరణం అవుతుంది.

జాతీయ స్థాయిలో ఉన్న తలసేమియా బాధితుల సంఖ్య చూస్తే, ఒక నిజమైన అవగాహన ఉద్యమం ఎంత అవసరమో అర్థమవుతుంది. కేవలం చికిత్స ద్వారా కాకుండా ముందస్తు పరీక్షల ద్వారా కూడా నివారించదగిన వ్యాధి తలసేమియా. దీనిపై సామాజికంగా చైతన్యం కలిగించాలన్న ఆవశ్యకతను ఎన్టీఆర్ ట్రస్ట్ గుర్తించి, ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. మా బ్లడ్ బ్యాంక్‌లో చాలామంది అమ్మలు చిన్న పిల్లలను పెట్టుకొని వేచి ఉండేవారు. మీరంతా ఇక్కడ ఎందుకు ఉన్నారని నేను వారిని ప్రశ్నించాను. మా పిల్లలకు బ్లడ్ అవసరం, మాకు ఖర్చు అవుతుంది, అది మేం భరించలేం, తలసేమియా వ్యాధికి మీరు బ్లడ్, మందులు ఏమైనా సప్లై చెయ్యగలరా అని అడిగేవారు. అక్కడ నుంచి పుట్టుకొచ్చింది తలసేమియా పిల్లలను ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆదుకోవాలన్న ఆలోచన. ఈ ట్రస్ట్ ద్వారా ఒక్క తలసేమియా వ్యాధికి మాత్రమే కాదు, పేద ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఇప్పటివరకు 8 లక్షల మందికి పైగా రక్తం అందించాం. ఆరోగ్య శిబిరాలు నిర్మించి, సంజీవిని క్లినిక్‌ల ద్వారా లక్షలాది మందికి ఆరోగ్య సేవలు అందిస్తున్నాం. తలసేమియా అనేది జన్యుపరమైన రక్త సంబంధిత వ్యాధి. పిల్లల్లో ఎక్కువగా కనిపించే తీవ్రమైన రక్తహీనత. శరీరంలో హిమోగ్లోబిన్ ఉత్పత్తి సమర్థంగా లేని కారణంగా, ఈ వ్యాధిగ్రస్తులకు తరచూ రక్తం ఇవ్వాల్సి ఉంటుంది. తల్లిదండ్రులు తలసేమియా క్యారియర్స్‌గా ఉన్నప్పుడే, శిశువుకు ఈ వ్యాధి వచ్చే ప్రమాదం ఉంటుంది. ఇది నిర్ధారణ చేసే మార్గాలు ఉన్నప్పటికీ, అవగాహన లేకపోవడం వల్ల ఇది వ్యాప్తి చెందుతోంది. తలసేమియాను చిన్న పరీక్షతో నిర్ధారించవచ్చు. ఈ వ్యాధిని నిరోధించేందుకు అవసరమైన జాగ్రత్తలు తెలియచేయడమే విశాఖలో నిర్వహించిన ఈ ర్యాలీ ఉద్దేశ్యం. తలసేమియా రోగులకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ లాభాపేక్షలేని ప్రాతిపదికతో కీలకమైన సహాయాన్ని అందిస్తోంది. హైదరాబాద్‌లో 25 ప్రత్యేక బెడ్స్‌తో తలసేమియా కేర్ సెంటర్‌ను నిర్వహిస్తోంది. మా ట్రస్టు బ్లడ్ షీల్డ్ ప్రోగ్రామ్ ఆర్థికంగా వెనుకబడిన తలసేమియా రోగులకు సురక్షితమైన రక్తం, ఫిల్టర్స్, మందులను ఉచితంగా అందిస్తుంది. ఇది పేదలు, అవసరమైన వారికి 81,610 యూనిట్లను ఇప్పటికే జారీ చేసింది. తలసేమియా బారిన పడిన పిల్లలకు సంవత్సరానికి ఒక బిడ్డకు అయ్యే ఖర్చు వివరాలు పరిశీలిస్తే రక్త యూనిట్ల ధర రూ.51,000బీ ల్యూకోఫిల్టర్ ఖర్చు రూ.26,000బీ మందులు రూ.84,000బీ విటమిన్ సప్లిమెంట్లు రూ.20,000బీ వైద్య పరీక్ష ఖర్చు రూ. 32,000బీ ఇతరాలు (రవాణా, ఆహారం మొదలైనవి) రూ.37,000. సంవత్సరానికి సుమారుగా మొత్తం ఖర్చు రూ.2,50,000 అవుతుంది. ప్రతి తలసేమియా రోగికి సంవత్సరానికి 17 సార్లు రక్తమార్పిడి చేయాలి. ఈ పరిస్థితిని అధిగమించడానికి సాధారణ ప్రజలలో అవగాహన పెంచడం తప్పనిసరి. రేపటి తరాలకు ఆరోగ్యకరమైన జీవితం అందించాలన్నదే మా ఎన్టీఆర్ ట్రస్ట్ ధ్యేయం. ఎన్టీఆర్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రజలు చూపిన ఆదరణ, మాకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చింది. 'రక్తదానంప్రాణదానం' అనే సందేశంతో ముందుకు పోతూ ప్రతి జీవితం విలువైనదని గుర్తు చేస్తూ ఈ జ్ఞాపకాలను చిరకాలం మన హృదయంలో నిలుపుకొందాం. విశాఖ ఒక సముద్రతీర నగరం మాత్రమే కాదు, సమాజాన్ని ప్రేమించే హృదయాలతో నిండిన ప్రదేశం కూడా. తలసేమియా అవగాహనా ర్యాలీ విజయవంతం కావడానికి సహకరించిన వారందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను

# పీఎం కిసాన్ రైతులందరికీ ఇవ్వాలి



భారతదేశంలో వ్యవసాయ రంగం దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా సాయం అందిస్తున్నా, ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులకు పెట్టుబడి, సాగుకు అయ్యే ఖర్చు, శ్రమను తీసివేస్తే మిగిలేది చాలా తక్కువ. సకాలంలో వర్షాలు లేకపోవడం, ఉంటే అతివృష్టి లేకుంటే అనావృష్టి, నకిలీ విత్తనాలు, ఎరువులు, గిట్టుబాటు ధర లేనప్పుడు చిన్న, సన్నకారు రైతులకు పంటను నిల్వ చేసుకునే వెసులుబాటు లేకపోవడం, దళారీ వ్యవస్థ... మొదలైన కారణాల వల్ల రైతులకు వ్యవసాయం లాభసాటిగా లేదు. వారు అప్పుల ఊబిలో కూరుకుపోయి, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతే రాజు అంటూ సంక్షేమ పథకాలెన్ని తెచ్చినా క్షేత్ర స్థాయి అమలులో లోపాల వల్ల రైతులకు జరగాల్సిన న్యాయం జరగడం లేదు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 2019 నుంచి దేశంలో ఉన్న రైతులందరికీ భూ కమతం, విస్తీర్ణంతో సంబంధం లేకుండా, వ్యవసాయ అవసరాల నిమిత్తం ఏడాదికి ఆరువేల రూపాయల్ని మూడు విడతల్లో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా ఇస్తోంది. అయితే 2019 జనవరి 31 వరకు పట్టాదారు పాసు పుస్తకాలున్న రైతులకు మాత్రమే ఈ సాయం అందుతోంది. ఆ తరువాత వ్యవసాయ భూమి అమ్మకాలు, కొనుగోళ్లు జరిగిన వారికిబీ వారసత్వంగా యాజమాన్య హక్కులు బదిలీ అయ్యి కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు వచ్చిన వారికీ ఈ సాయం అందట్లేదు. స్థానిక వ్యవసాయ శాఖ అధికారుల్ని రైతులు సంప్రదిస్తే, పీఎం కిసాన్ సమ్మాన్ వెబ్‌సైట్‌లో కటాఫ్ తేదీ 2019 ఫిబ్రవరి వరకు మాత్రమే ఉందని చెబుతున్నారు. కటాఫ్ తేదీ తర్వాత భూమి యాజమాన్య హక్కులు బదిలీ అయిన వారికి ఎప్పుడు అవకాశం ఇస్తారో తెలియదు. తెలంగాణలో దాదాపు పది ఎకరాల లోపు ఉన్న రైతులు దాదాపు 95 శాతమని ఏటా విడుదల చేసే తెలంగాణ సామాజిక, ఆర్థిక ముఖచిత్రం ద్వారా తెలుస్తోంది. రాష్ట్ర సగటు భూ కమతం 0.89 హెక్టార్లు (దాదాపు రెండు ఎకరాలు). తెలంగాణలో 70 లక్షల మంది రైతులున్నారు, వీరిలో ఐదు ఎకరాల లోపు ఉన్న చిన్న, సన్నకారు రైతులు 63 లక్షల మంది. రాష్ట్రంలో పీఎం కిసాన్ సాయం అందే రైతుల సంఖ్య ఏటా తగ్గుతూ వస్తోంది. 2020లో దాదాపు 37 లక్షల మంది రైతులు ఈ పథకంలో లబ్ధిదారులుగా ఉంటే, 2024 నాటికి అది 31 లక్షలకు తగ్గింది. భూమి యాజమాన్య హక్కులు బదిలీ కావడం, కొత్తగా పాసు పుస్తకాలు రావడం ఈ తగ్గుదలకు కారణం. కటాఫ్ తేదీని పెంచుతారని పలుమార్లు వార్తలు వచ్చినా ఆరేళ్లుగా పెంచలేదు. ఈ మధ్యే రైతులందరికీ కేంద్ర ప్రభుత్వం పథకాల అమలులో సౌలభ్యం కోసం విశిష్ట గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. దీని కోసం రైతులు తమ వివరాల్ని స్థానిక వ్యవసాయ శాఖ అధికారుల సహకారంతో నమోదు చేసుకోవాలి. తెలంగాణలో ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాతైనా కటాఫ్ తేదీని పెంచి, కొత్త రైతులకు అవకాశం కల్పించాలి. ఈ ఏడాది జనవరిలో పీఎం కిసాన్ సాయం పెంచుతున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ బడ్జెట్‌లో దీని కోసం తగినన్ని నిధులు కేటాయించలేదు. ఏడాదికి ఆరువేల రూపాయలు, అదీ మూడు విడతల్లో అంటే రైతుల అవసరాలు ఎలా తీరుతాయి? ఈ సాయాన్ని ఏడాదికి రూ.12,000 వరకు పెంచాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కార్పొరేట్ పారిశ్రామికవేత్తలకు ఇచ్చే రాయితీలతో పోల్చితే రైతులకు చేసే సాయం చాలా స్వల్పం. కరోనా మహమ్మారి విలయ తాండవం చేసినపుడు, 2020-21 ఆర్థిక సంవత్సరంలో పారిశ్రామిక, సేవా రంగాల్లో తక్కువ వృద్ధిరేటు నమోదైంది. అప్పుడు భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలిచింది వ్యవసాయ రంగమే. ఇప్పటికీ దేశ జనాభాలో సగభాగం వ్యవసాయంలో ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నారు. వీరి వల్లనే ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన మన దేశానికి సరిపడా ఆహారధాన్యాలు అందుతున్నాయి. దీంతో పాటు బయటి దేశాలకు ఎగుమతి కూడా చేయగలుగుతున్నాం. అన్నం పెట్టే రైతులు చేసే వ్యవసాయానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాయం చేస్తేనే దేశానికి శ్రేయోదాయకం.

# ఒక్క మాటంటే సరిపోతుంది గదా!



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సాహసం చాలా ఎక్కువనటంలో, మాటల ఉధృతి ఎక్కువనటంలో, మనసులో ఏ మాట ఉన్నా నిస్సంకోచంగా బయటకు అంటారనటంలో ఎటువంటి సందేహం లేదు. తను ముఖ్యమంత్రి కాకముందు ఈ విషయాలు రాష్ట్ర ప్రజలకు గాని, పొరుగునే గల మరొక తెలుగు రాష్ట్రం ఏపీ ప్రజలకు గాని ఎంతమాత్రం తెలియవు. ఈ ఏడాదిన్నరలో తను నానాటికి విజృంభిస్తున్న తీరుతో ఆయన భాషా సంస్కృతులు, సంస్కారం పెరిగిన తీరు ఎటువంటివో అందరికీ ఇప్పటికే అర్థమైపోయాయి. వీటన్నింటి మధ్య ఆయన తన గురించి మరొక మాట చెప్తే కొన్ని విషయాలు పరిష్కారం అవుతాయనిపిస్తున్నది. అది 'అవును నేను అబద్ధాల కోరునే' అని సహజమైన ధైర్యంతో నిజాయితీగా ప్రకటించటం.ముఖ్యమంత్రి అయిన ఏడాదిన్నరకాలంలో గానీ, అంతకుముందు పీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికలు గెలిచేందుకు ఎన్నికల ప్రచారం జరిపిన మాసాలలో గానీ ఆయన మొత్తం ఎన్ని అబద్ధాలు చెప్పి ఉంటారు? చెప్పిన అబద్ధాలనే మళ్లీ మళ్లీ ఎన్ని సార్లు చెప్పి ఉంటారు? అవి అబద్ధాలని ప్రజలు కొన్నిసార్లు వెంటనే గ్రహించలేకపోయినా, గ్రహించిన తర్వాత కూడా, అవే అబద్ధాలను అంతే నిర్భీతిగా చెప్పినవి ఎన్ని ఉండొచ్చు? అన్నీ కాకున్నా కనీసం కొన్నింటిని 'అబద్ధాలు, అబద్ధాలు' అని ప్రజలు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నా, లెక్కచెయక మళ్లీ మళ్లీ చెప్పిన అబద్ధాలు ఏమై ఉంటాయి? వాటిలో ఈ తేదీ వరకు కూడా ఇంకా చెప్తున్నవేమిటి? మొదటినుంచి గల అబద్ధాలకు కొత్తగా తోడవుతున్నవేమిటి? ఈ విషయాలన్నింటిని ప్రజలు ఎట్లా తీసుకుంటున్నారన్నది అట్లుంచి ముఖ్యమంత్రి సహచర మంత్రులు, తన పార్టీ వారు ఏమి ఆలోచిస్తుండవచ్చు? రాష్ట్ర కాంగ్రెస్ పరిశీలకురాలిగా నియమితురాలైన మీనాక్షి నటరాజన్ అనే అసమర్థ సజ్జనురాలి దృష్టికి ఈ విషయాలు వచ్చి ఉంటాయా? సిసలైన గాంధేయవాది అనే ప్రచారం గల ఆమె 'అసత్యం ఒక పాతకం' అని చెప్పిన గాంధీజీ మాట ప్రకారం, తమ ముఖ్యమంత్రి 'అసత్య పరంపర' గురించి ఏమనుకుంటుండవచ్చు? ఆయనను ఇది వలదని ఏమైనా వారించి ఉంటారా? పరిస్థితిని ఏఐసీసీ నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లి ఉండవచ్చునా? అదేమీ ఎంతమాత్రం జరిగినట్టు లేదు. జరిగితే రేవంత్ రెడ్డి అసత్యాలు, అసభ్య దూషణలు పూర్తిగా మానకున్నా కనీసం నానాటికి ఈ విధంగా రెచ్చిపోయి ఉండేవికావు. దురదృష్టవశాత్తు, పైన అనుకున్నవిధమైన తన అబద్ధాల మొత్తం జాబితాను ఎవరూ మొదటినుంచి లెక్కలుకట్టి రాస్తున్నట్టు లేదు. అదేవిధంగా తన అసభ్యమైన, అనాగరికమైన మాటలను. పాత పత్రికల ఫైళ్లు తిరగవేసి ఇప్పటికైనా తయారుచేయటం అవసరం. వాటిని పెద్ద వ్యాఖ్యానాలు ఏమి లేకుండా ఇంగ్లీషు, హిందీ భాషల్లోకి కూడా అనువాదం చేసి, ప్రచురించి, ఢిల్లీలో అన్ని పార్టీల వారికి, అధికారులకు, మీడియాకు పంపిణీ చేయాలి. దేశ రాజకీయ చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రి కూడా ఇంతగా పతనమై మాట్లాడని, వ్యవహరించని తీరు ఎటువంటిదో అందరికీ తెలియాలి. తెలంగాణకు దేశస్థాయిలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నది. అది రైతాంగ పోరాటం కాలం నుంచి మొదలై ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాలం మీదుగా, ఆ తర్వాత సాధించిన అభివృద్ధిని ఆలంబన చేసుకుంటూ సాగింది. అటువంటి రాష్ట్రానికి ఇటువంటి ముఖ్యమంత్రి అని తెలిసి, అప్పుడు అందరు ముక్కున వేలు వేసుకోగలరు. సోనియా, రాహుల్, ఖర్గేలకు అప్పటికైనా కండ్లు తెరుచుకొని ఈ పెద్దమనిషిని అదుపు చేయగలరని ఆశించాలి. జాతీయస్థాయిలో రేవంత్ రెడ్డి ప్రతిష్ఠ ఆయన 'బీహార్ డీఎన్ఏ' అన్ననాటి నుంచి మొదలైంది. ఈ టెక్నాలజీ యుగంలో అన్నీ నిమిషాలలో వ్యాపించిపోతాయి. 'తోటకూర కాడనే' అన్నట్లు ఆయనను కాంగ్రెస్ నాయకత్వం అప్పుడే నియంత్రించి ఉంటే పరిస్థితి ఇట్లా ఉండేది కాదు. ఆ నాయకత్వం కూడా ఎంత బలహీనంగా మారిందంటే, వారికిప్పుడు కేంద్ర అధికారం ఎట్లాగూ పగటి కలే గనుక, కనీసం వీలైనన్ని రాష్ట్రాల్లో అధికారం నెరపటం, పార్టీ అవసరాల కోసం నిధులు తెప్పించుకోవటం మాత్రమే దృష్టిలో ఉన్నాయి కనుక రేవంత రెడ్డికి ఎదురులేదు.

చివరకు వెళ్లారు. కానీ అందులో అబద్ధం లేదు. అందులో ఉన్నది తెలంగాణ ప్రజలను వంచించడం మాత్రమే. మరి సిసలైన అబద్ధం ఎక్కడ ఉంది? ఢిల్లీ అజెండాలో బనకచర్ల అంశమే మొదటిది అయినా, అందుగురించి చర్చలు జరిగినా, ఆ విషయమై కమిటీ కూడా వేసినా, కమిటీ వేసినట్లు ఆంధ్ర మంత్రి బయట స్పష్టంగా చెప్పినా, కమిటీ నియామకానికి తను కూడా అంగీకరించినా, ఆ కమిటీ ఏం చెప్తే అట్లా చేస్తామని ఒప్పుకొని వచ్చినా,బయటకు వచ్చి మీడియాతో అసలు బనకచర్ల మాటే రాలేదనటం. అక్కడ ఉంది అబద్ధం. బరితెగించిన భయంకరపు వంచన. మనకు తలతిరిగిపోయే మరొక అబద్ధం, ఆ మరునాడు మీడియాతో ముచ్చటిస్తూ బనకచర్ల సహా అన్ని అంశాలపై కమిటీ వేస్తున్నట్టు చెప్పటం. బహుశా ఈ రెండవదానిని సాంకేతికంగా అబద్ధమనలేము. క్షమించాలి. దానిని తాను మొదట చెప్పింది అబద్ధమని ఒప్పుకోవటమనాలి. అట్లా 24 గంటలు తిరిగేసరికి ఒప్పుకున్నందుకు తన నిజాయితీని, ధైర్యాన్ని అభినందించాలి.


కానీ, మొదటి అబద్ధపు మాటేమిటి? నిజాలేమిటో అందరికి కండ్లెదుట కనిపిస్తున్నా అబద్ధాలు ఆడవలసిన అగత్యం ఏమి వచ్చింది? నిజానికి ఏమీ లేదు. ఆయన ఇప్పుడు, సమస్యలపై చర్చలు జరిపితే తప్పేమిటని, వివాదాలను పరిష్కరించుకోవద్దా అని, ఏపీ పొరుగు రాష్ట్రం కదా అని, వివాదాలు తేలితే తెలంగాణకు ఎంతో ఉపయోగమని, కేంద్రం పిలిస్తే పోకుండా ఎట్లా ఉంటామని ఎంతో తార్కికమైన ప్రశ్నలు వేస్తున్నారు. ఆ తర్కంలో పొరపాటు ఎంతమాత్రం లేదు. ఇది మొదట కూడా ఉండిన తర్కమే. ఆయన ఆ తర్కం మొదటనే చేసి, ఆ కారణాల వల్ల బనకచర్ల చర్చలకు వెళు న్నట్లు మొదటనే చెప్పవలసింది కదా? కానీ, ఆ అంశం అజెండాలో ఉంటే చర్చలకు పోయే ప్రసక్తే లేదని కరాకండిగా ఎందుకు ప్రకటించినట్టు? స్పష్టత లేకనా? నిజాయితీతో కూడిన వైఖరి లేకనా? నిజాయితీ లేని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకా? ఆంధ్ర అనుకూలపు మొగ్గు గల నీటిపారుదల సలహాదారు బోల్తా కొట్టించినందుకా?ఈ హామీల అమలు అబద్ధాల మాట అట్లుంచి ఇందులోని చమత్కారాన్ని గమనించాలి. మ్యానిఫెస్టో చెప్పింది మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలని. జటప్రోలులో రేవంత్ రెడ్డి అంటున్నది రెండున్నరేండ్ల పాలన పూర్తయ్యేసరికి 1 (అక్షరాల ఒకటి) లక్ష అని. మళ్లీ బనకచర్లకు వద్దాం. ఒకవైపు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలంగాణకు నీళ్ల విషయంలోనే గాక అనేక నష్టాలు చేస్తుండగా, అదే జటప్రోలు సభలో రేవంత్ రెడ్డి తనను ఈ ప్రాంతానికి ఎన్నెన్నో మేళ్లు చేశారాంటూ ఆకాశానికెత్తారు. ఇంకా ఫలానాది చేయండంటూ వినతిపత్రం ఒకటి సమర్పించారు. ఆ కోర్కెలు చేయకపోతే పోరాటం ఎట్లా చేయాలో తనకు తెలుసునట. ఇదంతా ఢిల్లీలో 'బనకచర్ల సరెండర్ నుంచి తెలంగాణ ప్రజల దృష్టిని మళ్లించే నాటకమని అందరికీ అర్థమవుతున్నదే. అందుకు షరామామూలుగా ప్రత్యర్థులపై, తన వైఫల్యాలను ఎత్తిచూపేవారిపై అసత్యపు దూషణలు సరేసరి. ఈ ఏడాదిన్నరలో తన తీరును పరిశీలించగా ఒకటనిపిస్తున్నది. ఆయన అబద్ధాలు, దూషణలు మామూలు సమయంలో మామూలు స్థాయిలో ఉంటాయి. అబద్ధపు వైఫల్యాలు బయటపడి ఒత్తిడికి గురైనప్పుడు మామూలుకన్న పైస్థాయికి చేరుతాయి. వత్తిడి పెరిగిన కొద్దీ అసాధారణ స్థాయికి పెరుగుతుంటాయి. తన స్వరం కూడా అందుకు అనుగుణంగా పైకి పోతుంది. మాటలు ఏకే-47 వలె పేలుతుంటాయి. ఆయా అనుపాతాలను గ్రాఫ్‌లుగా గీయగలిగితే ఇది బాగా అర్థమవుతుంది. బనకచర్ల వరుస అబద్ధాల తర్వాత శుక్రవారం నాడు జటప్రోలు గ్రాఫ్ ఆ మూడవది అయిన అసాధారణ స్థాయిలోనే తోచింది. ఆయన ఈ శ్రమలన్నీ పడటం కన్న, మొదట అనుకున్నట్టు, 'అవును నేను అబద్ధాల కోరునే' అని ఒక్క మాట ధైర్యం చేసి నిజాయితీగా అనివేస్తే తనకు, ప్రజలకు అనేక సమస్యలు తీరుతాయి గదా.

## తిరుమల భక్తులకు ముఖ్య గమనిక.. అందుబాటులోకి శ్రీవారి మొబైల్స్.. దక్కించుకోండిలా..!!



ఈ-వేలంలో వీటిలో కార్బన్, ఎల్ వై ఎఫ్, నోకియా, శాంసంగ్, లావా, ఐటెల్, లెనోవా, ఫిలిప్స్, ఎల్.జి.సాంసుయ్, ఒప్పో, పోకో, ఏసర్, పానా సోనిక్, హానర్, వన్ ప్లస్, బ్లాక్ బెర్రీ, జియోనీ, మైక్రో సాఫ్ట్ , ఆసస్ , కూల్ పాడ్, హెచ్.టి.సి, మోటోరోలా, టెక్నో, ఇంఫినిక్స్, రియల్ మీ, హువాయ్, సెల్కన్, వినో, మైక్రో మాక్స్ మరియు ఇతర మొబైల్ ఫోన్లు . 25180, 25181, 25182, 25183 ఆన్ లైన్ లో ఈ వేలం వేయనున్నారు' ఈ మేరకు టీటీడీ వివరాలు వెల్లడించింది. మరిన్ని వివరాల కోసం టీటీడీ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. తిరుమల వెంకన్న భక్తులకు ఇది ఒక రకమైన శుభవార్త అనే చెప్పాలి. ఎందుకంటే.. శ్రీవారి మొబైల్‌ఫోన్స్ దక్కించుకునే అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తోంది టీటీడీ. అదేంటని ఆశ్చర్యపోతున్నారా..? తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, ఇతర అనుబంధ ఆలయాల్లో స్వామివారికి భక్తులు కానుకలుగ ఆసమర్పించిన మొబైల్ ఫోన్లను భక్తుల కోసం వేలం వేయనున్నారు. ఆగష్టు 04వ తేదీ నుండి 05వ తేదీ వరకు టీటీడీలో ఆన్ లైన్ ద్వారా ఈ మొబైల్ ఫోన్లను ఈ వేలం (ఆన్ లైన్) వేయనున్నారు. ఇందులో ఉపయోగించినవి, పాక్షికంగా దెబ్బతిన్న (73) లాట్ల మొబైల్ ఫోన్లను విక్రయించనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఈ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ ద్వారా టీటీడీ మొబైల్ ఫోన్లను ఈ-వేలానికి ఉంచనుంది.. ఈ-వేలంలో వీటిలో కార్బన్, ఎల్ వై ఎఫ్, నోకియా, శాంసంగ్, లావా, ఐటెల్, లెనోవా, ఫిలిప్స్, ఎల్.జి.సాంసుయ్, ఒప్పో, పోకో, ఏసర్, పానా సోనిక్, హానర్, వన్ ప్లస్, బ్లాక్ బెర్రీ, జియోనీ, మైక్రో సాఫ్ట్ , ఆసస్ , కూల్ పాడ్, హెచ్.టి.సి, మోటోరోలా, టెక్నో, ఇంఫినిక్స్, రియల్ మీ, హువాయ్, సెల్కన్, వినో, మైక్రో మాక్స్ మరియు ఇతర మొబైల్ ఫోన్లు EA ID Nos. 25180, 25181, 25182, 25183 ఆన్ లైన్ లో ఈ వేలం వేయనున్నారు' ఈ మేరకు టీటీడీ వివరాలు వెల్లడించింది. మరిన్ని వివరాల కోసం టీటీడీ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. ఆసక్తి ఉన్నవారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఈ కొనుగోలు పోర్టల్ లో రిజిస్టర్ అయిన బిడ్డర్లు వేలంలో పాల్గొనడానికి అర్హులు. ఈ వేలానికి సంబంధించి ఇతర వివరాలకు స్థానిక జనరల్ మేనేజర్ ( వేలములు) / ఏఈవో ( వేలములు), టీటీడీ, హరేకృష్ణ మార్గ్, తిరుపతిలో https://konu-golu.ap.gov.in లేదా టీటీడీ వెబ్ సైట్ www.tirumala.org ýÑ<' 0877 2264429 ఫోన్ నెంబర్ ద్వారా గాని సంప్రదించగలరు' అని టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది

## చట్టబద్ధత లేకుండా దేశానికి ఆదర్శమా?



బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆది నుంచి అవలంబిస్తున్న వైఖరి అనుమానాస్పదంగా ఉన్నది. తన నిబద్ధతను చాటుకోవడంలో ఏనాడూ సఫలం కాలేదు. పైకి చెప్పేది ఒకటి లోపల చేసేది మరొకటి. 'కుల సర్వే చేయడంలో, 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలులో మా పద్ధతులు, మేము దేశానికి ఆదర్శం' అని ఢంకా బజాయించుకోవడం ఒకింత విస్మయం కలిగిస్తున్నది. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ సర్కారు అసలు రంగును సాధికారికంగా బయట పెట్టడమే లక్ష్యంగా, రాజ్యాంగ, న్యాయబద్ధ సోదాహరణలతో రేవంత్ ప్రభుత్వం తప్పిదాలను ఎత్తిచూపుతూ, బీసీ వర్గాల్లో చైతన్యం, రిజర్వేషన్ల సాధనకు సమాయత్తం దిశగా కార్యోన్ముఖులను చేయడమే ఈ వ్యాసం విస్తృతి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం శాసనసభ, మండలిలో రెండు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదింపజేసుకుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్వయంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఉద్దేశించి 'జాతీయ కులగణనలో తెలంగాణ మోడల్‌ను అనుసరించండి' అని సూచించారు. కానీ, ఇది నిజానికి మోడల్‌గా నిలబడదగిన విధానమా? తెలంగాణ ప్రభుత్వ విధానం శాస్త్రీయ ప్రమాణాలు పాటించినదా? న్యాయపరమైన భద్రత కల్పించినదా? అనే విషయాల్లో తీవ్రమైన సందేహాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలో రిజర్వేషన్ల ప్రక్రియ ఎలా జరిగిందో, అందులో ఎలాంటి లోపాలు ఉన్నాయో న్యాయపరంగా, ప్రజాస్వామ్యపరంగా, రాజ్యాంగపరంగా స్పష్టంగా విశ్లేషించడం ఈ వ్యాసం పరిధి. దేశం మొత్తానికి ఆదర్శంగా చెప్పుకొంటున్న రేవంత్ ప్రభుత్వం ముందు ఈ వాస్తవాలు తెలుసుకోవడం అనివార్యం. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం.. రిజర్వేషన్ల అమలుకు తప్పనిసరిగా ఈ అంశాలు ఉండాలి: 1. చట్టబద్ధమైన కమిషన్ నివేదిక 2. గణాంకపూర్వక డేటా 3. అసాధారణ పరిస్థితుల ఆధారాలు 4. అసెంబ్లీ సమీక్ష 5. సామాజిక సంప్రదింపులు. తెలంగాణ ప్రభుత్వం ఈ ఐదు అంశాల్లో ఒక్కదాన్ని కూడా పూర్తిగా చేయలేకపోయింది. బూసాని నేతృత్వంలోని డెడికేటెడ్ కమిషన్‌కు చట్టబద్ధత లేదు. %జశీఎఎఱంంఱశీఅ శీట ×అనబఱతీఎ ౣఽ, 1952,ౣతీఱఎ౹్రీవ% 340 ప్రకారం బూసాని కమిషన్ నియమించబడలేదు. స్వతంత్రత, శాస్త్రీయత, పారదర్శకత లేకుండా ఈ కమిషన్ పని చేసింది. ఈ కమిషన్ ఇచ్చిన నివేదికలను రాష్ట్ర చట్టసభల్లో టేబుల్ చేయలేదు. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి అభిప్రాయ సేకరణ జరపలేదు. ఇలాంటి ప్రధాన లోపాల ఆధారంగా రిజర్వేషన్ల బిల్లులు రూపొందించడమే పెద్ద సందేహానికి తావిస్తుంది. SEEEPC (Social, Educational, Economic, Employment, Political and Caste Survey) సర్వేను ప్రభుత్వం ప్రధాన ఆధారంగా చూపుతోంది. ప్రభుత్వ ప్రణాళిక విభాగం ద్వారా ఈ సర్వేను రాష్ట్రంలో నిర్వహించారు. ఇందుకు అధికారిక గెజిట్ ద్వారా సర్వే నిర్వహించలేదు. సర్వే ప్రశ్నావళిపై సీఎంలు, డిప్యూటీ సీఎంల ఫొటోలు ఉండటం నిష్పక్ష ప్రజాస్వామ్య ధోరణికి విరుద్ధం. వ్యక్తిగత, అభ్యంతరకర, గోప్యతకు భంగం కలిగించే ప్రశ్నలు సంధించారు. ప్రశ్నలకు నిర్దిష్ట ప్రాతిపదికలు లేవు. ఎలా నిర్వహించారన్న వివరాలు అర్థవంతంగా లేవు. శాస్త్రీయ పద్ధతులు అనుసరించలేదు. ప్రజల్లో నమ్మకం కలిగేలా సర్వే జరగలేదు. ఇలాంటి సర్వే డేటా ఆధారంగా తీసుకునే నిర్ణయాలు న్యాయస్థానాల ముందు నిలువవు. తెలంగాణ ప్రభుత్వ సర్వేకు బలమైన ప్రత్యామ్నాయంగా, తమిళనాడు రాష్ట్రం ఎలా వ్యవహరించిందో ఇప్పుడు చూద్దాం. 1982లో అక్కడ అంబశంకర్ అనే రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఆ కమిషన్‌లో నిపుణులైన 21 మంది సభ్యులను నియమించారు.అందుకే ఈ విధానం కోర్టులో కూడా నిలబడింది. ఈ పాఠం తెలంగాణ ప్రభుత్వం నేర్చుకోవలసింది. కానీ, తెలంగాణలో బూసాని కమిషన్ కొన్ని వారాల్లో నివేదిక ఇచ్చింది. ప్రభుత్వ ప్రణాళిక శాఖ సర్వే చేసింది. అసెంబ్లీకి నివేదిక సమర్పించలేదు. 9వ షెడ్యూల్ చేర్పు కోసం ప్రయత్నించలేదు. ఇదంతా చూస్తే, తెలంగాణ ప్రభుత్వం బలమైన చట్టబద్ధత కంటే ఎక్కువగా ప్రచారం పొందడానికే ప్రాధాన్యత ఇచ్చినట్టు స్పష్టమవుతుంది.

## షుగర్ ఉన్నవారికి మొక్కజొన్న మంచిదా? చెడ్డదా? నిపుణుల సూచన ఇదే..



వర్షాకాలంలో వేడి వేడి మొక్కజొన్న పొత్తులు తింటే ఆ థ్రిల్లే వేరంటారు ఆహార ప్రియులు. ఫైబర్, విటమిన్లు పుష్కలంగా ఉండే మొక్కజొన్న ఆరోగ్యానికి చాలా మంచిది. రుచిలో కాస్తంత తియ్యగా ఉండటం వల్ల మొక్కజొన్నను తినేందుకు డయాబెటిస్ రోగుల్లో చాలామంది భయపడుతుంటారు. ఇంతకీ, ఇది షుగర్ ఉన్నవారికి మంచిదా? చెడ్డదా? నిపుణులు ఏమంటున్నారు.. వర్షాకాలంలో వేడి వేడి మొక్కపొత్తులు ప్రతి ఒక్కరినీ ఆకర్షిస్తాయి. చిటపట చినుకులు కురిసే సమయంలో కాల్చిన మొక్కజొన్న కంకులు తింటే ఆ రుచే వేరంటారు ఫుడీస్. అందరికీ ఎంతగానో నచ్చే ఈ మొక్కజొన్న గింజలను సూప్, ఇతర వంటకాల్లోనూ తరచూ వేస్తుంటారు. అయితే, రుచిలో తియ్యగా ఉండటం వల్ల తినాలా? వద్దా? అనే సందేహం డయాబెటిస్ రోగుల్లో ఉండటం సహజమే. టేస్టీ అండ్ హెల్తీ ఫుడ్ అయిన మొక్కజొన్న తింట బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరుగుతాయా? ఎంత తినాలి? అనే ప్రశ్నలకు నిపుణుల సమాధానం ఇదే..

### షుగర్ ఉంటే మొక్కజొన్న తినొచ్చా?

డయాబెటిస్ ఉన్నవారికి మొక్కజొన్న తినకూడదనే రూలేం లేదు. మితంగా, సరైన విధంగా తింటే ఇది నిజంగా షుగర్ పేషెంట్లకు అద్భుతమైన ఆహారమని పోషకాహార నిపుణులు అంటున్నారు. ఇది ఫైబర్, అవసరమైన విటమిన్ సి, బి లు, ఖనిజాలు (మెగ్నీషియం, పొటాషియం) , యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. ఇందులోని ఫైబర్ కంటెంట్ గ్లూకోజ్ లెవల్స్ పెరగకుండా అడ్డుకుంటుంది. అయితే, సరైన పరిమాణంలో తినాలని గుర్తుంచుకోండి.

### మొక్కజొన్న ఎలా తినాలి?

ప్రాసెస్ చేసిన మొక్కజొన్న ఉత్పత్తులు లేదా తీపి మొక్కజొన్న వంటకాలను ఎంచుకునే బదులు తాజా మొక్కజొన్నను చేర్చుకోవడానికి ప్రయత్నించండి. వీటిని కాల్చుకుని తినవచ్చు. ఉడకబెట్టి తినవచ్చు. సలాడ్లు, సూపులు, లేదా కూరగాయలతో కలిపి తీసుకోవచ్చు.

## మనుషులను గుర్తుపట్టే జంతువుల గురించి మీకు తెలుసా..?

# మీరు నమ్మలేని ఆసక్తికరమైన విషయాలు మీకోసం..!







మనుషుల ముఖాలను గుర్తుపట్టే పవర్ మనకే కాదు.. ఇతర జీవులకూ ఉంటుంది. మనుషులు, కోతులు లాంటి ప్రాణులు ఈ స్కిల్ లో ఫేమస్ అనుకుంటే.. ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే కొన్ని నార్మల్ గా కనిపించే జంతువులు కూడా ఇదే టాలెంట్ ను కలిగి ఉంటాయి. ఇవి కేవలం రూపాన్ని గుర్తించడమే కాదు.. బిహేవియర్ ను కూడా గమనించి దానికి తగ్గట్టుగా రియాక్ట్ అవుతాయి. ఇంకో షాకింగ్ విషయం ఏంటంటే.. కొన్ని జీవులు ఈ ఇన్ఫర్మేషన్ ను ఇతరులతో కూడా షేర్ చేసుకుంటాయి.

గుర్రాలు అత్యంత తెలివైన జంతువులుగా పేరుపొందాయి. ఇవి గతంలో జరిగిన వాటిని గుర్తుంచుకుంటాయి. ఒకసారి చూసిన వ్యక్తిని మళ్లీ చూసినప్పుడు గుర్తుపట్టగలవు. ముఖాకృతులు, హావభావాల ఆధారంగా మనుషులపై ఒపీనియన్ ఏర్పరుచుకోవడంలో కూడా ఈ జంతువులు సత్తా చూపుతాయి.

వీటి గురించి చాలా మంది తక్కువ అంచనా వేస్తారు. కానీ మేకలు కూడా ఫోటోలను చూసి మనుషుల ముఖాలను గుర్తించగలవు. ముఖంలో ఉండే చేంజెస్‌ను గమనించి.. మంచి లేదా చెడు అనుభవాలను గుర్తుంచుకొని డిఫరెంట్ గా రియాక్ట్ అవుతాయి.

చేపలలో బ్రెయిన్ డెవలప్‌మెంట్ తక్కువగా ఉన్నప్పటికీ.. ట్రైనింగ్ తో ఇవి కూడా మనుషులను గుర్తుపట్టగలవు. కొన్ని ఎక్స్‌పెరిమెంట్స్ లో చేపలు ఒకే వ్యక్తిని మళ్ళీ చూసినప్పుడు గుర్తుపట్టినట్లు తెలిసింది. ఇది చేపల గుర్తింపు సామర్థ్యాన్ని క్లియర్ గా చూపిస్తుంది.

చిన్న జీవులుగా కనిపించే తేనెటీగలు సూపర్ యాక్టివ్ గా ఉంటాయి. వీటికి బ్రెయిన్ చిన్నదే అయినా.. రంగులు, ఆకారాలను గుర్తించే శక్తి ఎక్కువగా ఉంటుంది. కొన్ని స్టడీస్ ప్రకారం.. ఇవి వ్యక్తుల ముఖాల్లోని లక్షణాలను గుర్తించి వేరు చేసుకోవచ్చు.

కాకులు, కొంగలు లాంటి పక్షులు అత్యంత తెలివైన జీవులుగా గుర్తించబడ్డాయి. ఇవి కేవలం మనిషి ముఖాన్ని గుర్తించడమే కాదు.. అతని బిహేవియర్, ఎమోషనల్ రియాక్షన్స్ ను కూడా గుర్తిస్తాయి. వాటి దగ్గర జ్ఞాపకశక్తి బలంగా ఉండటంతో.. గత అనుభవాల్ని గుర్తుపెట్టుకుని అవసరమైతే ఆ ఇన్ఫర్మేషన్ ను తమ గ్రూప్ లో ఇతర పక్షులతో షేర్ చేసుకుంటాయి.

# పచ్చి బాదంపప్పు తింటే అనారోగ్యం మీ చెంతనే.. దూరం పెట్టాల్సిందే..







ప్రతి ఒక్కరూ బాదం పప్పును రకరకాలుగా తీసుకుంటారు. చాలా మంది పచ్చిగా తింటారు, కొందరు నానబెట్టి తినడానికి ఇష్టపడతారు. బాదంపప్పులో విటమిన్ ఇ, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్, ప్రొటీన్స్, డైటరీ ఫైబర్ ఉంటాయి. పచ్చి బాదంపప్పును సమతుల్య పరిమాణంలో తింటే ప్రయోజనకరంగా ఉంటుంది, కానీ దానిని అధికంగా తీసుకోవడం 4 విధాలుగా హానికరం. మరి అవేంటో ఇప్పుడు చూద్దాం..

పోషకాల శోషణలో ఇబ్బందులు.. పచ్చి బాదం పప్పులను ఎక్కువగా తినడం వల్ల మన శరీరం కొన్ని రకాల పోషకాలు గ్రహించలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఎందుకంటే ఆకుపచ్చ బాదంలో టానిన్ ఉంటుంది. ఇది మన జీవక్రియకు ఆటంకం కలిగిస్తుంది.

కాలేయానికి నష్టం.. పచ్చి బాదం పప్పులను ఎక్కువగా తింటే జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది. కాలేయంపైనా ప్రభావం పడుతుంది. ఎసిడిటీ వంటి సమస్యలు తలెత్తుతాయి. కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి.

మైగ్రేన్ ఉన్నవారు తినొద్దు.. మైగ్రేన్‌తో బాధపడేవారు పచ్చి బాదం ఎక్కువగా తినకూడదు. ఒకవేళ ఎక్కువగా తింటే ఆ సమస్య మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. బాదం పప్పులో అనేక సమ్మేళనాలు ఉంటాయి. దీని కారణంగా శరీరంలో అనేక రసాయన ప్రతిచర్యలు జరుగుతాయి. అందుకే పచ్చి బాదం పప్పును తినొద్దని వైద్యులు కూడా సూచిస్తారు.

కిడ్నీ సమస్యలు.. బాదం పప్పు అతిగా తింటే.. కిడ్నీలో రాళ్ల ఏర్పడే ప్రమాదం ఉంది. ఇందులో ఆక్సలేట్ ఉన్నందున కిడ్నీ సమస్యలతో బాధపడేవారు బాదం పప్పును తినకూడదని వైద్యులు సూచిస్తారు.

# తాటి కల్లు ఆరోగ్యానికి మంచిదేనా.? ఇది ఎంతవరకు నిజం..







తాటి కల్లు.. పల్లెటూర్లలో చాలా మంది తాగుతూ ఉంటారు. చాలా మంది ఇప్పటికీ తాటి కల్లు తాగుతూ ఉంటారు. వివిధ అనారోగ్య సమస్యలను తగ్గించడానికి కూడా ఈ కల్లు తాగుతారు. తాటి కల్లు తాగడం వల్ల ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని చెబుతూ ఉంటారు. మరి తాటి కల్లు తాగడం మంచిదేనా? తాగితే బాడీలో ఏం జరుగుతుందో చూద్దామా..

తాటి చెట్టు నుంచి కుండలోకి వచ్చిన ద్రావణాన్ని కల్లు అంటారు. ఈ నీరా చాలా టేస్టీగా ఉంటుంది. పలు రకాల ఆరోగ్య సమస్యల్ని కూడా తగ్గిస్తుంది. కల్లు తాటి చెట్టు నుంచి తీసిన 12 గంటల్లోనే తీసుకోవాలి. ఆ తర్వాత ఇది విషంగా మారుతుంది.

ఇలా సేకరించిన 100 ఎమ్ఎల్ కల్లులో 75 క్యాలరీలు ఉంటాయి. ఇందులో ఉండే కార్బోహైడ్రేట్స్ కూడా సుక్రోజ్ రూపంలో ఉంటాయి. కాబట్టి దీన్ని షుగర్ ఉన్న వారు తీసుకుంటే.. చాలా మంచిది. రక్తంలో చక్కెర స్థాయిలు కూడా పెరగవు.

పలువురు పోషకాహార నిపుణులు సైతం కల్లు తాగడం చాలా మంచిదని చెబుతున్నారు. ఈ నీరాను వెంటనే తీసుకుంటే మత్తు లేకుండా ఉంటుంది. సమయం గడిచే కొద్దీ ఆల్కహాల్ శాతం పెరుగుతుంది.

అయితే ఈ కల్లు పులవకుండా ఉండటానికి కొంతమంది ఇందులో క్యాల్షియం హైడ్రాక్సైడ్ అనే రసాయన్ని కలుపుతారు. దీంతో కల్లులో ఆల్కహాల్ శాతం మరింత పెరుగుతుంది. ఇలా రసాయనాలు కలిపిన కల్లు తాగడం వల్ల శరీరంపై చెడు ప్రభావం కలుగుతుంది.

ఇలా ఆల్కహాల్ శాతం పెరిగి, మత్తు ఇచ్చే కల్లును తాగడం వల్ల ఎన్నో రకాల దుష్ప్రభావాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరంలోని ఊపిరి తిత్తులు, కాలేయాన్ని, గుండెపై తీవ్ర ప్రభావం చూపించి.. పాడయ్యేందుకు తోడ్పడుతుంది.

## రోగాలను రూపుమాపే సహజ శక్తి..

## చింత చిగురులో దాగిన ఔషధ రహస్యాలు తెలిస్తే..



చింత చిగురులో యాంటీ ఇన్ ఫ్లామెంటరీ గుణాలు ఉంటాయి. అందువలన దీనిని తినడం వలన వాపులు, నొప్పులు,తగ్గడమే కాకుండా పుండ్లు త్వరగా మానతాయి. చర్మ సమస్యలు తగ్గిపోతాయి. అలాగే చిగురులోని ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు. చింత చిగురులో ఉండే ఔషధ గుణాలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఇందులో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకం తగ్గి జీర్ణక్రియ సులభమవుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు, ఫినాల్స్ ఉండటం వల్ల చెడు కొలెస్ట్రాల్ తగ్గి.. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. చింత చిగురును నీటిలో ఉడికించి ఆ నీటితో పుక్కిలిస్తే గొంతు నొప్పి, మంట, వాపు తగ్గుతాయి. ఇందులో ఉన్న యాంటీ ఇన్ఫ్లామేటరీ గుణాలు శరీరంలో వాపును తగ్గిస్తాయి. మసాలా ఆహారాల వల్ల నోటిలో వచ్చే పగుళ్లు, పూతలను చింత చిగురు తగ్గిస్తుంది. పిల్లలకు కడుపులో నులిపురుగుల సమస్య ఉంటే.. దీనితో చేసిన ఫుడ్ తినిపిస్తే ఫలితం ఉంటుంది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. థైరాయిడ్‌తో ఇబ్బంది పడేవారు చింత చిగురును ఆహారంలో చేర్చుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు. చింతచిగురు వాత వ్యాధులని, మూలరోగాన్ని, శరీరంలో ఏర్పడే గుల్మములను తగ్గిస్తుందని కూడా చెబుతున్నారు. పైత్యం, వికారం వంటివి కూడా తగ్గిస్తుందని అంటున్నారు. కొన్ని ప్రాంతాలతో ముదురు చింతాకుని ఎండబెట్టి చింతపండుకి బదులుగా వాడతారు. ఎండబెట్టిన ముదురు చింతాకును పొడిచేసి పుల్లకూరగా వండవచ్చు . ఒంగోలు ఏరియాలో దీనికి ప్రాముఖ్యత ఎక్కువగా ఉంటుంది. అయితే కంటి సంబంధిత వ్యాధులు కలవారు దీన్ని అధికంగా తినకూడదని వైద్యులు చెబుతున్నారు. చింత చిగురులో యాంటీ ఇన్ ఫ్లామెంటరీ గుణాలు ఉంటాయి. అందువలన దీనిని తినడం వలన వాపులు, నొప్పులు,తగ్గడమే కాకుండా పుండ్లు త్వరగా మానతాయి. చర్మ సమస్యలు తగ్గిపోతాయి. అలాగే చిగురులోని ఫ్లేవనాయిడ్స్, పాలిఫినాల్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది

## రోజుకో ఖర్జూరం తింటే ఇన్ని లాభాలా..?


## 99 శాతం మందికి తెలియని రహస్యాలు తెలిస్తే..



ఖర్జూరాల్లోని విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. రోజూ ఖర్జూరాలు తీసుకోవడం వల్ల ఎముకల వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుంది. రోజూ ఖర్జూరాలు తీసుకోవడం వల్ల కేన్సర్ వంటి వ్యాధుల ప్రభావం తగ్గుతుంది. ఈ విషయాలన్నీ అవగాహన కోసం మాత్రమే. ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. కమ్మటి ఖర్జూరం రుచిగా ఉండటమే కాదు. ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని దాదాపు అందరికీ తెలిసిందే. రోజూ ఒక ఖర్జూరం తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. రోజూ నానబెట్టిన ఖర్జూరం తినడం ద్వారా చాలా ఆరోగ్య సమస్యల నుంచి బయటపడవచ్చు. ఖర్జూరంలో ఎన్నో పోషకాలు, విటమిన్స్ ఉంటాయి. ముఖ్యంగా ఖర్జూరంలో ఉండే పోషకాలు.. రక్త పోటుని నియంత్రిస్తాయి. కాబట్టి బీపీ ఉన్నవాళ్లు ఇవి తినడం చాలా మంచిది. అంతేకాదు రక్తం తక్కువ ఉండటం వాళ్ళు రోజు ఒక ఖర్జూరం తినడం వల్ల.. శరీరానికి రక్తం బాగా పడుతుంది. అన్నిటికన్నా ముఖ్యంగా ఖర్జూరంలో ఉండే విటమిన్స్ ఎముకలకు బాగా బలాన్ని ఇస్తుంది. ఖర్జూరంలో ఉండే అధిక ఫైబర్ .. మలబద్ధకాన్ని పూర్తిగా దూరం చేస్తుంది. రోజూ ఖర్జూరం తినేవారికి గుండె రోగాలు వచ్చే ఛాన్స్ కూడా తక్కువగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఖర్జూరంలోని ఫైబర్, పొటాషియంతో పాటూ విటమిన్లు రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఖర్జూరాలు మలబద్ధకాన్ని నివారించడంతో పాటూ జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ఖర్జూరాల్లోని యాంటీ ఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచడంలో ఖర్జూరాలు సాయం చేస్తాయి. ఖర్జూరాలు తినడం వల్ల బరువు నియత్రణలో ఉంటుంది. ఖర్జూరాల్లోని విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. రోజూ ఖర్జూరాలు తీసుకోవడం వల్ల ఎముకల వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుంది. రోజూ ఖర్జూరాలు తీసుకోవడం వల్ల కేన్సర్ వంటి వ్యాధుల ప్రభావం తగ్గుతుంది. ఈ విషయాలన్నీ అవగాహన కోసం మాత్రమే. ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

## పిల్లల ఫుడ్స్ విషయంలో ఈ తప్పులు అస్సలు

## చేయకండి..! వైద్యులు ఏం చెబుతున్నారో తెలుసా..?



పిల్లల ఆరోగ్యానికి మేలు చేయాలంటే.. వాళ్ళు తినే ఆహారాన్ని జాగ్రత్తగా ఎంచుకోవాలి. నేడు కనిపించే ఆకర్షణీయమైన ఫుడ్స్ అన్నీ మంచివే అనుకుంటే పొరపాటే. కొన్ని నార్మల్ ఆహారాలు కూడా పిల్లల రోగనిరోధక శక్తిని దెబ్బతీయగలవు. అలాంటి హానికరమైన పదార్థాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. పిల్లల ఆరోగ్యం బలంగా ఉండాలంటే చిన్నతనం నుంచే మంచి అలవాట్లు నేర్పాలి. పోషకాలు లేని ఫుడ్ తినడం వల్ల గుండె సమస్యలు, షుగర్, అధిక బరువు లాంటి ప్రాబ్లమ్స్ రావచ్చు. ముఖ్యంగా కొన్ని రకాల ఆహార పదార్థాలు చిన్నారుల రోగనిరోధక శక్తిని బలహీనపరిచే ప్రమాదం ఉంది. అలాంటి ఆహారాల గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

### ఫ్లేవర్డ్ యోగర్ట్

పెరుగు సాధారణంగా ఆరోగ్యానికి మంచిదే. కానీ రుచి కోసం తయారు చేసే ఫ్లేవర్డ్ యోగర్ట్ లలో అధికంగా చక్కెర కలరింగ్ పదార్థాలు ఉంటాయి.

### ప్రాసెస్ చేసిన మాంసాహారం

పిల్లల బ్రేక్ ఫాస్ట్ లేదా స్నాక్స్ లో సాసేజ్‌లు, బేకన్, హాట్ డాగ్ లు ఎక్కువగా కనిపిస్తాయి. వీటిలో అధిక సోడియం, నైట్రేట్ లు, కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. వీటిని కంట్రోల్ చేయకపోతే.. టీనేజ్ కు రాకముందే హై బీపీ, హై కొలెస్ట్రాల్ లాంటి సమస్యలు రావచ్చు.

### హై ప్రాసెస్డ్ స్నాక్స్

ఇలాంటి తినుబండారాలను ఎక్కువగా ఉప్పు, కృత్రిమ రుచులు, అన్ హెల్తీ ఫ్యాట్స్ తో తయారు చేస్తారు. ఇవి తక్కువ వయసులోనే గుండె ఆరోగ్యాన్ని ఎఫెక్ట్ చేయగలవు. పోషకాలు తక్కువగా ఉండటం వల్ల శరీరానికి సరైన శక్తి, రక్షణ అందవు.

### అధిక చక్కెర కలిగిన డ్రింక్స్

సోడా, ఫ్రూట్ ఫ్లేవర్డ్ డ్రింక్స్ లాంటి వాటిలో ఎక్కువ చక్కెర ఉండటం వల్ల తాగగానే బ్లడ్ షుగర్ పెరుగుతుంది. వీటిని ఎక్కువ కాలం తీసుకుంటే అధిక బరువు, షుగర్ లాంటి సమస్యలు పెరుగుతాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలను ఇవ్వకపోగా.. శరీర శక్తిని తగ్గించవచ్చు.

### ఫాస్ట్ ఫుడ్స్

ఈ రకమైన ఆహారాల్లో ట్రాన్స్ ఫ్యాట్స్, అధిక కేలరీలు ఉంటాయి. పోషకాలు అస్సలు ఉండవు. ఎక్కువగా తీసుకుంటే బ్యాడ్ కొలెస్ట్రాల్ పెరిగి గుండె ఆరోగ్యాన్ని చెడగొడుతుంది.. ఎక్కువగా ప్రాసెస్ చేసిన, చక్కెర రసాయనాలు కలిగిన ఆహారాలను తగ్గించడం ద్వారా.. వారికి బలమైన రోగనిరోధక వ్యవస్థను అందించవచ్చు.

# ఇబ్రహీం.. రియల్ స్టార్!



ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందకముందే.. నెటిజన్ల హృదయాలను కొల్లగొడుతున్నాడు ఇబ్రహీం అలీఖాన్. బాలీవుడ్‌లోకి అడుగుపెట్టకముందే.. సామాజిక మాధ్యమాల్లో 'రైజింగ్ స్టార్'గా వెలుగొందుతున్నాడీ సైఫ్ అలీఖాన్ వారసుడు. తాజాగా, ఒక మూగ-చెవిటి వ్యక్తితో సైగల భాషలో సంభాషించి.. నెటిజన్ల మన్ననలు పొందుతున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కాగా.. అందరూ ఇబ్రహీంను పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. ఇబ్రహీం అలీఖాన్ పటౌడి.. బాలీవుడ్ స్టయిలిష్ హీరో సైఫ్ అలీఖాన్-అమృతా సింగ్ దంపతుల కొడుకు. 2008లో వచ్చిన 'తాషన్' చిత్రంలో సైఫ్ చిన్ననాటి పాత్రతో బాలనటుడిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టాడు. 'రాకీ ఔర్ రాణీకి ప్రేమ్ కహానీ' చిత్రానికి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశాడు. నెట్‌ఫ్లిక్స్ రొమాంటిక్ కామెడీ చిత్రం 'నాదానియన్'తో హీరోగా కెరీర్ మొదలుపెట్టాడు. తాజాగా, ఇబ్రహీం నటించిన 'సర్జమీన్' చిత్రం.. జియో హాట్‌స్టార్ వేదికగా విడుదలైంది. ఈ చిత్రానికి సంబంధించి ఇటీవలే ముంబయిలో ప్రీమియర్ షో ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమానికి హాజరైన ఇబ్రహీంతో ఫొటో దిగడానికి ఒక అభిమాని ఆసక్తిచూపాడు. ఈ సందర్భంగా తను 'మూగ-చెవిటి' అంటూ సైగల భాషలోనే ఇబ్రహీంతో మాట్లాడాడు. అతని సైగలకు స్పందించిన ఇబ్రహీం.. 'ఐ లవ్ యూ' అంటూ సంజ్ఞా భాషలోనే చెప్పాడు. అతని చేతిని అందుకొని.. గట్టిగా కౌగిలించుకున్నాడు. అభిమానితో ఫొటోలు దిగి.. 'నువ్వు ఇంటికి క్షేమంగా వెళ్లి పడుకో..' అంటూ సైగలతోనే చెప్పాడు. ఇలా.. ఇబ్రహీం, ఆ అభిమాని మధ్య జరిగిన ఈ సంజ్ఞల సంభాషణ.. ఇంటర్‌నెట్‌లో వైరల్‌గా మారింది. దాన్ని చూసినవాళ్లంతా ఈ యంగ్‌హీరోపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇబ్రహీంపై తమ ప్రేమ, గౌరవం వందల రెట్లు పెరిగాయని, తాను నిజంగా 'ఒక స్టార్' అని నిరూపించుకున్నాడని నెటిజన్లంతా కొనియాడుతున్నారు. 'సర్జమీన్' హిట్ టాక్‌తో మంచి వ్యూస్ సాధిస్తుండగా.. ఇబ్రహీం మూడో సినిమా 'డైలర్' చిత్రీకరణలో ఉన్నది.

# మెదడుకు మేత



భూమిపై ఉన్న జీవకోటిలో మనిషిని ప్రత్యేకంగా నిలిపేది.. అతని మెదడు మాత్రమే! తనకున్న అదనపు అర్హత.. అతని తెలివితేటలే! వాటి సాయంతోనే.. అన్ని జీవులపైనా ఆధిపత్యాన్ని చూపుతున్నాడు. ఈ క్రమంలో మనిషి మనుగడలో 'మెదడు' కీలకంగా మారుతున్నది. తాజాగా, వరల్డ్ బ్రెయిన్ డే సందర్భంగా.. 'మెదడు ఆరోగ్యం'పై 'హార్వర్డ్ హెల్త్ పబ్లిషింగ్' కొన్ని సూచనలు చేసింది. వాటిని పాటిస్తే.. మెదడు ఆరోగ్యంతోపాటు మానసిక స్థితినీ మెరుగుపరుచుకోవచ్చు. బ్రెయిన్‌ను నిత్యం పనిచేయిస్తూనే ఉండాలి. అప్పుడే దానిలో కొత్తకొత్త కనెక్షన్లు పుట్టుకొస్తాయి. కాబట్టి.. ఎప్పుడూ ఏదో ఒకటి చదువుతూ ఉండండి. క్రాస్‌వర్డ్స్, సుడోకు లాంటి ఫజిల్స్‌ను పూర్తిచేయడం, చదరంగా ఆడటం, వేరే భాష నేర్చుకోవడం.. ఇలా సరికొత్త సమాచారంతో మీ మెదడు కుస్తీ పడేలా చూసుకోండి. క్రమంతప్పని వ్యాయామం.. మీ శరీరంతోపాటు మెదడునూ కాపాడుతుంది. రోజూ కనీసం 30 నిమిషాలపాటు నడిస్తే.. మెదడుకు కావాల్సిన ఆక్సిజన్ అందుతుంది. ఇది బ్రెయిన్‌లో కొత్త న్యూరాన్ల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. వ్యాయామంతో రక్తపోటు, ఒత్తిడి కూడా తగ్గుతుంది. భోజనంలో అన్నిరకాల పదార్థాలు ఉండేలా చూసుకోండి. ఆకుకూరలు, బెర్రీలు, గింజలు, చేపలు, బీన్స్‌ను ఎక్కువగా తీసుకోండి. ఇవన్నీ మెదడు ఆరోగ్యానికి భరోసా ఇచ్చే ఒమేగా-3, ఫోలేట్, యాంటి ఆక్సిడెంట్లను అందిస్తాయి. రక్తపోటును అదుపులో ఉంచుకోండి. ముఖ్యంగా, మధ్య వయస్కులలో అధిక రక్తపోటు.. చిత్తవైకల్య ప్రమాదాన్ని రెట్టింపు చేస్తుంది. కాబట్టి, బరువును నియంత్రణలో ఉంచుకోవడంతోపాటు ఆహారంలో ఉప్పును తగ్గించుకోండి. ఇక ధూమపానం, మద్యపానం కూడా మెదడు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. పొగాకులో ఉండే నికోటిన్, మద్యంలో ఉండే కెఫీన్.. రక్త నాళాలపై ప్రభావం చూపుతాయి. వీటిని పక్కన పెట్టేస్తే.. బ్రెయిన్ బాగుంటుంది. భావోద్వేగాలతోపాటు నిద్రనూ జాగ్రత్తగా చూసుకోండి. ఆందోళన, నిరాశ, అలసట, దీర్ఘకాలిక నిద్రలేమి.. ఏకాగ్రతతోపాటు జ్ఞాపకశక్తినీ దెబ్బతీస్తాయి. మెదడు ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజూ ఏడు నుండి తొమ్మిది గంటలపాటు కంటినిండా నిద్రపోండి. తలకు గాయం కాకుండా కాపాడుకోండి. ద్విచక్రవాహనాలు నడిపేటప్పుడు, క్రీడల సమయంలో తలకు దెబ్బతగలకుండా.. హెల్మెట్ ధరించండి. ఇలాంటి ఆరోగ్యకరమైన అలవాట్లు.. మెదడును సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచుతాయి.

# స్వీట్ పొటాటో గ్రిల్డ్ శాండ్‌విచ్ బైట్స్


కావలసిన పదార్థాలు



**చిలగడదుంప:** పెద్దవి రెండు , బ్రెడ్: ఆరు , కొత్తిమీర తరుగు: పావుకప్పు , ధనియాలు-జీలకర్ర పొడి: అరస్పూను , పచ్చిమిరపకాయలు: మూడు నిమ్మకాయ: సగం ముక్క , అల్లం: చిన్నముక్క , నెయ్యి: టీ స్పూను ,ఉప్పు: తగినంత

**తయారీ విధానం:** ముందుగా చిలగడదుంపలను శుభ్రంగా కడిగి మీడియం సైజు ముక్కల్లా కోసుకోవాలి. వాటిని గిన్నెలో వేసి దాన్ని కుక్కర్‌లో ఉంచి ఆవిరి మీద ఉడికించాలి. ఇప్పుడు చెక్కు తీసి మెత్తగా చిదమాలి. కొత్తిమీర పచ్చిమిరపకాయలను సన్నగా తరుక్కోవాలి. ఇప్పుడు చిలగడదుంపల్లో ఈ కొత్తిమీర, పచ్చిమిరపకాయల తరుగుతోపాటు ధనియాలు-జీలకర్ర పొడి, ఉప్పు వేసి కలపాలి. చివర్లో కొద్దిగా నిమ్మరసం పిండాలి. లేదంటే ఆమ్‌చూర్ పొడి (ఒక స్పూన్) కూడా వేసుకోవచ్చు. అల్లం ఫ్లేవర్ ఇష్టపడే వాళ్లు సన్నగా తరిగిన అల్లం ముక్కల్ని కూడా కలుపుకోవచ్చు. ఇప్పుడు బాగా కలిపిన చిలగడదుంప మిశ్రమాన్ని రెండు బ్రెడ్ ట్కస్లెసుల మధ్య మందపాటి పూతలాగా రాయాలి. గ్రిల్ అవకాశం ఉంటే అందులో దీన్ని కాల్చుకోవచ్చు. లేదంటే పెనం మీద కొద్దిగా నెయ్యి వేసి రెండు వైపులా కాల్చుకొని చిన్న చిన్న ముక్కలుగా కోసి సర్వ్ చేయాలి. ఈ బ్రెడ్ బైట్లు కొత్త రుచితో తినేందుకూ సులభంగా ఉంటాయి.

# పదే పదే బాత్రూంకి వెళ్లాల్సి వస్తుందా..? ఈ సమస్య నుంచి ఎలా బయటపడాలంటే..?



తరచుగా మూత్ర విసర్జన అనేది ఒక సాధారణ సమస్య. కానీ, కొందరు మూత్ర విసర్జనకు వెళ్లి వచ్చిన కొద్దిసేపటికే మళ్లీ వచ్చినట్లుగా అనిపిస్తుంటుంది. కానీ, ఇది సాధారణమైన విషయం మాత్రం కాదు. ఇది ఓవర్ యాక్టివ్ బ్లాడర్ (%ాజవతీుఖ్రీఅజవ దీశ్రీఖఎఎవతీ - ూూదీ%) అనే ఆరోగ్య సమస్య కావొచ్చని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. మూత్రాశయంలో చాలా తక్కువ మూత్రం స్టోర్ అయినా.. మళ్లీ మళ్లీ మూత్రం విసర్జనకు వెళ్లాలనిపిస్తుంది. ఈ సమస్యతో పగలు, రాత్రి మూత్రవిసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. దాంతో రాత్రిళ్లు నిద్రాభంగం కలుకడంతో పాటు సామాజిక జీవితానికి, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుంది.

**ఓవర్‌యాక్టివ్ బ్లాడర్ లక్షణాలు**

రోజుకు ఎనిమిది సార్లు కంటే ఎక్కువ.. రాత్రి రెండుసార్లు కన్నా ఎక్కువ బాత్రూంకి వెళ్లడం ఓవర్ యాక్టివ్ బ్లాడర్ లక్షణాలని వైద్యులు పేర్కొంటున్నారు. అకస్మాత్తుగా మూత్ర విసర్జన కోరికలు కలుగడం.. మూత్రాన్ని నియంత్రించలేకపోవడం, మలమూత్ర నియంత్రణ లోపం (%బతీస్రవ అఅఎశీత్‌అఅవఅవవ%) కూడా దాని లక్షణాలేనని పేర్కొంటున్నారు. ఈ సమస్య మూత్రాశయ కండరాల్లో అసాధారణ సంకోచం, వయస్సు పెరిగే కొద్దీ సమస్య పెరగడం, నాడీ వ్యవస్థకు సంబంధించిన రుగ్మతలు (స్ట్రోక్, మల్టిపుల్ స్క్లెరోసిస్/స్పైనల్ కార్డ్ గాయం) కారణం కావచ్చని నిపుణులు పేర్కొంటున్నారు. మధుమేహం, మలమూత్ర మార్గ సంబంధిత ఇన్ఫెక్షన్లు (%ఖు×%), కాఫీ.. ఆల్కహాల్ లాంటివి ఎక్కువగా తీసుకోవడం, అధికంగా నీరు లేదంటే ఇతర ద్రవాలు తీసుకోవడం కారణాలుగా చెబుతున్నారు.


**నియంత్రణ ఇలా..**

ఈ సమస్య బారి నుంచి బయటపడేందుకు జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. కాఫీ, ఆల్కహాల్ మోతాదును తగ్గించాలి. రోజంతా నీరు పరిమితంగా తీసుకోవడం ఉత్తమమని చెబుతున్నారు. నిద్రపోయే రెండుగంటల ముందు ద్రవ పదార్థాలు తీసుకోవడం మానేయాలని సూచిస్తున్నారు. మూత్ర విసర్జన అలవాటును సమయ పరిమితిలో ఉంచడం.. మూత్ర విసర్జన వ్యవధిని క్రమంగా పెంచుతూ రావాలని సూచిస్తున్నారు. పలు వ్యాయమాలు, ఫిజియోథెరపితో సమస్య నుంచి గట్టెక్కవచ్చని పేర్కొంటున్నారు. కెగెల్ వ్యాయామాలు మలమూత్ర నియంత్రణకు ఉపయోగపడతాయి. ఇవి పెల్విక్ కండరాలను బలంగా ఉంచుతాయని చెబుతున్నారు.

## వైద్యుడిని ఎప్పుడు సంప్రదించాలి..?

సమస్య ఎక్కువగా ఉంటే వైద్యుడిని సంప్రదించి మందులు వాడడం వల్ల సమస్య తగ్గుతుంది. ప్రత్యేక సందర్భాల్లో శస్త్రచికిత్స, న్యూరోస్టిమ్యులేషన్, ఇతర చర్యలు పని చేయని సమయంలో.. న్యూరోమోడ్యులేషన్ పద్ధతులను అవలంభించవచ్చన్నారు. ఈ సమస్య నిద్ర, ఉద్యోగం, వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేస్తుంటే.. మూత్ర విసర్జన సమయంలో మంట, రక్తం రావడం, తీవ్రమైన నొప్పి ఉంటే ఆలస్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించాలి. ఓవర్‌యాక్టివ్ బ్లాడర్ సాధారణ ఆరోగ్య సమస్య లాంటిదే అయినా, దీన్ని నిర్లక్ష్యం చేస్తే రోజువారీ మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావితం చేస్తుంది. ఆరోగ్య నిపుణులను సంప్రదించి సలహాలు సూచనలు పాటిస్తే సమర్థవంతంగా సమస్య నుంచి బయటపడేందుకు అవకాశం ఉంటుంది.

# సమస్యల సుడిగుండాన్ని ఈదిన 'సంచారి'




తాతల కాలం నుంచి తరాలుగా సంచార జీవనం సాగించిన గంగిరెద్దులోళ్ల కథ.. ఆత్మవిశ్వాసం నింపే అద్భుతమైన, ఆకట్టుకునే కథ.. 'సంచారి' నవల. రచయిత పెద్దింటి అశోక్ కుమార్ రాసిన ఈ నవల కష్టాల్లో ఉన్నప్పుడు ఎలా బయటపడాలో తెలియజెప్పే అద్భుతమైన వ్యక్తిత్వ వికాస గ్రంథం. ఆదిమకాలంలో సంచార జీవిగా ఉన్న మానవుడు పరిణామక్రమంలో స్థిర నివాసం ఏర్పర్చుకున్నట్టు.. ఈ కథలో రాజలింగం అనే ఓ వ్యక్తి సంచార జీవితం వీడి గ్రామీణ జీవితాన్ని ప్రారంభిస్తాడు. అయినా రెక్కాడితేగానీ డొక్కాడని బతుకులు. తాను పడ్డ కష్టం తన పిల్లలు పడొద్దని ఆలోచించిన మంచి తండ్రి రాజలింగం. బతుకుదెరువు కోసం దుబాయ్ పోతాడు. ఏజెంటు మోసానికి గురై.. దేశంకాని దేశంలో జైలు జీవితం అనుభవిస్తాడు, అష్టకష్టాలు పడుతాడు. విదేశానికి పోయేటప్పుడు అలికిముగ్గేసిన వాకిలి లెక్కున్న సంసారం.. తిరిగి ఇంటికి వచ్చి చూస్తే పొక్కిలిపొక్కిలి అయినట్టు కనిపిస్తుంది. చేతిలో చిల్లిగవ్వలేదు, కుటుంబం గాడిలో లేదు. కంటిముందు అన్నీ సమస్యలే. మూడేండ్లు ఊళ్లో లేకపోతే పచ్చని సంసారం పుట్టెడు సమస్యల నిలయంగా మారడంతో చలించిపోతాడు. కష్టాల బతుకును చక్కదిద్దుకుందామని దూరదేశం పోతే అక్కడ అవస్థలు పడాల్సి వచ్చింది. బతుకు పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు మారింది. ఇంటికొచ్చి చూస్తే దారితప్పిన కొడుకు.. గాడితప్పిన బిడ్డ బతుకు. తనపై తప్ప ఎవరిపైనా కోపం చూపించలేని దయనీయమైన, నిస్సహాయురాలైన భార్య. ఎటుచూసినా సమస్యల సుడిగుండాలే. కథ చదువుతుంటే 'ఇన్ని సమస్యల్లో ఇరుక్కున్న మనిషి జీవితం ముందుకెలా సాగుతుంది? అసలు ఇన్ని సమస్యలు పరిష్కారం అవుతాయా? ఒకవేళ అయితే ఎలా అవుతాయి?' అని పాఠకుడికి అనిపిస్తుంది. కానీ, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొన్న రాజలింగం కథే ఈ 'సంచారి' నవల. కుటుంబ కష్టాలతో, చదువులో, ఉద్యోగంలో, విదేశీ ఆశలు ఆవిరై రకరకాల కారణాలతో బతుకు చిందరవందరగా మారి, కొందరు అధైర్యంతో విపరీత నిర్ణయాలు తీసుకున్న ఉదంతాలను మనం నిత్యం చూస్తున్నాం. సమస్యలు చుట్టుముట్టినప్పుడు చేసేదేమీ లేదని చేతులెత్తేసేవాళ్లు కొందరు. కానీ, మనిషి ఎంతటి దీనంగా ఉన్నా.. సమస్యలెన్ని ఉన్నా ఎంత పెద్దగా ఉన్నా శక్తిని, ధైర్యాన్ని మొత్తం కూడదీసుకుని%ా%. సమస్యలపై సమరభేరి మోగిస్తే, ఆత్మవిశ్వాసంతో కొట్లాడితే ఎంతటి సమస్యనైనా, ఎలాంటి స్థితిలోనైనా, ఎవ్వరైనా పరిష్కారించుకోగలరు. కష్టాలను దాటుకుని ఒడ్డున పడగలరు. అలా గట్టిగా నిలబడ్డవాళ్లు విజేతలుగా నిలుస్తారు. అలాంటి ఓ విజేతనే సంచారి నవలలోని మన కథానాయకుడు రాజలింగం. చిందరవందరగా మారిన కుటుంబాన్ని తిరిగి చక్కదిద్దిన రాజలింగం స్ఫూర్తిగా నిలుస్తాడు. సమస్యలకు ఎవరినీ నిందించడు. సమస్యలకు పరోక్షంగా తను ఎంత వరకు కారణమో ఆలోచించుకుంటాడు. పరిష్కరించుకోవాల్సింది తనేనని నిర్ణయించుకుంటాడు. బాధ్యతను భుజాల మీద వేసుకుంటాడు. దిక్కుతోచని కుటుంబానికి దారిచూపే బాధ్యత తనదే అనుకుంటాడు. ఒక్కసారిగా మీదపడ్డ సమస్యలను పరిష్కరించాలంటే కూడా ఓ పద్ధతి ఉంటుందని మనకు బోధిస్తాడు రాజలింగం. ఒక్కో సమస్యను ఓర్పుగా, నేర్పుగా పరిష్కరిస్తాడు. సమస్యలను ఒకదాని తర్వాత ఒకటి ఎలా పరిష్కరించుకోవచ్చో నేర్పిస్తాడు. ఈ క్రమంలో అతని చాకచక్యం అబ్బురపరుస్తుంది. రాజలింగం ధైర్యసాహసాలు పాఠకులకు ఓ వ్యక్తిత్వవికాస పాఠమనే చెప్పాలి. నమ్మించి మోసం చేసినవాళ్లకు ఎలా బుద్ధి చెప్పాడు? అనేది కూడా చాలా ఆసక్తికరం. నవలలోని ప్రతీ ఘట్టంలో రాజలింగంలో మనకు మనమే కనిపిస్తాం. అతడు చూపిన ధైర్యం మనతోని కూడా అయితది అనిపిస్తుంది. పుస్తకం చదువుతూ ఉండగా మన మనసులోకి ఒక్కో అక్షరం ఆత్మవిశ్వాసం నింపుతుంది. నీరసపడ్డ మనిషికి సెలైన్ ఎక్కుతున్న భావన కలుగుతుంది. సమస్యల సుడిగుండాన్ని ఎలా ఈదుతూ బయటపడొచ్చు? అందులో చిక్కుకున్న మనవాళ్లను ఎలా రక్షించుకోవచ్చు? అనే మార్గదర్శనం చేసే సంచారి నవల%ా% ప్రతీఒక్కరూ చదవాలి. ఈ పుస్తకంలో రాజలింగం ఎదుర్కొనే సమస్యలే మన జీవితంలో ఉండకపోవచ్చు. మనకు మరో రకమైన సమస్యలు ఉండొచ్చు. కానీ, ఎలా ఎదుర్కోవాలో చెప్పిన విధానం.. అందరికీ, అన్ని సమస్యలకూ వర్తిస్తుంది.

# సుడిపై గడబిడ ఎందుకు?



ప్రముఖ సినీ నటుడు కమల్‌హాసన్ ఇటీవల తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై కన్నడిగులు తమ నిరసనలను తెలిపారు. అంతేకాదు, కమల్‌హాసన్ వెంటనే క్షమాపణ చెప్పాలనీ వారు డిమాండ్ చేశారు. కమల్‌హాసన్ మాత్రం తాను సోదరభావంతో చేసిన ప్రకటనను వక్రీకరించారని, దీనిపై క్షమాపణ చెప్పే ప్రసక్తి లేదని ప్రకటించారు. అయితే, ఈ గొడవ చిలికి చిలికి గాలివానలా మారింది. కమల్ నటించిన 'థగ్‌లైఫ్' సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో కన్నడ నటుడు శివరాజ్‌కుమార్ సమక్షంలో కమల్‌హాసన్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అయితే, మొత్తం వ్యవహారం అనవసరంగా రాద్ధాంతమైంది. ఒకసారి ఈ వివాదంలోకి వెళ్లేముందు, మనం ద్రవిడ భాషల పుట్టుక, వాటి పరిణామం గురించి చర్చిస్తే ఈ వివాదాలకు తావే ఉండదు. భారతీయ భాషలు ఇండో ఆర్యన్, ద్రావిడ అనే రెండు శాఖలుగా విభజించబడ్డాయి. ముఖ్యంగా మూల ద్రావిడం నుంచి తెలుగు, తమిళం, మలయాళం ఇంకా అనేక ఇతర గిరిజన భాషలు ఉద్భవించాయి. ఇందులో తమిళం పురాతన భాషగా వెలుగొందింది. అట్లాగే మూల ద్రవిడ వృక్షం నుంచి తెలుగు, కన్నడం, మలయాళం కొమ్మలుగా ఏర్పడ్డాయి. మూల ద్రావిడం నుంచి ఆవిర్భవించిన గిరిజన భాషలు 'బ్రాహ్వీ' లాంటివి పాకిస్థాన్‌లో ఉండటం, కురుక్, కోలామి లాంటి భాషలు మధ్య భారతంలో ఉండటం, గోండి, గదబ, ఇరుళ, తోడా లాంటి గిరిజన భాషలు దక్షిణ భారతంలో ఉండటం ద్రావిడ భాషల వ్యాప్తిని, విశిష్టతను తెలియజేస్తున్నాయి. ఈ భాషలు మూల ద్రావిడం నుంచి ఆవిర్భవించాయి కాబట్టి వీటికి సారూప్యత, భాషా నిర్మాణ పద్ధతిలో పోలికలుంటాయి. కాలక్రమంలో రాజ్యాలు, భౌగోళిక సరిహద్దుల మార్పులతో ఈ భాషలు మరింత మార్పునకు లోనై తమ ప్రత్యేకమైన అస్తిత్వాన్ని చాటుకున్నాయి. తమిళంలో 'సంగం' సాహిత్యం (క్రీ.పూ.) 5-10వ శతాబ్దంలో 'తిరుక్కురల్', 'శిలప్పదిగారం', 'మణిమేఖలై' లాంటి ప్రసిద్ధ గ్రంథాలు ఆ తర్వాత నయనార్లు (శివుని ఆరాధకులు), అల్వార్లు (విష్ణు ఆరాధకులు) తమ భక్తి రచనలతో ఈ భాషను సుసంపన్నం చేశారు. అయితే, ప్రస్తుత చర్చలో భాగంగా కన్నడ భాష విషయానికి వస్తే.. ద్రావిడ భాషలలో దీని విలక్షణతను నిలుపుకొని కస్తూరి కన్నడగా ప్రసిద్ధి చెందింది. 'కవిరాజ మార్గం' అనే గొప్ప గ్రంథం వెలయగా, 10వ శతాబ్దంలో పంప, రణ్ణ, పొన్న కవిత్రయం కన్నడకు మరింత కావ్య గౌరవం కల్పించారు. పద్య, గద్యాలతో కూడిన 'చంపూ' ప్రక్రియను కన్నడ భాష ప్రాచుర్యంలోకి తెచ్చింది. అద్భుతమైన 'యక్షగాన' సంప్రదాయానికి నాందిపలికి, ఇప్పటికి సజీవంగా నిలుపుకున్నది. కన్నడ భాషను జైనులు విపరీతంగా ఆదరించారు. జైన మత చరిత్ర మొత్తం కన్నడ గ్రంథాల్లో నిక్షిప్తమై ఉన్నది. తెలుగు వారు విపరీతంగా ఆదరించే 'రాయల' వారి రాజభాష 'కన్నడ'నే. అయినా తెలుగును ప్రోత్సహించడం అతడి రాజనీతిజ్ఞతకు నిదర్శనం. యూఆర్ అనంతమూర్తి, భైరప్ప లాంటివారి రచనలు ఆధునిక కాలంలో ఈ భాషను సుసంపన్నం చేశాయి. అత్యధిక జ్ఞానపీఠ్ అవార్డులు గెలుచుకున్న ప్రాంతీయ భాష ఇది. 'గుబ్బి వీరన్న' కన్నడ నాటక కళాబృందం, కన్నడ భాషను జన బాహుళ్యంలోకి తెచ్చింది. గిరీశ్ కర్నాడ్ 'యయాతి', 'తుగ్లక్' భారతీయ సాహిత్యానికి తునకలు. కన్నడ లిపి తెలుగును పోలి ఉంటే, భాష నిర్మాణపరంగా తమిళానికి చేరువగా ఉంటుంది. 'కువెంపు', 'సర్వజ్ఞ' లాంటివారు మధ్యయుగంలో ఈ భాషా సాహిత్యాన్ని మరింత అందంగా తీర్చిదిద్దారు. ఇటీవలి కాలంలో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి వీరప్ప మొయిలీ రామాయణ కావ్యాన్ని రచించారు. విశ్వకవి రవీంద్రుడు అభిమానించే భాషగా కన్నడ ప్రసిద్ధి పొందింది. గాంధేయవాది అయిన వినోబా భావే కన్నడ లిపిని 'విశ్వ లిపి' అని కొనియాడారు. వచన కన్నడ ఉద్యమాన్ని సంఘ సంస్కర్తలైన బసవన్న, అక్కమహాదేవి బలంగా ఉపయోగించుకున్నారు. వీరశైవం భాషా సంస్కరణ పోటీ పడగా, పురంధర దాసు వైష్ణవ సంప్రదాయాన్ని కన్నడ కీర్తనలలో ప్రవేశపెడితే కర్ణాటక సంగీతం కొత్తపుంతలు తొక్కింది. ఇది 'హరిదాస' సంప్రదాయానికి నాంది పలికింది. బహుశా ఇటువంటి ఘన చరిత్ర కలిగి ఉన్న కన్నడను తక్కువ చేసి 'కమల్' తమిళ పెద్దన్నగా వ్యవహరిస్తున్నాడని అందరూ అనుకుంటున్నారు. అయితే, ఇక్కడ ఒక విషయం ఆలోచించాలి. భారతీయ సినీ రంగంలో కమల్‌హాసన్, ప్రకాశ్‌రాజ్‌లు విశిష్ట వ్యక్తిత్వం కలవారు. వీరిద్దరూ సాహితీ ప్రియులు, 4, 5 భాషలలో నిష్ణాతులు. చరిత్ర, భాషపై అవగాహన కలిగి ఉన్నవారు. ఇటువంటి వారికి ఇతర భాషలను తక్కువచేసి మాట్లాడే ఉద్దేశ్యం ఉండకపోవచ్చు. ప్రసంగ ధోరణిలో కమల్‌హాసన్ నోట 'తప్పు' దొర్లి ఉండవచ్చు. అయితే మారుతున్న రాజకీయ నేపథ్యంలో ప్రతీది వివాదాస్పదమవుతున్నది. ఈ నేపథ్యంలో కమల్ వ్యాఖ్యల అంతరార్థం కన్నడిగులకు సరైనరీతిలో చేరకపోవడం వల్ల వారు బాధపడి ఉండవచ్చు. అయితే కమల్ కన్నడ మాట్లాడగలడు. అతడు అనేక కన్నడ చిత్రాలలో నటించాడు. కన్నడిగులు ఎంతో ఆరాధించే రాజ్‌కుమార్ కుటుంబానికి ఆప్తుడు. ఒకవేళ భాషాధిపత్యపు ధోరణి ప్రదర్శిస్తే దానిని వ్యతిరేకించాలని తప్ప అతన్ని బహిష్కరించటం తగదు. ఇక్కడ కమల్‌హాసన్ కూడా పంతాలకు పోకుండా, కన్నడ సోదరులకు తన మాటల అర్థం వివరించి చెప్పాలి. ముఖ్యంగా కమల్‌హాసన్ తన విశిష్టమైన వ్యక్తిత్వాన్ని తన సోదర భాషయైన కన్నడ పట్ల అభిమానాన్ని ప్రకటించాలి. ద్రావిడ భాషల పుట్టుపుర్వోత్తరాల గురించి భద్రిరాజు కృష్ణమూర్తి విస్తృత పరిశోధనలు జరిపారు. 'బిషప్ కాల్డ్‌వెల్' కూడా ఈ పరిణామక్రమంపై విశేష కృషిచేశారు. వీరిరువురు కాకుండా అనేకమంది భాషా శాస్త్రవేత్తల అభిప్రాయాల ప్రకారం కూడా ఇతర ద్రావిడ భాషలు తమిళ భాష నుంచి పుట్టాయన్నది వాస్తవం కాదు. ప్రస్తుతం 'తల్లి' భాష అంటూ ఏదీ లేదు. గతంలో అన్ని భాషలకు 'సంస్కృతం' మూలమని వాదించారు. కానీ, భాషా శాస్త్రవేత్తలు తిప్పికొట్టారు. తెలుగును కూడా సంస్కృత జన్యమని వాదించారు. ఈ గాలి వాదనలు నిజం కావని కావాల్సినన్ని పరిశోధనలు రుజువు చేశాయి. ముఖ్యంగా భాషపై వ్యాఖ్యానించటం అందరూ మానుకొని ఆ విషయాన్ని భాషా శాస్త్రవేత్తలకు వదిలివేయాలి. ముఖ్యంగా బహుళ భాషలకు పుట్టినిల్లు అయిన భారతదేశంలో ఈ బహుళత్వాన్ని చూసి గర్వించాలి కానీ, తగవుపడొద్దు. ఇది మరింత వైషమ్యాలకు దారితీస్తుంది. బంగ్లాదేశ్ ఆవిర్భావపు కారణం భాషనే. అలాగే తమిళం పట్ల సింహళ వాళ్లు చూపిన వివక్ష ఒక అంతర్యుద్ధానికి దారితీసింది. అన్ని భాషలను గౌరవిద్దాం. అందరం కలిసి ఉందాం. గోటితో పోయేదాన్ని గొడ్డలిదాకా తెచ్చుకోవద్దు. ఒక టీవీ షోలో కమల్‌హాసన్ శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానాన్ని ఉదహరిస్తూ తెలుగు భాష శబ్ద సౌందర్యాన్ని వర్ణిస్తూ 'వస్తున్నాయి, వస్తున్నాయి జగన్నాథ రథచక్రాలు' అని ఉద్వేగభరితంగా పాడి తెలుగు వారి మనసులను కొల్లగొట్టాడు. అంతకుముందు చలనచిత్రాలలో మనకు దగ్గరయితే, ఈ కవిత్వ పఠనంతో మరింత దగ్గరయ్యాడు. అదేవిధంగా కన్నడిగులకు అక్కమహాదేవిపై పాడిన హారతి గీతం 'హారతియె బెళగిరీ అక్కమహాదేవి' అంటూ కన్నడంలో ఆలపించి కన్నడిగులకు సాంత్వన కలిగించాలి. అప్పుడే నిజమైన ద్రావిడ సోదరభావం నిలుస్తుంది.

Printed by M/s Sri Venkataramana Offset Printers Published by Syed Tajbaba on behalf of Syed Tajbaba,
Printed at Peddapalli and published at B-12 Ntpc Ramagundam,Editor SYED TAJBABA.